# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 24 సెప్టెంబర్ 2025 | సంపుటి: 22 | సంచిక: 5 | వెల: రూ.6 | పేజీలు: 12+24

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## చార్మినార్ వద్ద బీజేపీ బతుకమ్మ



### పాల్గొన్న బీజేపీ నేతలు, నటి ఖుష్బూ

హైదరాబాద్, నినాదం

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో చార్మినార్ వద్ద ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో పార్టీ శ్రేణులు, ప్రజలు, సాంస్కృతిక ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ వేడుకలో తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, తమిళ్‌నాడు బీజేపీ నేత, సినీ నటి కుష్బూ, మాజీ మంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి ..మిగతా 2లో

## మహిళా మంత్రుల డ్రెస్ కోడ్

నవరాత్రులకు అనుగుణంగా వస్త్రధారణ

ఎర్రచీరలతో దర్శనమిచ్చిన అనిత తదితరులు



2

## 120 ఏళ్లలో తినాల్సింది 40 ఏళ్లలోనే లాగించేస్తున్నాం

అందుకే అనారోగ్యాల బారిన పడుతున్నాం

ఇది మీకు కూడా వర్తిస్తుంది అధ్యక్షా..!

సభలో నవ్వులు పూయించిన చంద్రబాబు

ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక



అమరావతి, నినాదం

వైద్యారోగ్యశాఖపై చర్చకు సమాధానం ఇచ్చిన సందర్భంగా సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు అసెంబ్లీలో నవ్వులు పూయించాయి. మనిషి సగటు– వయసు 120 ఏళ్లు.. కానీ, 40 ఏళ్లలో 120 ఏళ్లకు తినాల్సిన ఆహారాన్ని తినేస్తున్నాం. అది మీక్కూడా వర్తిస్తుంది అధ్యక్షా.. అంటూ ఉపసభాపతి రఘురామ కృష్ణను ఉద్దేశించి చంద్రబాబు నవ్వుతూ వ్యాఖ్యానించారు. దీంతో ఎమ్మెల్యేలతో పాటు– ఉపసభాపతి సైతం నవ్వులు చిందించారు. అనంతరం చంద్రబాబు ప్రజారోగ్యంపై కీలక ప్రసంగం చేశారు. ప్రతి ఒక్కరి ఆరోగ్య డేటా ప్రభుత్వం వద్ద ఉండేలా చర్యలు చేపడుతున్నాం. రెండో బిడ్డని వద్దనుకొనేవారు ..మిగతా 2లో

## తల్లికి వందనపై మండలిలో వాడీవేడి చర్చ

### కొందరికే ఇస్తూ.. అబద్ధాలు చెబుతున్నారు

సర్కార్ తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స

అందరికీ ఇస్తున్నామని.. ఫీజు బకాయిలపై చర్చకు సిద్ధం

మండలిలో విపక్ష సభ్యుల ప్రశ్నలకు లోకేశ్ సమాధానం


హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వైసీపీ వాకౌట్



అమరావతి, నినాదం

తల్లికి వందనం పథకంపై వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి నారా లోకేష్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మంగళవారం శాసనమండలి సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా తల్లికి వందనం లబ్ధిదారులు ఎంతమంది అంటూ శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమ్మఒడి రాలేదు తల్లికి వందనం వస్తోందంటూ వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరిట కొందరికే పథకాన్ని పరిమితం చేశారని విమర్శించారు. తల్లికి వందనం కింద కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ రూ.15వేలు ఇస్తోందని లోకేశ్ వివరించారు. పారిశుద్ధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్లకు తల్లికి వందనం ..మిగతా 2లో

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం



ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యం

ఏపీలో 98 శాతం ఆస్పత్రుల్లోనే ప్రసవాలు

సిజేరియన్ల నిరోధానికి తక్షణ చర్యలు

అసెంబ్లీలో వైద్యారోగ్యశాఖపై చర్చలో సీఎం చంద్రబాబు

అమరావతి, నినాదం

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మంగళవారం వైద్య, ఆరోగ్య శాఖ పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 2026 నాటికి ఏపీలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారని వెల్లడించారు. 2047 నాటికి భారత్ జనాభా 162 కోట్లు దాటుతుందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. 2047 నాటికి చైనా జనాభా 100 కోట్లే ఉంటుందని ..మిగతా 2లో



## కామారెడ్డి వరద నష్టంపై రీ సర్వే చేయాలి

సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన

కేంద్రం ఇచ్చిన నిధులనే వాడుకుంటున్న రాష్ట్రం

మీడియా సమావేశంలో మండిపడ్డ ఎంపీ అర్వింద్

నిజామాబాద్, నినాదం

కామారెడ్డిలో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా ..మిగతా 2లో

## కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

### లక్షల కోట్లు అప్పులు చేసి ఆగం చేసారు

### మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, నినాదం

రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ–సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని



చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు– పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ..మిగతా 2లో

## పవన్ కల్యాణ్‌కు అస్వస్థత

### వైరల్ జ్వరంతో బాధపడుతున్న పవన్ కల్యాణ్

### విశ్రాంతి తీసుకోవాలని సూచించిన వైద్యులు

అమరావతి, నినాదం

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అస్వస్థతకు గురయ్యారు. వైరల్ జ్వరంతో ఆయన బాధపడుతున్నారు. గత రెండు రోజులుగా ఆయన జ్వరంతో ఇబ్బందిపడుతున్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నప్పటికీ... ఆయన అసెంబ్లీ సమావేశాలకు హాజరవుతున్నారు. ఈరోజు ఆయనకు జ్వరం మరింత పెరిగింది. దీంతో ఆయన వైద్యులను సంప్రదించారు. ఉప ముఖ్యమంత్రికి వైద్యులు మెడికల్ టెస్టులు నిర్వహించారు. జ్వరం నుంచి



కోలుకోవడానికి మందులు ఇవ్వడంతో పాటు... విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అధికారిక కార్యక్రమాలను రెండు, మూడు రోజుల పాటు వాయిదా వేసుకోవాలని డిప్యూటీ సీఎంకు సూచించారు.



## నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

### కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: కోమటిరెడ్డి

నల్లగొండ, నినాదం

బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలయ్యిందని..అది మునిగి పోయే నావ అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. నల్గొండ జిల్లాలో ..మిగతా 2లో



## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### బీఆర్ఎస్ శ్రేణులకు హరీష్ రావు పిలుపు

సంగారెడ్డి, నినాదం

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సూచించారు. మంగళవారం మునిపల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండి.. పల్లెలో గులాబీలా జెండాలు ఎగిరే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ..మిగతా 2లో

## కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది మేడారం చేసుకున్న పాపమేంది

### ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే

కేంద్రానికి సీఎం రేవంత్ డిమాండ్

మేడారం సందర్శన.. అభివృద్ధి పనులపై సమీక్ష

గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు

నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి



ములుగు, నినాదం

ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు ..మిగతా 2లో



## ఆరోగ్యాంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యమని సూచించారు. దక్షిణాదిలో జనాభా క్రమంగా తగ్గుతోందని చెప్పుకొచ్చారు. యూపీ, బిహార్ వల్లే జనాభా బ్యాలెన్స్ అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గుతోందని తెలిపారు.

ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువ అని వివరించారు. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మనదగ్గరే ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఏపీలో ప్రస్తుతం 1.15 లక్షలమంది వైద్యులు ఉన్నారని వెల్లడించారు. భారతదేశంలో సగటు- జీవితకాలం 70 ఏళ్లు అని వివరించారు.మనదేశంలో ఇమ్యూనైజేషన్ 97 శాతమని చెప్పుకొచ్చారు. ఏపీలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు 42 శాతమేనని వివరించారు.

ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించామని వెల్లడించారు. త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో 100 శాతం సాధిస్తామని ఉద్ఘాటించారు. గర్భిణుల్లో అనీమియా 32 శాతం ఉందని తెలిపారు. సిజేరియన్‌లో మనమే నెంబర్‌వన్.. ఇది సరికాదని చెప్పుకొచ్చారు. 90 శాతం సిజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు- ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించ బోదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పటు-÷-నంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఇలాంటివి ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయని అన్నారు.

దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ తగ్గిపోతోంది. యూపీ, బిహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోంది. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారు. మన దేశంలో సగటు- జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. ఇమ్యునైజేషన్ 97 శాతం సాధించాం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించాం. త్వరలోనే వంద శాతం సాధిస్తాం. గర్భిణుల్లో అనీమియా 32 శాతంగా ఉందని వివరించారు.

## కామారెడ్డి వరద నష్టంపై రీ సర్వే చేయాలి

మొదటి పేజీ తరువాయి...

కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర వేషాలు వేస్తోందని ఎంపీ అర్వింద్ విమర్శించారు. మంగళవారం నిజామాబాద్‌లో అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీ-పీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండింగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ సవాల్ విసిరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని ధ్వజమెత్తారు. ప్రత్యామ్నాయంగా తెలంగాణలోని ప్రజలు నమ్మకంతో బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జోస్యం చెప్పారు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడించారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని దిశానిర్దేశం చేశారు.

## నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే

మొదటి పేజీ తరువాయి...

ఓ నాయకుడు ఉన్నాడు.. ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే ఇక మళ్లీ గెలవడని జగదీష్ రెడ్డిని ఉద్దేశించి సెటైర్ వేశారు. నల్గొండ గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.. కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం అని చెప్పారు. 30 ఏళ్లుగా తనను అక్కున చేరుకున్న కార్యకర్తలకు ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేనన్నారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తా .. విద్యా,వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా వంద శాతం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను గడపగడపకు వివరించాలని హరీష్ రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గ్రామాల్లో గడపగడపకూ వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు-వేసినందుకు రాష్టంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురవుతున్నారో ప్రజలకు గడపగడపకూ తిరిగి ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు తప్పనిసరి.. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు వస్తుందని అన్నారు. కష్టకాలంలో పార్టీని బలోపేతం చేసేవారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటు-ందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మునిపల్లి మాజీ ఎంపీపీ శైలజ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంతూరి శశికుమార్, యువత అధ్యక్షుడు ఆనంద్, నాయకులు పెద్దలోడి వెంకటేశం, పెద్దలోడి మొగులయ్య, శంకరయ్య, విట్టల్, పాండు, నాగేష్, దత్తు, ఈశ్వరప్ప, సుధాకర్, పవన్ రెడ్డి, రవి తదితరులు ఉన్నారు.

# తల్లికి వందనపై మండలిలో వాడీవేడి చర్చ

మొదటి పేజీ తరువాయి...

వర్తించట్లేదని మండలి చైర్మన్ అడిగారు. అందరికీ వర్తించేలా జీవో లేదా మెమో ఉందా అని మంత్రిని ప్రశ్నించారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులకు తల్లికి వందనం వర్తించేలా జీవో ఉందంటూ జీవోలోని అంశాన్ని ఛైర్మన్‌కు చదివి వినించారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తమకూ వర్తింపచేయాలనే వినతి ప్రభుత్వ పరిశీలనలో ఉందని.. చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇకపోతే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంత్రిగా అన్ని అంశాలు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వైకాపా హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందిగాక.. మాపై విమర్శలా? అని వైకాపా సభ్యులను లోకేశ్ నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో ఏ ఏడాది ఎంత బకాయి పెట్టారో అందరికీ తెలుసన్నారు. సభలో తాను పరుష వ్యాఖ్యలు చేసినట్లు- బొత్స చేసిన విమర్శలు అవాస్తవమన్నారు. అలా తాను ఏం మాట్లాడానో చెప్పాలన్నారు. బొత్స సీనియార్టీని గౌరవిస్తానని.. తప్పుడు ప్రచారం చేయొద్దని లోకేశ్ హితవు పలికారు. శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ... శాసన మండలిలో మాత్రం ప్రభుత్వాన్ని నిలదీస్తోంది.. దీంతో, మండలిలో కూటమి వర్సెస్ వైసీపీగా మారింది పరిస్థితి.. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. సమాజంలో మార్పు రావాలంటే నైతిక విలువలు పెంపొందాలి అన్నారు.. ప్రభుత్వం చాగంటి కోటేశ్వరరావు సలహాదారుగా పెట్టుకున్నాం.. ఆయన రాసిన పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు అందిస్తున్నాం.. ఆయన ఒక్క రూపాయి జీతం, ఇతర సౌకర్యాలు ఏమీ తీసుకోకుండా పనిచేస్తున్నారని వెల్లడించారు.. ఎస్సీ, బీసీ విద్యార్థులకు విడిగా క్లాసులు పెట్టామన్న సమాచారం ఉంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం అన్నారు మంత్రి లోకేష్.. అయితే, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలకు పొంతన లేదని విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై ప్రశ్న అడిగాం.. ఫీజుల నియంత్రణ కోసం కమిటీ-వేస్తున్నామా? లేదా? అని అడిగాం.. ఆర్టీఈ యాక్ట్



గురించి తీసుకున్న చర్యలేంటి అని ప్రశ్నించారు బొత్స.. అయితే, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలన్నారు. ప్రభుత్వం 50 వేల మంది పిల్లలకు ఆర్టీఈ ప్రకారం విద్యను అందించాం అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.. శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానాన్ని మండలి ఛైర్మన్ తిరస్కరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై వైఎస్సార్‌సీపీ చర్చకు పట్టుబట్టింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మంత్రి నారా లోకేష్ అబద్ధపు వ్యాఖ్యలను ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. మేం బకాయి పెట్టినట్లు- లోకేష్ చేస్తున్న వ్యాఖ్యలు అవాస్తవం అని బొత్స మండిపడ్డారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌కు మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణల మధ్య వాగ్వివాదం జరిగింది. సభలో సీనియర్, జూనియర్ అనే తేడాలు ఉండవు. ఎవరైనా సభా మర్యాదలు పాటించాలి. కొన్ని పరుష పదాలు వాడకూడదు.. కొన్ని నేర్చుకోండి. మంత్రి లోకేష్ చెప్పినట్లుగా మేం బకాయిలు పెట్టామన్నది అవాస్తవం. చర్చకు రండి మేము సిద్ధంగా ఉన్నాం. సభను తప్పుదోవ పట్టించి ప్రజలు మధ్య పెడితే కుదరదని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో అవుట్ సోర్సింగ్ వర్కర్లకు పథకం అమలు అయ్యింది.. వారికి ఇప్పుడు నిలిపివేశారు.. వారికి అమలు చేసే అవకాశం ఉందా? అంటూ మండలి ఛైర్మన్ మోషేన్ రాజు.. మంత్రి లోకేష్‌ను అడిగారు మున్సిపాలిటీల్లో పనిచేసే వర్కర్స్ జీతాలు 12 వేలు.. రూరల్ ప్రాంతంలో 10 వేల కంటే తక్కువ ఉన్నవారికి పథకం వర్తిస్తుందని మంత్రి లోకేష్. సమాధానమిచ్చారు. మున్సిపాలిటీలో 18 వేలు వేతనం ఉంది.. మీరు 12 వేలు నిబంధన పెడితే పథకం ఏ విధంగా వాళ్లకు అందుతుందంటూ మండలి ఛైర్మన్ ప్రశ్నించారు. దీంతో పరిశీలిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. తల్లికి వందనంపై చర్చలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యార్థుల కోసం అమ్మఒడి కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం దాన్ని కాపీ కొట్టి తల్లికి వందనం అని పేరు పెట్టారు. 67 లక్షల మందికి విద్యార్థులకు పథకం ఇస్తామని 54 లక్షల మందికి మాత్రమే ఇచ్చారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు.. రెండో ఏడాది అరకొరగా ఇచ్చారు. నిబంధనల పేరుతో అనర్హుల సంఖ్యను పెంచారు. కరెంట్ బిల్లు 300 దాటినా పథకం కట్ చేశారని అన్నారు. ఇకపోతే శాసన మండలి నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. హోంమంత్రి వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు.

## చార్మినార్ వద్ద బిజెపి బతుకమ్మ

మొదటి పేజీ తరువాయి...

పాల్గొన్నారు. చార్మినార్ ప్రాంగణంలో పూలతో అలంకరించిన బతుకమ్మ ఆడిపాడారు. బతుకమ్మ పాటల కార్యక్రమాలు నిర్వహించారు. బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు, పిల్లలు సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ నృత్యం చేసి, పండుగ జరుపుకున్నారు. ఈ వేడుకల్లో కుష్బూ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

మొదటి పేజీ తరువాయి...

ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.



## మహిళా మంత్రుల డ్రెస్ కోడ్

**అమరావతి, నినాదం**

అసెంబ్లీ, శాసన మండలిలో కూటమి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రెస్ కోడ్ పాటిస్తున్నారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కూటమి మహిళా నేతలు ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చారు. నవరాత్రుల సందర్భంగా రోజుకో కలర్ కోడ్ డ్రెస్‌తో అసెంబ్లీ కి రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగా రెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. దయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నామని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడీ శారీస్‌తో వచ్చినట్లు- తెలిపారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరికీ ఎలాంటి లోటు- లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అందరికి నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపారు మంత్రి. కాగా.. ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చిన మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఆవరణలో గ్రూప్ ఫోటో, విజువల్ తీయించుకున్నారు.

## 120 ఏళ్లలో తినాల్సింది 40 ఏళ్లలోనే లాగించేస్తున్నాం

మొదటి పేజీ తరువాయి...

క్రమంగా పెరుగుతున్నారు. ప్రతి ఒక్కరికీ 41 రకాల వైద్య పరీక్షలు చేయించి హెల్త్ రికార్డు నమోదు చేస్తాం. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ రూ.2.5లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తున్నాం అని సీఎం తెలిపారు. 'ఆహారమే ఔషధం.. వంటశాలే ఫార్మసీ' అనేది ప్రతిఒక్కరూ పాటించాని సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. అనారోగ్య కారణాలతో ప్రధాని మోదీ, తాను ఎప్పుడూ సెలవు తీసుకో లేదన్నారు. కావాల్సిన దానికంటే ఎక్కువ తినేయడం వల్లే అనారోగ్యాలు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ జీవన విధానం మార్చుకోవాలి. పంచదార, ఉప్పు, వంట నూనెలను వీలైనంత వరకు తగ్గించుకోవాలి. ప్రశాంతంగా జీవించడం 8గంటలు నిద్రపోవడం అందరికీ తప్పనిసరి. ఆస్పత్రుల్లో చికిత్సకంటే రూమ్‌ల ధరలు ఎక్కువగా పెరిగిపోయాయన్నారు. 'కొందరు ఫిజికల్‌గా కనబడరు. కానీ, ఆరోగ్య సమస్యలుంటాయి. నేను 1997లో పోలీసులను చూసి ఎవరికైనా పొట్ట ఉంటే వెంటనే వెళ్లి వ్యాయామం చేయాలి.. ఇంకోసారి ఇలా కనిపిస్తే వదిలిపెట్టనని చెప్పేవాణ్ని. చాలా మంది వైద్యులూ పేషెంట్లే. వారికి ఉండే నాలెడ్జ్‌ని వేరేవాళ్లకు షేర్ చేస్తారు తప్ప ఆచరించని వారు ఉంటారు. ఎమ్మెల్యేలు ముందు ప్రాక్టీస్ చేయండి. పోషకాహారం మితంగా తినండి. ఎక్కువ రోజులు ఆనందంగా ఉండండి. బతికినంత కాలం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలనేదే నా కోరిక. ఇంటికి వెళ్లి ఆనందంగా నిద్రపోండి. ఉదయం ఎన్ని పనులు ఉన్నా.. 45 నిమిషాలు లేదా గంట పాటు- యోగా, వ్యాయామమైనా చేయండి. హార్డ్ వర్క్‌వద్దు. స్మార్ట్ వర్క్ చేయండి. ఇప్పుడంతా వర్చువల్. చేసే పని పాజిటివ్‌గా చేయండని సూచించారు. సభలో సీఎం ప్రసంగం అనంతరం ఉపసభాపతి రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ.. భగవంతుడు ఇచ్చిన 120 ఏళ్ల ఆయుర్దాయం దిశగా ఆరోగ్యాంధ్రప్రదేశ్ తప్పకుండా ముందుకెళ్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. నాకు ఇచ్చిన సూచనల్ని కూడా తప్పకుండా పాటిస్తా. కాకపోతే కొంచెం ఆలస్యంగా చెప్పారు. మా అచ్చెన్నాయుడు గారు, నేను పాటిస్తాం అని సరదాగా అన్నారు.అనంతరం ఉపసభాపతి సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు.

# కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది.. మేడారం చేసుకున్న పాపమేంది

మొదటి పేజీ తరువాయి...

చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ





వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు.చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

మొదటి వేలం తేదీ : 23.10.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-511 మశికార్జున కాంప్లెక్స్ సాగర్ రోడ్డు (ఇబ్రహీంపట్టినం తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). ఇబ్రహీంపట్నం సాగర్ రోడ్ (AP)(2348)- MAL- 18202, MSL- 26631, SRS- 4, MHL- 71, 474, 505, 721, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-ఇబ్రహీంపట్నం సాగర్ రోడ్ (AP)(2348)- MHL- 10745, MPL- 246,

మొదటి వేలం తేదీ : 24.10.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.NO:4-56/10, కడ్తల్ (గ్రామం & మండలం (కడ్తల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). కడ్తాల్ (TE)(5081)- MAL- 595, ZIP- 9, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-కడ్తాల్ (TE)(5081)- MPL- 460, 517,

మొదటి వేలం తేదీ : 13.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 1-38 & 1-39, ఫస్ట్ ఫ్లోర్, పోలీస్ స్టేషన్ ఎదురుగా, మెయిన్ రోడ్డు, కొడంగల్ - 509 338, వికారాబాద్ (కొడంగల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వికారాబాద్ బ్రాంచ్, హెచ్.నెం.4-3-303 ఫస్ట్ ఫ్లోర్ ఆలంపల్లి రోడ్డు, వికారాబాద్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ స్టేట్-501101 (వికారాబాద్ జిల్లా). కొడంగల్ (TE)(4723)- MAL- 4768, 3727, 3915, MSL- 3895, MDL- 168, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-కొడంగల్ (TE)(4723)- MAL- 7110, HDL- 22,

మొదటి వేలం తేదీ : 01.11.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ ఎల్.హెచ్-నో5-6నాగార్జున సాగర్ రోడ్ దేవరకొండ (మండల్), నల్గొండ డిస్ట్రిక్ట్ (కొండమల్లపల్లి తాలుక్). | 2వ వేలం తేదీ : 05.11.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే H.No - 133, ఫస్ట్ ఫ్లోర్ 508245 (నల్గొండ జిల్లా). కొండమల్లపల్లి (AP)(4175)- MAL- 14576, 14698, 14939, 15672, 15738, 15997, MSL- 12486, 12592, ZIP- 61, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-కొండమల్లపల్లి (AP)(4175)- MSL- 21997, 26442,

మొదటి వేలం తేదీ : 13.10.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, హెచ్. నెంబరు - 2-25 బస్టాండ్ రోడ్డు, ఎస్.బి.ఐ కోస్గి దగ్గర. మహబూబ్ నగర్ జిల్లా తెలంగాణ (కోస్గి తాలూకా). | 2వ వేలం తేదీ : 05.11.2025,11:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, కోస్గి బ్రాంచ్ #H నెం. 2-25, బస్టాండ్ రోడ్డు, నారాయణపేట (జిల్లా), తెలంగాణ పిన్- 509339 (నారాయణపేట జిల్లా). కోస్గి (4810)- MAL- 3398, 3411, 3638, 3653, NCA- 97, MHL- 45,

మొదటి వేలం తేదీ : 31.10.2025,03:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం-1-27 ఎస్ హెచ్-7 బెంగళూరు హైవే (కొత్తూరు తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). కొత్తూరు (AP)(3757)- MAL- 11868, 11869, 11876, MHL- 361, 327, MBL- 5231,

మొదటి వేలం తేదీ : 24.10.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #5-119 పులిమామిడి రోడ్డు (మహేశ్వరం తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). మహేశ్వరం (AP)(3212)- MAL- 10748, 10810, 10879, SRS- 13, MHL- 232, 510, తుక్కుగూడ (AP)(3346)- MAL- 8562, 8586, MSL- 13629, ZIP- 58, 71, MDL- 233, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-మహేశ్వరం (AP)(3212)- MAL- 14016, MSL- 18978, 19900, 21959, 22009, 22515, MHL- 4522, 6000, MPL- 1637, తుక్కుగూడ (AP)(3346)- MSL- 21472, MHL- 6646, MLM- 1922,

మొదటి వేలం తేదీ : 23.10.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం. 3, 4 & 5 (యాదారం తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). యాదారం (TE)(4631)- MAL- 3457, 3718, | 2వ వేలం తేదీ : 05.11.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే H.No - 133, ఫస్ట్ ఫ్లోర్ 508245 (నల్గొండ జిల్లా). మాల్ (AP)(3442)- MAL- 15424, 15833, 16088, 16110, MSL- 21062, SRS- 51, MHL- 141, 192, 274, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-మాల్ (AP)(3442)- MPL- 534,

మొదటి వేలం తేదీ : 08.10.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.NO5-6-389గోవింద కాంప్లెక్స్ (నల్గొండ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.11.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే H.No - 133, ఫస్ట్ ఫ్లోర్ 508245 (నల్గొండ జిల్లా). మిర్యాలగూడ-హనుమాన్ పేట్ (3177)- MAL- 10616, 10640, 10869, 10944, 10993, 11027, 11054, SRS- 38, 34, MHL- 117, 71, MDL- 167, 71, ZIL- 92, నల్గొండ - దేవరకొండ రోడ్డు (3482)- MAL- 13750, 14222, 14735, 14761, 14857, MHL- 561, 521, WBP- 361, నల్గొండ - ప్రకాశం బజార్ (4219)- MAL- 7035, 7331, 7353, MSL- 11738, 12481, 12578, MHL- 58, 163, 165, నల్గొండ-రవీంద్ర నగర్ కాలనీ (2362)- MAL- 9040, 9526, 9584, 9588, 9691, MSL- 19227, 19388, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-మిర్యాలగూడ-హనుమాన్ పేట్ (3177)- MSL- 31923, MHL- 4237, నల్గొండ - దేవరకొండ రోడ్డు (3482)- MSL- 40562, నల్గొండ-రవీంద్ర నగర్ కాలనీ (2362)- MSL- 25078,

మొదటి వేలం తేదీ : 18.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, #1-11/1 హైద్- చేవెళ్ల రోడ్డు (మొయినాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). మొయినాబాద్ (AP)(3213)- MAL- 8634, 9240, MSL- 14865, 15217, MDL- 301, MBL- 3544, WBP- 205, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-మొయినాబాద్ (AP)(3213)- MSL- 23152,

మొదటి వేలం తేదీ : 09.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, సర్వే నెంబరు-240/AA, మెయిన్ రోడ్డు (మోమిన్ పేట తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వికారాబాద్ బ్రాంచ్, హెచ్.నెం.4-3-303 ఫస్ట్ ఫ్లోర్ ఆలంపల్లి రోడ్డు, వికారాబాద్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ స్టేట్-501101 (వికారాబాద్ జిల్లా). మోమిన్‌పేట్ (TE)(4796)- MAL- 2218, MSL- 2056,

మొదటి వేలం తేదీ : 01.11.2025,01:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, సర్వే నెం.752, #21 NH 9 మెయిన్ రోడ్డు (నక్రేకల్ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.11.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వి.టి.నగర్, సాగర్ హైవే H.No - 133, ఫస్ట్ ఫ్లోర్ 508245 (నల్గొండ జిల్లా). నకిరేకల్ (AP)(3236)- MAL- 15868, 15424, 14051, 14077, 14176, 14327, 14664, 14732, 14736, 14787, 15397, 15439, 15677, 15733, 15767, 15784, 15853, 15965, MSL- 21520, 21540, 21710, 21836, 21841, 21849, ZIP- 105, MHL- 60, 309,

మొదటి వేలం తేదీ : 21.10.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, Sy.No:283/1,286/1 బహర్ పేట (PARGI తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వికారాబాద్ బ్రాంచ్, హెచ్.నెం.4-3-303 ఫస్ట్ ఫ్లోర్ ఆలంపల్లి రోడ్డు, వికారాబాద్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ స్టేట్-501101 (వికారాబాద్ జిల్లా). పరిగి (AP)(3924)- MAL- 22395, MSL- 27059, 27719, 29030, 29296, ZIP- 93, MHL- 485, 451, MBL- 10240, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-పరిగి (AP)(3924)- MSL- 39291, 39399, 39477, 44053, MHL- 8642, 10695, 11884, 12212, | 2వ వేలం తేదీ : 06.11.2025,05:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ బిల్డింగ్ నెంబరు హో నెంబరు 10-136/1, గ్రౌండ్ ఫ్లోర్, అనంతరెడ్డి నగర్, పరిగి - కొడంగల్ రోడ్డు, పరిగి, వికారాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం, (సూర్యాపేట జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details- పరిగి - కొడంగల్ రోడ్ (5353)- MHL- 948,

మొదటి వేలం తేదీ : 27.10.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్లాట్ నెం.3 మరియు 4 సర్వే నెం.759, రాళ్లగూడ రోడ్డు (శంషాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). శంషాబాద్- మహావీర్ ఎన్‌క్లేవ్ (1791)- MAL- 10394, MSL- 24069, 25321, MHL- 86, MHP- 530, VGL- 23, ZIL- 134, శంషాబాద్ (0696)- MAL- 16836, MSL- 44365, 45578, MHL- 176, 386, 637, 667, 668, MBL- 12214, 12238, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-శంషాబాద్- మహావీర్ ఎన్‌క్లేవ్ (1791)- MAL- 12874, 13075, శంషాబాద్ (0696)- MAL- 20802, MSL- 51688, MHL- 8680, MPL- 803, 868, శంషాబాద్-నార్కుద (5355)- MSL- 639,

మొదటి వేలం తేదీ : 21.10.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, H.No.9-57, ఫస్ట్ ఫ్లోర్, రాజ్యలక్ష్మి షాపింగ్ కాంప్లెక్స్, చేవెళ్లా రోడ్డు, శంకర్ పల్లి-501203, (శంకర్పల్లి తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). శంకర్‌పల్లి (AP)(3898)- MAL- 11502, MHL- 393,

మొదటి వేలం తేదీ : 18.10.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 3-1-11&12, ఫస్ట్ ఫ్లోర్, వినాయక్ చౌక్, స్టేషన్ రోడ్డు, తాండూరు (తాండూరు తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వికారాబాద్ బ్రాంచ్, హెచ్.నెం.4-3-303 ఫస్ట్ ఫ్లోర్ ఆలంపల్లి రోడ్డు, వికారాబాద్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ స్టేట్-501101 (వికారాబాద్ జిల్లా). తాండూర్ (AP)(3499)- MAL- 17668, 18507, 18713, 18723, 18780, 19493, 20230, MSL- 27550, 28863, 28932, 28955, 29033, ZIP- 125, తాండూరు - శివాజీ చౌక్ (4773)- MAL- 2655, 2905, 2957, MSL- 5704, MHL- 51, 83,

మొదటి వేలం తేదీ : 23.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్,# 4-105/12 సాగర్ హైవే ఎస్ బిఐ బ్యాంక్, తుర్కయాంజల్ (అబ్దుల్లాపూర్ మెట్ తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). తుర్కయాంజల్ (AP)(3992)- MAL- 8804, 9133, 9406, 9407, MSL- 18651, SRS- 44, MHL- 511, WBP- 211,

మొదటి వేలం తేదీ : 16.10.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం. 1- 62, సుంకిశాల రోడ్డు (వలిగొండ తాలూకా). | 2వ వేలం తేదీ : 05.11.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 1-8-301/1, బస్టాండ్ దగ్గర, భోంగీర్ 508 116, వరంగల్, తెలంగాణ, 508116 (యాదాద్రి భువనగిరి జిల్లా). వలిగొండ (TE)(4557)- MAL- 5324, 5637, 5845, MHL- 93, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-వలిగొండ (TE)(4557)- MSL- 13001,

మొదటి వేలం తేదీ : 18.10.2025,02:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 4-1-303, ఫస్ట్ ఫ్లోర్, ఆలంపల్లి రోడ్డు, వికారాబాద్ (వికారాబాద్ తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,12:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, వికారాబాద్ బ్రాంచ్, హెచ్.నెం.4-3-303 ఫస్ట్ ఫ్లోర్ ఆలంపల్లి రోడ్డు, వికారాబాద్, వికారాబాద్ జిల్లా, తెలంగాణ స్టేట్-501101 (వికారాబాద్ జిల్లా). వికారాబాద్ (AP)(3497)- MAL- 10523, 10842, 10986, 11015, MSL- 12832, 13080, 13295, 13543, 13706, ZIP- 52, 44, Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-వికారాబాద్ (AP)(3497)- MHL- 4332,

మొదటి వేలం తేదీ : 27.10.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్ S.No.657, H.NO 7-99, 1వ అంతస్తు, గాంధీ విగ్రహం దగ్గర, కేశంపేట, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, పిన్ 509 408. (కేశంపేట తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగా రెడ్డి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-కేశంపేట్ (TE)(5184)- MSL- 2010, 2842,

మొదటి వేలం తేదీ : 31.10.2025,01:30PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, రూమ్ నెం. 21-60&61, సర్వే నెం.239/P (కొందుర్గ్ తాలూకా). | 2వ వేలం తేదీ : 04.11.2025,01:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 7-4-25/1, ఓంకార్ నగర్ బైరమలగూడ గ్రామం, రంగారెడ్డి 500074 (రంగారెడ్డి జిల్లా). Low Quality/Low touch/Insufficient weight deduction accounts details-కొందుర్గ్ (TE)(4978)- MSL- 4351,

గమనిక:- వేలం వేసే తేదీ (03.10.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్‌టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : హైదరాబాద్
Date : 24.09.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62


### సెలవుల్లోనూ మొక్కలకు
## జీవం అందించిన చిన్నారి





**చేవెళ్ల సెప్టెంబర్ 23( నినాదం):** దసరా సెలవుల్లోనూ బాధ్యతను మరవ కుండా, చేవెళ్ల ఆదర్శ పాఠశాల 7వ తరగతి విద్యార్థిని లక్ష్మీ తేజ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఔషధ మొక్కలకు ప్రతిరోజూ నీళ్లు పోస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచింది. కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ మొక్కల సంరక్షణలో చిన్నారి ముం దుకు వచ్చి రెండు రోజులుగా నిరంతరంగా సేవ చేస్తోంది. చిన్నారి లోని ఆసక్తిని గుర్తించిన పీడీ ఆంజనే యులు ఆమెకు అవసరమైన సదుపా యాలు కల్పిం చారు. లక్ష్మీ తేజ మాట్లా డుతూ... దసరా పండుగను కేవలం దీపాలు, మిఠాయి లతోనే కాకుండా, మా పాఠశాల ఆవరణంలోని ఔషధ మొక్కలకు జీవం పోస్తూ జరుపుకుంటాను. ప్రతి రోజు కొద్దిసేపు నీళ్లు పోస్తే మొక్కలు సజీవంగా ఉంటాయి, రేపటి రోజున ఇవే మన ఆరోగ్యాన్ని కాపాడతాయి అని తెలిపింది.

## పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత

**ఖాళీ స్థలాల్లో చెత్త వేస్తే జరిమానా**
**మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎఫ్.సి.ఐ ప్రాంతంలో చెత్తను వేస్తున్నారని, అటువంటి వారికి భారీ జరిమానా విధిస్తామని మున్సిపల్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లా డుతూ ప్రతి నిత్యం ప్రతి వార్డుకు నిత్యం సూపర్ క్యారీ వ్యాన్లు, ట్రాక్టర్లు, ప్రతి రోజు వార్డులకు వస్తాయని, కానీ ప్రజలు గమనించక రోడ్లపై, ఎక్కడపడితే అక్కడ వేస్తూ దోమలు ప్రబలడానికి కారకులు అవుతున్నారని, పర్యావరణాన్ని పాడుచేస్తున్న వారిపై మున్సిపల్ కటినంగా వ్యవహరిస్తుందని ఆయన హెచ్చరించారు. మున్సిపాలిటీలో ప్రజలు అందరూ చెత్తను ఆరుబయట పారవేయకుండా మున్సిపల్ వాహనానికి అందిస్తున్నారని, కొంతమంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఎఫ్.సి.ఐ. ప్రాంతంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చెత్త తొలగించి జరిమానా బోర్డు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి రోజు మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది సిపాయిలుగా పని చేస్తున్న చెత్తను రోడ్లపై వేయడం వల్ల పర్యావరణం కాలుష్యం అయి, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు గమనించి, చెత్తను మున్సిపల్ వాహనానికి అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, ఈఈ శ్రీకాంత్, పారిశుధ్య సిబ్బంది పలువురు పాల్గొన్నారు.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC10093 www.hindujahousingfinanace.com,
ప్రధాన కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై-600015.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలను హెచ్చరిచడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ వెంకటేశ్వర్లు కాటబోయిన (రుణగ్రహీత), 2. శ్రీమతి త్రివేణి కాటేబోయిన (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 2-110, మేళ్లచెరువు, మేళ్లచెరువు, మెయిన్ రోడ్, రూరల్, కోదాడ్, తెలంగాణ, భారతదేశం- 508246. మరియు 260, 269, 280, ఇం.నెం 3-25, వెల్లటూరు, వెల్లటూరు, వెల్లటూరు గ్రామీణ, కోదాడ, తెలంగాణ, భారతదేశం- 508246 రుణ ఖాతా నెం.లు APWGL- KMAM-A000000123. | 17-06-2025 Rs.5,97,617/- | 20.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: కాటేబోయిన వెంకటేశ్వర్లు తండ్రి సైదులు, గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం.3006/2017, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, సబ్ రిజిస్ట్రార్ కోదాడ, సూర్యాపేట్ జిల్లా, మేళ్లచెరువు మండలం, మేళ్లచెరువు రెవెన్యూ గ్రామం, బ్లాక్ నెం.3, వెల్లటూరు గ్రామం వద్ద ఉన్న 250 చ.గ.లు లేదా 209.0 చ.మీ.ల విస్తీర్ణము గల 600 చ.అ.ల విస్తీర్ణము గల ఆర్‌సిసి రూఫ్ ఏరియాతో నిర్మించబడి ఉంది మరియు సర్వే నెం. 260, 269, 280లో నెం.3-25 గల గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కాటేబోయిన వీరయ్య ఇల్లు, దక్షిణం: గ్రామపంచాయతీ బజార్, తూర్పు: మీగడ వీరయ్య ఇల్లు, పశ్చిమం: గ్రామపంచాయతీ బజార్. | | |
| 2 | 1. శ్రీ భూమావర్ రాజేశ్వర్ గౌడ్ (రుణగ్రహీత), 2. శ్రీమతి మోతే మానస (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: 4-49, మద్నూర్, మద్నూర్ నిజామాబాద్, మద్నూర్ నిజామాబాద్, రూరల్, మద్నూర్, తెలంగాణ, భారతదేశం- 503309. రుణ ఖాతా నెం.లు AP-WGL-NZBD-A000000255. | 17-06-2025 Rs.12,12,701/- | 22.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా బిచ్కుంద, జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం నిజామాబాద్, జిల్లాపరిషత్ కామారెడ్డి, మండల పరిషత్ మద్నూర్, మద్నూర్ జి.పి. పరిధిలోని మద్నూర్ (గ్రా) వద్ద ఉన్న ఆర్‌సిసి ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 21×18-378.00 చ.అ.లు మరియు 10×5=50.00 చ.అ.లు, మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 21×18-378.00 చ.అ.లు మొత్తం ప్లింత్ ఏరియా 806.00 చ.అ.లు 74.88 చ.మీ.లు, 46×22=1012.00 చ.అ.లు లేదా 112.44 చ.గ.లు లేదా 94.01 చ.మీ.ల విస్తీర్ణము గల జి.పి. ఇం.నెం. 4-49, జిపి టిపిఐఎన్ నం.726 గల ఆర్‌సిసి రూఫ్ భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: దారి, దక్షిణం: గల్లా అప్ప ఇల్లు, తూర్పు: గంగాధర్ ఇల్లు, పశ్చిమం: భూమ్మవార్ సుదర్శన్ గౌడ్ ఇల్లు. | | |
| 3 | 1. రాధా అన్నెపల్లి (రుణగ్రహీత), 2. శ్రీనివాస్ అన్నెపల్లి (సహ రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం:.3-7-15 హరిజన వాడ కామారెడ్డి-503111, ఇం.నెం:.3-7-15 హరిజన వాడ కామారెడ్డి-503111. రుణ ఖాతా నెం.లు AP-WGL-KRDY-A000000006 & AP-WGL-KRDY-A000000050. | 17-06-2025 Rs.13,13,695/- | 22.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: ఆస్తి షెడ్యూల్: కామారెడ్డి టౌన్ & జిల్లా వద్ద బ్లాక్ నెం.7, వార్డు నెం.3లో ఉన్న ఉత్తరం నుండి దక్షిణం: 40'.0" అడుగులు మరియు తూర్పు నుండి పడమర:21.0 అడుగులు మరియు మొత్తం వైశాల్యం:840.0 చదరపు అడుగులు, 93.33 చదరపు గజాలు, 78.0 చదరపు మీటర్లు, దీనిలో ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా: 530.0 చ.అ.లతో నిర్మించబడిన నెం.3-7-15 గల ఆర్‌సిసి రూఫ్ గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ యొక్క ఉత్తరం వైపు యొక్క భాగం, దక్షిణం: లేట్ గిద్ద పోషయ్య ఇల్లు, తూర్పు: 5.0 అడుగుల లేన్, పశ్చిమం: లేట్ ఎ. రాజయ్య ఇల్లు ప్లాట్ & ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ మాట్లా ప్రేమ్ కుమార్ (రుణగ్రహీత), 2. శ్రీమతి మాట్లా పద్మ (సహ-రుణగ్రహీత). ఇరువురి నివాసం: ఇం.నెం. 6-5-118 గాంధీ రోడ్, ఎ, కరీంనగర్, గాంధీ రోడ్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, భారతదేశం-505001. రుణ ఖాతా నెం.లు AP-WGL-DRMM-A000000006. | 17-06-2025 Rs.13,63,576/- | 22.09.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ జిల్లా కరీంనగర్ అధికార పరిధి క్రింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ టౌన్, గాంధీ రోడ్ లొకాలిటీ వద్ద ఉన్న మొత్తం 74.00 చ.గ.లు లేదా 62.16 చ.మీ.ల విస్తీర్ణము, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 759 చ.అ.లు, మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 759 చ.అ.లు కలిగిన ఇం.నెం. 6-5-118 గల ఆర్‌సిసి గృహ:ం యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 7'-3" దారి, పశ్చిమం: మల్లేశం యొక్క ఇంటి నెం.6-5-115, ఉత్తరం: ఎం. నాంపెల్లి యొక్క ఇంటి నెం.6-5-119, దక్షిణం: మాట్ల శాంత యొక్క ఇంటి నెం.6-5-118/1. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 24-09-2025    సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్






### సిరి ఫీచర్ కిడ్స్ హైస్కూల్‌లో
## ఘనంగా బతుకమ్మ వేడుకలు

**కరస్పాండెంట్ రాజమణి**
**కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణ**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ హెూం జెండా వద్ద ఉన్న సిరి ఫీచర్ కిడ్స్ హైస్కూల్లో పాఠశాల కరస్పాండెంట్ రాజమణి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వ హించారు. ఈ వేడుకల సందర్భంగా పాఠశాల ఉపాధ్యా యులు ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల పుష్పాలతో భారీ బతుకమ్మ లను పేర్చి పాఠశాల ఆవరణ వద్ద విద్యార్థినులు ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ లయబ ద్ధంగా అడుగులు వేస్తూ అత్యంత ఘనంగా బతుకమ్మ ఉత్సవా లను నిర్వహిం చారు. సిరి ఫీచర్ కిడ్ హై స్కూల్ కరస్పాండెంట్ ప్రోత్సాహంతో ప్రోత్సాహంతో పాఠశాలలో తెలంగాణ మహి ళలకు అత్యంత ప్రతిష్టాత్మకమైన బతుకమ్మ వేడుకలను సాంప్ర దాయ బద్ధమైన వస్త్రాలు ధరించిన ఉపాధ్యాయులు, విద్యార్థినిలు అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భం గా కరెస్పాండెంట్ మాట్లాడుతూ తమ పాఠశాలలో ప్రతి పండుగ విశిష్టతలను విద్యార్థులకు అవగాహన కల్పిం చడంతోపాటు కొన్ని ప్రత్యేకమైన పండుగలను ఉపాధ్యా యులు, విద్యార్థినులు కలిసి సమిష్టిగా జరుపుకునే విధంగా ప్రత్యేక ఏర్పా ట్లు చేసా మని ఈ ఉత్సవాలలో ఉపాధ్యాయునులందరూ సాంప్ర దాయ దుస్తులు ధరించడంతోపాటు సంప్రదాయబద్ధంగా వేడుకలు జరుపుకొనుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని ఆమె వివరించారు

## అంగన్‌వాడీ స్కూల్ తనిఖీ

**చిన్నారుల ఆట పాటలను చూస్తూ సంతోషం**
**వ్యక్తం చేసిన అదనపు కలెక్టర్ రాధిక గుప్తా**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,సెప్టెంబర్23, (నినాదం):** చిన్నారు లకు పరిశుభ్రమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని, ఆట పాటలతో చదువు నేర్పించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా తెలిపారు. పోషన్ భీ పడాయి భీ ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం శామీర్ పేట మండంలలోని ఆలియాబాదు అంగన్ వాడీ సెంటరును అదన పు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలని వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. చిన్నారులతో ముచ్చటిస్తూ వారి ఆట పాటలను చూస్తూ సంతోషం వ్యక్తం చేసారు. వంట సామాగ్రిని పరిశీలించి, అవసరమైన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ శారద, అంగన్ వాడీ టీచర్ చిన్నారులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**పిల్లలు మహిళలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలి**
**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం) :** పోషణ మాసం, బేటి బచావో-బేటి పడావో కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో నిర్వహిస్తున్న పోషణ మాసం కార్యక్రమం అదే విధంగా బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాలకు సంబంధించిన గోడ పత్రికలను కలెక్టర్ తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పిల్లలు, మహిళలకు పౌష్టికాహారం లోపం వల్ల జరి గే అనర్థాలపై కార్యక్రమాలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించి అవగా హన కల్పించాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు ప్రతి అ మ్మాయి చదువులోనే కొనసాగే విధంగా చూడాలని సూచిం చారు. ఎక్కడైనా బాల్య వివాహాలు నిర్వహించే పరిస్థితులు ఉంటే ముందే అరికట్టే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోస్టర్ ఆవిష్కరణలో జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డీఆర్డీఓ పిడి ఉమాదేవి, డిసిపిఓ రాంబాబు, సిడిపిఓలు సిబ్బంది పాల్గొన్నారు.

## జ్వరాలపై అశ్రద్ధ వద్దు

**డాక్టర్ పార్థసారథి.. చిన్న పిల్లల వైద్య నిపుణులు**



**కోదాడ, సెప్టెంబర్ 22(నినాదం):** ఇటీవల కాలంలో అధిక వర్షాల వల్ల వ్యాధులు విజృంభిస్తున్నాయి. ప్రజల ను విష జ్వరాలు చుట్టుముడుతున్నాయి. ఎక్కడి కక్కడ నీరు నిలిచి దోమలు వృద్ధి చెంద డంతో మలేరియా, డెంగ్యూ, డయేరి యా, విష జ్వరాలు తదితర వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకో వాలి. ఈ కాలంలో విజృంభించే వైరల్ ఇన్ఫెక్షన్లు అరిక ట్టేందుకు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ పార్థ సారథిని సోమ వారం నినాదం కలిసింది. ప్రస్తుత కాలంలో చిన్నపిల్లల ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు.

**పరిశుభ్రత తప్పనిసరి..**
సరైన పరిశుభ్రత పాటించటం వల్ల వర్షాకాలంలో బ్యాక్టీరియా వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు. పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రతను పాటించాలి. తద్వారా బ్యాక్టీరియా వ్యాప్తి చెందదు. తినే ఆహారమే వైరస్లు, ఇన్ఫెక్షన్లను కల్గిస్తుంది. అందువల్ల వేడిగా ఉండేఆహారంతో పాటు రోగ నిరోధక శక్తిని పెంచే ఆహారాన్ని తీసుకోవాలి. అపరిశుభ్ర వాతావర ణంలో చాలా సూక్ష్మక్రిములు సంతానోత్పత్తి చేస్తుంటా యి. అందువల్ల తాజా పండ్లు, కూరగాయలు తినటం ఎంతో మేలు. మిమ్మల్ని మీరు బాగా హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలి. ఇది ఎల్లప్పుడూ మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంతోపాటు వ్యాధులు ప్రబలకుండా చేస్తుంది. బరువు తగ్గడానికి సహాయం చేయడంతో పాటు హైడ్రేటెడ్ గా ఉంచడం జెమ్స్ ఇన్ఫెక్షన్లతో పోరాటంలో సహాయపడుతుంది.

**రోగ నిరోధక శక్తి..**
ఆరోగ్యకరమైన రోగ నిరోధకశక్తికి మంచి రాత్రి నిద్ర ముఖ్యం. నిద్రను కోల్పోవడం లేదా రోజుకు ఆరు గంటల కంటే తక్కువ నిద్రపోవటం వల్ల నిద్రలేమికి దారి తీయొచ్చు. తద్వారా అలసటతో పాటు మీ శరీరాన్ని బలహీనంగా చేస్తుంది. అంటు వ్యాధులు, వైరల్ ఫీవర్ అంటుకునే అవకాశం చాలా ఉంటుంది.

**డెంగ్యూ..**
ఇది ఏడెస్ దోమ కాటు వల్ల వ్యాప్తి చెందుతుంది. ఈ దోమలు ఎక్కువగా నిల్వ ఉండే నీటిలో పెరుగుతాయి. వర్షపు నీటి గుంటలు, కూలర్ లో మిగిలి పోయిన నీరు, పాతటైర్లు, కుండీలు లాంటి వాటిలో ఈ దోమలు నివాసం ఉంటాయి. పగటి పూట ఇవి ఎక్కువగా కుడ తాయి. తీవ్రమైన జ్వరం, తలనొప్పి (ముఖ్యంగా తల ముందు భాగంలో), ఒళ్లు నొప్పులు, వాంతులు లాంటి వి డెంగ్యూ ప్రధాన లక్షణాలు. చర్మమంతా ఎరుపు రంగులోకి మారే అవకాశం ఉంది. జ్వరం ఉధృతంగా రావడం, కళ్ళు కదిలించలేని స్థితి, కండరాలు, కీళ్లనొప్పులు ఉంటాయి.

**మలేరియా..**
చలి, వణుకుతో కూడిన జ్వరం వస్తుంది. తలనొప్పి ఉంటుంది. రోజు విడిచి రోజుజ్వరం వస్తుంది.

**మెదడువాపు..**
ఆకస్మికంగా జ్వరం వస్తుంది. విపరీతమైన తలనొప్పి వస్తుంది. వాంతులు అవు తాయి. అపస్మారక స్థితిలోకి



వెళ్ళటం, మూర్ఛ లక్షణాలు కన్పిస్తాయి.

**చికున్ గున్యా..**
ఆకస్మికంగా జ్వరం రావటం, తలనొప్పి, కీళ్లనొప్పులు, ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. స్క్రబ్ టైఫస్ ఇటీవల కాలంలో ఈ జ్వరం బాగావిస్తరిస్తోంది. విపరీమైన జ్వరం, విపరీతమైననొప్పులు, ప్లేట్ లెట్లు పడిపోవటం జరుగుతుంది.

**శ్వాసకోశ వ్యాధులు..**
వర్షాలు- వరదల సమయంలో జ్వరం, జలుబు, గొంతునొప్పి, దగ్గు నుంచి ఆయాసం వంటి సమస్యలు వస్తాయి. వీటి నివారణ, అరికట్టడానికి కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది.

**ఈ జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి...**
జ్వరం వచ్చినప్పుడు ఆలస్యం చేయకుండా సమీపం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలి. శరీరం డిహైడ్రేషన్ కు గురికాకుండా సరైన మోతా దులో నీటిని తాగాలి. మంచి ఆహారాన్ని తీసుకోవాలి. రోగికి తగినంత విశ్రాంతి ఇవ్వాలి. బలమైన ఆహారం ఇవ్వాలి. రోగి ఆందోళనకు గురికాకుండా చూసుకో వాలి. డాక్టర్లు సరైన వైద్య పరీక్షలు చేసి ఇచ్చిన మందు లను వాడితే తగ్గిపోతాయి. దోమలు కుట్టకుండా దోమతెరలు, రిపెల్లెంట్లు ఉపయోగించాలి. ఫాస్ట్ ఫుడ్ కు దూరంగా ఉండాలి. మాస్క్ ధరించాలి. క్లోరినేషన్ చేసిన, కాచి వడబోసి చల్లార్చిన నీటినే తాగాలి.

### బాణసంచా దుకాణాల అనుమతికి
# దరఖాస్తు చేసుకోవాలి
### పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం )** ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 01 తేది సాయంత్రం లోపు ఆయా డివిజన్ పరిధిలోని ఏసీపీ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) కార్యాలయాల్లో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పాలక శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తుతో పాటు ఏఇ -5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్ , చలానా రిసీప్ట్,. ఆధార్ కార్డ్ , ఫోటో జతపరచి ఏసీపీ కార్యాలయంలో అందజేయాలి.అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# నియోజకవర్గం అభివృద్దే నా లక్ష్యం
### అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్య నారాయణ



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం):** నగరంలోని శ్రీనగర్ కాలనీ 45 డివిజన్లో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కమీషనర్ దిలీప్ కుమార్ తో కలిసి మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాలహనుమాన్ మందిరం పక్కన ఉన్న అండర్ బ్రిడ్జ్ పాడైపోయి ఉన్నందున వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్నా క్రమంలో దాన్ని ప్రస్తుతం మరమ్మత్తు చేసి శాశ్వత పరిష్కారంగా డీపీర్ తయారు చేసి కొత్త బ్రిడ్జ్ నిర్మాణం చేపడతామని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ సిబ్బంది నిత్యం డ్రైనేజీ పూడికలు తీయాలని అవసరం ఉన్న చోట డ్రైనేజీ కాలువలు పునః నిర్మాణం చేపట్టాలని కమీషనర్ కు సూచించారు. రాష్ట్రంలో నిజామాబాదు కార్పొరేషన్‌ను పారిశుధ్యంలో మొదటిస్థానంలో నిలబెట్టే దిశగా ప్రతి అధికారి, సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. నగరంలోని వీధి దీపాల కొరత పెద్ద మొత్తంలో ఉందని వీలైనంత త్వరగా వీధి ద్వీపాలు ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం అభివృద్దే తన లక్ష్యం అని నగర ప్రజలకు మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ పావని , బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ, స్థానిక నాయకులు ఆకుల శ్రీనివాస్, నరేష్, బొబ్బిలి వేణు, ఎరన్న బీజేపీ నాయకులు పవన్, ఆనంద్, కాలనివాసులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాల అభివృద్ధికి పటిష్ట చర్యలు
### మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
### ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6 వ డివిజన్‌లో సీసీ రోడ్లు, డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి





**ఖమ్మం, సెప్టెంబర్ 23(నినాదం):** ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగర కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, దీనికి అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన,దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేసుకోవాలని తద్వారా భూగర్భ జలాలు పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నగరంలో ప్రజల ప్రయాణానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్ల నిర్మాణసమయంలో తప్పనిసరిగా వాన నీటినీ ఒడిసి పట్టుకునే విధంగా సంపు, ట్యాంక్ లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ఏరియా హాస్పిటల్ సందర్శించిన రేణుక అక్షర మహిళా మండలి



**మణుగూరు, సెప్టెంబర్ 23 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో ఉన్న 100 పడకల ఏరియా హాస్పిటల్ ను రేణుక చౌదరి అక్షర మహిళా మండలి సభ్యులు మంగళవారం సందర్శించారు. 100 పడకల ఆసుపత్రిపై రోగులు అనేక ఫిర్యాదులు చేయడంతో స్పందించిన అక్షర మహిళా మండలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు వైద్యశాలలో అన్ని విభాగాల్లో పర్యటించి టాయిలెట్లు మౌలిక సదుపాయాలు లేక జనరల్ వార్డులో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు పేర్కొన్నారు. వైద్యశాల ఎక్కడ చూసినా అపరిశుభ్రంగా ఉండటం వెలుపల ప్రాంతంలో చెత్తాచెదారంతో దర్శనమిస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా వంద పడకల ఆసుపత్రిలో మణుగూరులో నిర్మించిన రోగులకు ప్రజలకు నిరోపకంగానే ఉంటుందని వారు ఆరోపించారు. వైద్యశాల అపరిశుభ్రతపై హాస్పిటల్లో సూపరిటెంట్ గాని సంబంధిత కాంట్రాక్టర్ వర్కర్స్ గాని పట్టించుకునే పరిస్థితి లేదని వారు ఆరోపించారు. దీనివలన రోగాలు నయమై పరిస్థితి ఎలాగైనా ఉన్నా, ఈ ఆస్పత్రికి రోగి వెంట వచ్చే సహాయకులు కూడా రోగులుగా మారిపోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ వైద్యశాలలో టాయిలెట్లు బాత్రూములు సెప్టిక్ ట్యాంకులు దుర్వాసనతో వెదజల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. దీనివలన ప్రజలు డెంగు మలేరియా టైఫాయిడ్ వ్యాధులతో బాధపడే పరిస్థితి ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వము కోట్ల రూపాయలు వెచ్చించి వైద్య ఆరోగ్య శాఖకు అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్న నిర్వాహకుల నిర్లక్ష్యంతో వంద పడకల ఆసుపత్రి అపరిశుభ్రంగా మారిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆసుపత్రి సిబ్బందిని వైద్యశాల సూపరిటెంట్ ని నిలదీశారు. తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు వైద్యశాల సిబ్బంది మరియు హాస్పిటల్ సూపరిటెంట్ పేర్కొన్నట్లు వాళ్ళు తెలిపారు. ఈ అపరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని హాస్పిటల్ వైద్యులకు వారు సూచించినట్లు తెలిపారు. హాస్పటల్ స్థితిగతులు అపరశుభ్రతపై కాంట్రాక్టర్ పై తక్షణ చర్యలు తీసుకోవాలని వాళ్ళ డిమాండ్ చేశారు. సమావేశంలో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూణెం సరోజ, మహిళా సీనియర్ నాయకులు ఎండి ఎండి షబానా, కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డి బోయిన రేణుక, దేరంగుల సుజాత, డాకూరి సౌజన్య, బాడిస పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్‌కు పరామర్శ



**పాలేరు, సెప్టెంబర్ 23 (నినాదం):** మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ తల్లి భద్రమ్మ,కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించారు.నాటి నుంచి నేటి వరకు ఇంటూరి శేఖర్ యోగక్షేమాలు తెలుసుకుంటూ,వారికి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పిస్తూ,నేడు మరొక్కసారి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా,తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బానబోయిన వీరన్న,జిల్లా నాయకులు,మల్లీడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ జర్పల బాలాజీ నాయక్, మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్, రాయబారపు స్వాతి-రమేష్,కొండ సత్యం,పడిశాల గోపి ఎస్సీ సెల్ గోపె రాము యూత్ ప్రెసిడెంట్ తంగేళ్ల బుచ్చిబాబు సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్ల్యా బాలకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు,దాసరి బాలకృష్ణ, వడ్ల్యా సైదులు, కొండపల్లి సతీష్,మాజి గుడి చైర్మన్ బొడ్డు నరేందర్ నాయకులు,జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు దేవి,కిరణ్ రెడ్డి బులికొండ వెంకన్న వడ్ల్యా రాజేష్, వడ్ల్యా లాలు,గూగుల్ రామారావు, ఇంటూరి,ఉమేష్, హరీష్,బానోతు రవి,నలగంటి నాగయ్య,దాసరి, వెంకన్న,ప్రసాద్,వడ్ల్యా, జగిత్యా, దోమల కోటి,ఆడెపు,వెంకటేష్, కుమార్కుట్ల,వీరభద్రం, బాలబోయిన వీరబాబు కొండ వెంకన్న,కొండం నాగయ్య పాల్గొన్నారు.

# జీఎస్టీ సవరణలతో అన్ని వర్గాలకు ఊరట
### ఎంపీ ధర్మపురి అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం) :** జిఎస్టీ సవరణలతో అన్ని వర్గాలకు ఊరట అని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా బిజెపి కార్యాలయంలో ఎంపి అరవింద్ విలేఖరులతో మాట్లాడుతూ 5 శాతం జిఎస్టీ ఉన్న వస్తువుల పన్నులను పూర్తిగా ఎత్తేశారని, 18 శాతం ఉన్న పన్నులను 5 శాతానికి తగ్గించారని పేర్కొన్నారు. జిఎస్టీ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్ కూడా ఉన్నారని కాంగ్రెస్ నాయకులు గుర్తించాలని తెలిపారు. జిఎస్టీ సవరణల ద్వారా కేంద్రం పై కూడా 2 లక్షల కోట్ల భారం పడుతోంది అయిన ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్నామన్నారు. దేశంలో ప్రజలకు జిఎస్టీ సవరణల అమలు ప్రజలకు ప్రధాని మోడీ దసరా కానుక అని అన్నారు. జిఎస్టీల సడలింపుల ద్వార బీజేపీ కి పాపులారిటీ వస్తుందనే కాంగ్రెస్ ఏడుపులు అని ఎంపి అరవింద్ ఎద్దేవా చేశారు. ఆలమట్టి ఎత్తు పెంపు పై తెలంగాణ కర్ణాటక సీఎం లు మాట్లాడుకోవాలి అని సలహ ఇచ్చారు. స్థానిక ఎన్నికల కోసం సిద్ధంగా ఉన్నాం అని తెలిపారు. అన్ని సీట్లు గెలుచుకుని క్లీన్ స్వీప్ చేస్తాం అని ఎంపి అరవింద్ జ్యోస్యం చెప్పారు. ఈ విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, జిల్లా అధ్యక్షులు కులచారీ దినేష్, జాతీయ పసుపు బోర్డు చైర్మెన్ పల్లె గంగారెడ్డి, నాయకులు స్రవంతిరెడ్డి, న్యాలం రాజు, లక్ష్మినారాయణ, దిశ కమిటిల సభ్యులు హన్మంతరావు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**జీఎస్టీ తగ్గింపు పోస్టర్ల అతికింపు**

దేశంలో ఈ నెల 23నుంచి అమలులోకి వచ్చిన జిఎస్టీ సవరణలను నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పరిశీలించారు. నగరంలోని పంచవటి మెగా మార్ట్, బజాజ్ ఎలక్ట్రానిక్స్, హెూండా షోరూంలలో జిఎస్టీ తగ్గింది.. మీ ఖర్చు కూడా తగ్గుతుంది అనే పోస్టర్‌లను అతికించారు.

# డ్రగ్స్ గంజాయి మత్తు పానియాలను నివారించాలి
### ప్రగతిశీల యువజన సంఘం డిమాండ్



**గుండాల సెప్టెంబర్ 23 (నినాదం):** ప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ మండల అధ్యక్షులు వుకే శ్రావణ్ అధ్యక్షతన గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గుండాల మండల ప్రాథమిక ప్రభుత్వ హాస్పటల్ ముందు ధర్నా చేసి హాస్పటల్ డాక్టర్ మనీష్ రెడ్డి కి పలు సమస్యల తో కూడిన వినతి పత్రం అందజేయడం జరిగింది. గంజాయి డ్రగ్స్ మత్తు పానీయాలను నివారించాలని గుండాల ఎస్సై సైదా రాఫూఫ్ కి పలు సమస్యలతో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య, మండల కార్యదర్శి కల్తి సుదర్శన్‌లు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో వర్షాల కారణంగా రోడ్లు బుర్దమయంగా మారాయి అందువలన మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ విష జ్వరాలు రావడం వలన గ్రామాలలో ప్రజలు ప్రమాదాల కు గురవుతున్నారు, కనుక శానిటేజర్ బ్లీచింగ్ పౌడర్ దోమల మందులు పిచికారి చేయాలని అదేవిధంగా గ్రామాలలో విస్తృతంగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని. గ్రామాలలో డెంగ్యూ టీబీ బారిన పడ్డ రోగులపై దృష్టి పెట్టాలని ప్రజలు ప్రమాదానికి గురికాకోకుండా కాపాడాలని. హాస్పటల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని. ప్రభుత్వ ఆస్పటల్ లో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయాలని. ప్రభుత్వాన్ని కోరారు. యువత కు ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక చెడు పదార్థాలకు అలవాటు పడుతున్నారు. విద్యార్థి భవిష్యత్తుతో ప్రభుత్వాలు. ఆడుకుంటున్నాయని కాలేజీ స్కూల్ వద్ద బెల్టు షాపుల కు పర్మిషన్లు ఇచ్చి విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం మండల నాయకులు పూనెం కృష్ణ, కొమరం సమ్మయ్య, కుంజ నరేష్, గట్టి సురేష్, వజ్జా ధర్మరాజు. మోకాళ్ళ పాపయ్య, సునావత్ శంకర్, ధరావత్ మోహన్, అరేం రమేష్, పూనెం ప్రభాకర్, కల్తి సాంబయ్య, కిరణ్, కల్తి కార్తిక్, సనప సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు





### ధర్నాకు దిగిన మిషన్ భగీరథ కార్మికులు

**పాలేరు, సెప్టెంబరు 23 (నినాదం):** తిరుమలాయపాలెం మండలం,లో మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మిషన్ భగీరథ కార్మికులు సోమవారం ధర్నాకు దిగారు.కుటుంబాలను పోషించుకోవడం కష్టమైపోగా,అద్దె,పిల్లల చదువు ఖర్చులు,వైద్య వ్యయాలు భరించలేని పరిస్థితి నెలకొన్నందున తక్షణ చర్యలు తీసుకుని జీతాలు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం మిషన్ భగీరథ వర్కర్లు ఆందోళన చేపట్టారు.ప్రతిరోజు కష్టపడి పనిచేస్తున్నా మూడు నెలలుగా జీతాలు రావడం లేదు.ఇంట్లో చిన్న చిన్న పిల్లలున్నారు, అద్దెదారుల ఒత్తిడి ఉంది, బజార్లో సరుకులు కొనే స్థితి లేదు.మేము పని చేస్తున్నామా లేక ఉచిత సేవ చేస్తున్నామా అన్న సందేహం వస్తోంది,అని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు.మిషన్ భగీరథ ప్రాజెక్ట్ ద్వారా గ్రామీణ ప్రాంతాలకు శుద్ధమైన తాగునీరు సరఫరా అవుతుందని రాష్ట్ర ప్రభుత్వం తరచూ చెప్పుకుంటున్నా,దాన్ని నడిపిస్తున్న కార్మికులు మాత్రం వేతనాల కోసం ఆందోళన చేయాల్సిన పరిస్థితి రావడం పట్ల కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. కార్మిక సంఘం నేతలు దామల్ల భరత్,పల్లి ఉపేందర్,మాట్లాడుతూ ప్రాజెక్ట్‌లో కష్టపడుతున్న వర్కర్లే జీతాలు లేక జీవనోపాధి కోసం రోడ్లపైకి రావడం దారుణం. తక్షణమే వేతనాలు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం,అని హెచ్చరించారు. ధర్నా ప్రదేశానికి చేరుకున్న కొందరు ప్రజా ప్రతినిధులు కూడా కార్మికుల సమస్యలను వినిపించారు. మిషన్ భగీరథ ప్రాజెక్ట్ రాష్ట్ర గర్వకారణం.దాన్ని నిలబెట్టేది వర్కర్లే.వారికి జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరైంది కాదు.ప్రభుత్వమే వెంటనే జోక్యం చేసుకుని బకాయిలను చెల్లించాలి” అని వారు పేర్కొన్నారు. జీతాల సమస్య పరిష్కారం అయ్యే వరకు తమ ఆందోళన కొనసాగిస్తామని కార్మికులు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది వర్కర్లు ఈ ధర్నాలో పాల్గొనగా,పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. మిషన్ భగీరథ జేఏసీ వర్కర్లు జీతాల ఇవ్వక పై అధికారులకు తెలియపరిచిన మూడు నెలలు కావస్తున్న కూడా ఇంతవరకు జీతాలు ఇవ్వలేదని,ధర్నాకు దిగిన వర్కర్లపై బెదిరింపులకు దిగుతున్నారు కేసులు పెడతామని బెదిరిస్తున్నారు మిషన్ భగీరథ వర్కర్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు దామెల్ల భరత్,పల్లి ఉపేందర్, ఎస్.కె సైదుమీరు, మల్లికార్జున్,రవి,అన్వేష్, వెంకన్న, శ్రీను, నాగేశ్వరరావు,కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో యువతలో ఉత్సాహం
### సీఐ నాగార్జున



**కల్వకుర్తి, సెప్టెంబర్ 23 (నినాదం) :** క్రీడలు యువతలో ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని సిఐ నాగార్జున అన్నారు. మంగళవారం స్వామి వివేకానంద సేవా బృందం, మై భారత్ జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు ఇంటర్ కళాశాల జయప్రకాశ్ నగర్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, జిల్లా యువజన అధికారి కోట నాయక్‌లు హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఐ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని చదువుతో పాటు క్రీడలు చాలా ముఖ్యం అని తెలిపారు. జిల్లా యువజన అధికారి కోటా నాయక్ మాట్లాడుతూ యువత క్రీడల్లో పాల్గొన్నాలని కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుందన్నారు. మై భారత్ పోర్టల్ లో యువత రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఎస్.ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ యువత మద్యం, డ్రగ్స్ కు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మాదకద్రవ్యాలను స్వీకరించే వారి పై చట్టరీత్యా కఠిన శిక్షలు ఉంటాయి అని నేరాల పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విజేతలకు బహుమతులు,ప్రశంస పత్రాలు ,అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్,కళాశాల ప్రిన్సిపల్ అంబయ్య,వైస్ ప్రిన్సిపాల్ డా.సుధాకర్ సేవా బృందం సభ్యులు హర్షిత్,కళాశాల లెక్చరర్స్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో అమలవుతున్న..
# పథకాల వివరాలు పక్కాగా అందించాలి
### దిశ సమావేశంలో ఎంపీ ధర్మపురి అర్వింద్



**నిజామాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం) :** ప్రజలకు ఉపయుక్తంగా నిలిచే అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయించేందుకు అధికారులు చొరవ చూపాలని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో మంగళవారం ఎంపీ అర్వింద్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై సమావేశంలో చర్చించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులతో జిల్లాలో అమలవుతున్న వివిధ పథకాల వివరాలను పూర్తి స్థాయి గణాంకాలతో పక్కాగా అందించాలని అధికారులకు సూచించారు. ఆయా పథకాల అమలులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత నిష్పత్తిలో నిధులు కేటాయిస్తున్నాయి, ఎన్ని పనులు గ్రౌండింగ్ జరిగాయి, వాటిలో ఎన్ని పూర్తయ్యాయి వంటి వివరాలను పేర్కొనాలని, ఎం.పీ లాడ్స్ నిధులతో చేపడుతున్న పనులకు సంబంధించిన పూర్తి వివరాలతో శాశ్వత ప్రాతిపదికన తప్పనిసరిగా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. కేంద్రం నుండి వచ్చే నిధులు ఇతర వాటికి దారి మళ్ళకుండా నిర్దేశించిన పనులకే వాటిని వెచ్చించాలని స్పష్టం చేశారు. ఆయా ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో ఎనలేని తాత్సారం జరుగుతోందని, అమృత్ పథకం కింద భూగర్భ డ్రైనేజీ, తాగునీటి పనులు ఏళ్ళ తరబడి కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఈ పథకం పనులపై దసరా సెలవుల అనంతరం తాను ప్రత్యేకంగా సమీక్ష జరుపుతానని, పూర్తి వివరాలతో సమావేశానికి రావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాక్లూర్ మండలం అడవిమామిడిపల్లి, మాధవనగర్ ఆర్.ఓ.బీ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని సూచించారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల సంస్థ తదితర శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న బ్రిడ్జిలు, కల్వర్టులు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయించాలన్నారు. నిజామాబాద్ ఆర్మూర్ మార్గంలో అటవీ భూమికి సంబంధించి చాలాకాలం నుండి పెండింగ్ లో ఉన్న వివాదాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించడం జరిగిందని, త్వరలోనే ఈ మార్గంలోని రెండు ప్రదేశాలలో రోడ్డు విస్తరణకు మార్గం సుగమం అయ్యిందని ఈ సందర్భంగా ఎం.పీ అర్వింద్ వెల్లడించారు. పీ.ఎం విశ్వకర్మ పథకం కింద అర్హులైన వారందరూ లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని, ఈ పథకం అమలులో మూడవ స్థానంలో ఉన్న నిజామాబాద్ జిల్లాను మొదటి వరుసలో నిలుపాలని సూచించారు. పీఎంశ్రీ పథకం గురించి ఎం.పీ వివరాలు కోరగా ఈ పథకం జిల్లాలో 8 పాఠశాలలకు కేంద్రం ద్వారా నిధులు మంజూరయ్యాయని, వాటిని అదనపు తరగతి గదుల నిర్మాణాలు, లైబ్రరీలు, ప్రయోగశాలలు, క్రీడా పరికరాలు, మైదానాల అభివృద్ధి కోసం వెచ్చించామని డీఈఓ అశోక్ తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీలకు వెంటవెంటనే బిల్లుల చెల్లింపులు జరగాలని, అంగన్వాడి కేంద్రాలలో నాణ్యమైన కోడిగుడ్లు, పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ చేయాలని ఎం.పీ సంబంధిత అధికారులకు సూచించారు. నాసిరకం కోడిగుడ్లు అందించిన కాంట్రాక్ట్ ఏజెన్సీలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అన్నారు. కాగా ఇటీవల ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని ఎం.పీ జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ విషయమై కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి స్పందిస్తూ గోదావరి, మంజీరా బ్యాక్ వాటర్ కారణంగా జిల్లాలోని పరివాహక గ్రామాలకు ఆనుకుని ఉన్న పంటలు నీట మునగడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే పంట నష్టం జరిగిన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, ప్రభుత్వానికి సమగ్ర వివరాలతో నివేదిక పంపామని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ నగర పాలక సంస్థకు చెందిన తిలక్ గార్డెన్ వాణిజ్య సముదాయాలలో బినామీలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, కార్పొరేషన్ కు నామమాత్రపు అద్దె సైతం సంవత్సరాల తరబడి చెల్లించడం లేదని సమావేశం దృష్టికి తెచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఎఫ్ఓ వికాస్ మీనా, ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావి,నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, దిశా కమిటీ సభ్యులు హన్మంత్ రావు, ఆశన్న, లింగం, విజయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వంగర హాస్పిటల్లో స్వస్థ నారి స్వశక్తి



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 23 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రభుత్వాసుపత్రి పరిధిలో స్వస్థ నారి స్వశక్తి కుటుంబ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు నిర్వహిస్తున్న ఈ ప్రోగ్రాంలో వంగర లో స్పెషలిస్ట్ వైద్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించ బడుతున్నాయి.ఈ కార్యక్రమంలో మహిళలు తప్పనిసరిగా పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించు కావాలని వైద్యులు సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు గ్రామాల్లో మహిళలకు బొట్టు పెట్టి,పూలు ఇచ్చి ఆహ్వానిస్తూ శిబిరానికి రప్పించారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ మనందరి లక్ష్యం

ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యం

ఏపీలో 98 శాతం ఆస్పత్రుల్లోనే ప్రసవాలు

సిజేరియన్ల నిరోధానికి తక్షణ చర్యలు

అసెంబ్లీలో వైద్యారోగ్యశాఖపై

చర్చలో సీఎం చంద్రబాబు



**అమరావతి, సెప్టెంబర్23(నినాదం):** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష అని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మంగళవారం వైద్య, ఆరోగ్య శాఖ పై చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 2026 నాటికి ఏపీలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారని వెల్లడించారు. 2047 నాటికి భారత్ జనాభా 162 కోట్లు దాటుతుందని చెప్తున్నారని సీఎం చంద్రబాబు. 2047 నాటికి చైనా జనాభా 100 కోట్లే ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యమని సూచించారు. దక్షిణాదిలో జనాభా క్రమంగా తగ్గుతోందని చెప్పుకొచ్చారు. యూపీ, బీహార్ వల్లే జనాభా బ్యాలెన్స్ అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గుతోందని తెలిపారు. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువ అని వివరించారు. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మనదగ్గర ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ఏపీలో ప్రస్తుతం 1.15 లక్షలమంది వైద్యులు ఉన్నారని వెల్లడించారు. భారతదేశంలో సగటు- జీవితకాలం 70 ఏళ్ల అని వివరించారు.మనదేశంలో ఇమ్యూనైజేషన్ 97 శాతమని చెప్పుకొచ్చారు. ఏపీలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు 42 శాతమేనని వివరించారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించామని ఉద్ఘాటించారు. త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డుల్లో 100 శాతం సాధిస్తామని చెప్పారు. గర్భిణుల్లో అనీమియా 32 శాతం ఉందని తెలిపారు. సిజేరియన్‌లో మనమే నెంబర్‌వన్.. ఇది సరికాదని చెప్పుకొచ్చారు. 90 శాతం సిజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రంలో 90 శాతం సిజేరియన్ ఆపరేషన్లు ప్రైవేటు- ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని.. తమ ప్రభుత్వం ఇలాంటి ధోరణిని ఏమాత్రం ఆమోదించట్లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గర్భిణులకు సురక్షిత ప్రసవంపై అవగాహన కల్పించాలని, యోగా నేర్పించే పరిస్థితి రావాలని.. దీనిపై ఇప్పట్నుంచే శ్రద్ధ పెట్టాలని, పిలిచి మాట్లాడాలని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు సూచించారు. ఎప్పుడైనా సరే ఆపరేషన్.. ఆపరేషనే. భగవంతుడు ఇచ్చిన సహజసిద్ధమైన శరీరాన్ని కోయడం మంచిది కాదు. సిజేరియన్‌లో అగ్రస్థానంలో ఉన్నాం.. ఇది సరికాదు. ఎందుకిది ఎలా నియంత్రించాలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరిగితే.. అందులో 42 శాతం ప్రభుత్వాస్పత్రుల్లో జరుగుతున్నాయని అన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా క్రమంగా తగ్గుతోంది. అభివృద్ధి చెందిన దేశాల్లోనూ తగ్గిపోతోంది. యూపీ, బీహార్ వల్లే భారత్‌లో జనాభా బ్యాలెన్స్ అవుతోంది. ఏపీలో పీహెచ్‌సీల సంఖ్య.. జాతీయ సగటు కంటే ఎక్కువగానే ఉంది. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మన వద్ద ఎక్కువే ఉన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.15 లక్షల మంది వైద్యులు ఉన్నారు. మన దేశంలో సగటు- జీవిత కాలం 70 ఏళ్లుగా ఉంది. ఇమ్యునైజేషన్ 97 శాతం సాధించాం. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించాం. త్వరలోనే వంద శాతం సాధిస్తాం. గర్భిణుల్లో అనీమియా 32 శాతంగా ఉందని వివరించారు.

# తల్లికి వందనంపై మండలిలో వాడీవేడి చర్చ

కొందరికే ఇస్తూ.. అబద్దాలు చెబుతున్నారు

సర్కార్ తీరుపై మండిపడ్డ విపక్షనేత బొత్స

అందరికీ ఇస్తున్నామని..

ఫీజు బకాయిలపై చర్చకు సిద్ధం

మండలిలో విపక్ష సభ్యుల ప్రశ్నలకు

లోకేష్ సమాధానం

హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు

నిరసనగా వైకాపా వాకౌట్




**అమరావతి, సెప్టెంబర్23(నినాదం):** తల్లికి వందనం పథకంపై వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి నారా లోకేష్ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మంగళవారం శాసనమండలి సమావేశాల ప్రశ్నోత్తరాల్లో భాగంగా తల్లికి వందనం లబ్ధిదారులు ఎంతమంది అంటూ శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. అమ్మఒడి రాలేదు తల్లికి వందనం వస్తోందంటూ వైసీపీ ఎమ్మెల్సీలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో అమ్మఒడి పేరిట కొందరికే పథకాన్ని పరిమితం చేశారని విమర్శించారు. తల్లికి వందనం కింద కూటమి ప్రభుత్వం ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ రూ.15వేలు ఇస్తోందని లోకేష్ వివరించారు. పారిశుధ్య కార్మికులు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ వర్కర్లకు తల్లికి వందనం వర్తించట్లేదని మండలి చైర్మన్ అడిగారు. అందరికీ వర్తించేలా జీవో మెమో ఉందా అని మంత్రిని ప్రశ్నించారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికులకు తల్లికి వందనం వర్తించేలా జీవో ఉందంటూ జీవోలోని అంశాన్ని చైర్మన్‌కు చదివి వినించారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు తమకూ వర్తింపచేయాలనే వినతి ప్రభుత్వ పరిశీలనలో ఉందని.. చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఇకపోతే ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై చర్చకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మంత్రిగా అన్ని అంశాలు చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. వైకాపా హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిందిగాక.. మాపై విమర్శలా? అని వైకాపా సభ్యులను లోకేశ్ నిలదీశారు. గత ప్రభుత్వ పాలనలో ఏ విద్యార్థికి ఎంత బకాయి పెట్టారో అందరికీ తెలుసన్నారు. సభలో తాను పరుష వ్యాఖ్యలు చేసినట్టు- బొత్స చేసిన విమర్శలు అవాస్తవమన్నారు. అలా తాను ఏం మాట్లాడానో చెప్పాలన్నారు. బొత్స సీనియర్లని గౌరవిస్తున్నా.. తప్పుడు ప్రచారం చేయొద్దని లోకేశ్ హితవు పలికారు. శాసనసభ సమావేశాలకు దూరంగా ఉన్న వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ.. శాసన మండలిలో మాత్రం ప్రభుత్వాన్ని నిలదీస్తోంది.. దీంతో, మండలిలో కూటమి వర్సెస్ వైసీపీగా మారింది పరిస్థితి.. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నాం అన్నారు.. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.. సమాజంలో మార్పు రావాలంటే నైతిక విలువలు పెంపొందాలి అన్నారు.. ప్రభుత్వం చాగంటి కోటేశ్వరరావు సలహాదారుగా పెట్టుకున్నాం.. ఆయన రాసిన పుస్తకాలు ముద్రించి విద్యార్థులకు అందిస్తున్నాం.. ఆయన ఒక్క రూపాయి జీతం, ఇతర సౌకర్యాలు ఏమీ తీసుకోకుండా పనిచేస్తున్నారని వెల్లడించారు.. ఎస్సీ, బీసీ విద్యార్థులకు విడిగా క్లాసులు పెట్టామన్న సమాచారం ఉంటే ఇవ్వండి.. చర్యలు తీసుకుంటాం అన్నారు మంత్రి లోకేష్. అయితే, సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి లోకేష్ సమాధానాలకు పొంతన లేదని విపక్షనేత బొత్స సత్యనారాయణ విమర్శించారు.. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణపై ప్రశ్న అడిగాం.. ఫీజుల నియంత్రణ కోసం కమిటీ- వేస్తున్నామా? లేదా? అని అడిగాం.. ఆర్టీఈ యాక్ట్ గురించి తీసుకున్న చర్యలేంటి అని ప్రశ్నించారు బొత్స.. అయితే, నేను అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలన్నారు. ప్రభుత్వం 50 వేల మంది పిల్లలకు ఆర్టీఈ ప్రకారం విద్యను అందించాం అని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.. శాసన మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానాన్ని మండలి చైర్మన్ తిరస్కరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల అంశంపై వైఎస్సార్‌సీపీ చర్చకు పట్టుబట్టింది. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై మంత్రి నారా లోకేష్ అబద్ధపు వ్యాఖ్యలు ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. మేం బకాయి పెట్టినట్లు- లోకేష్ చేస్తున్న వ్యాఖ్యలు అవాస్తవం అని బొత్స మండిపడ్డారు. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్‌కు మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణకు మధ్య వాగ్వాదం జరిగింది. సభలో సీనియర్, జూనియర్ అనే తేడాలు ఉండవు. ఎవరైనా సభా మర్యాదలు పాటించాలి. కొన్ని పదాలు వాడకూడదు.. కొన్ని నేర్చుకోండి. మంత్రి లోకేష్ చెప్పినట్లుగా మేం బకాయిలు పెట్టామన్నది అవాస్తవం. చర్చకు రండి మేము సిద్ధంగా ఉన్నాం. సభను తప్పుదోవ పట్టించి ప్రజలు మధ్య పెడితే కుదరదని బొత్స ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో అవుట్ సోర్సింగ్ వర్కర్లకు పథకం అమలు అయ్యింది.. వారికి ఇప్పుడు నిలిపివేశారు.. వారికి అమలు చేసే అవకాశం ఉందా? అంటూ మండలి చైర్మన్ మోషేన్ రాజు.. మంత్రి లోకేష్‌ను అడిగారు మున్సిపాలిటీల్లో పనిచేసే వర్కర్స్ జీతాలు 12 వేలు.. రూరల్ ప్రాంతంలో 10 వేల కంటే తక్కువ ఉన్నవారికి పథకం వర్తిస్తుందని మంత్రి లోకేష్ సమాధానమిచ్చారు. మున్సిపాలిటీలో 18 వేలు వేతనం ఉంది.. మీరు 12 వేలు నిబంధన పెడితే పథకం ఏ విధంగా వాళ్లకు అందుతుందంటూ మండలి చైర్మన్ ప్రశ్నించారు. దీంతో పరిశీలిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. తల్లికి వందనంపై చర్చలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేల్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం విద్యార్థుల కోసం అమ్మఒడి కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. ఈ ప్రభుత్వం దాన్ని కాపీ కొట్టి తల్లికి వందనం అని పేరు పెట్టారు. 67 లక్షల మందికి విద్యార్థులకు పథకం ఇస్తామని 54 లక్షల మందికి మాత్రమే ఇచ్చారు. మొదటి ఏడాది ఎగ్గొట్టారు.. రెండో ఏడాది అరకొరగా ఇచ్చారు. నిబంధనలు పేరుతో అనర్హులు చేయడం సిగ్గుచేటు. కరెంట్ బిల్లు 300 దాటినా పథకం కట్ చేశారని అన్నారు. ఇకపోతే శాసన మండలి నుంచి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు వాకౌట్ చేశారు. హోంమంత్రి అనిత వ్యాఖ్యలకు నిరసనగా వాకౌట్ చేశారు. హోంమంత్రి వ్యాఖ్యలపై వైఎస్సార్‌సీపీ సభ్యులు అభ్యంతరం తెలిపారు.

## జిఎస్టీతో ముందే వచ్చిన
# దసరా, దీపావళి

కాంగ్రెస్ హయాంలో

28శాతంతో దోచుకున్నారు

విజయవాడ కనకదుర్గమ్మను

దర్శించుకున్న రఘునందన్



**విజయవాడ, సెప్టెంబర్23(నినాదం):** ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2025లో దసరా, దీపావళి పండుగలను జీఎస్టీ రూపంలో ముందుగానే తీసుకువచ్చారని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఉద్ఘాటించారు. కొంతమంది తెలివి లేని వాళ్లు జీఎస్టీ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వాళ్లందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరస్వామిని బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావు మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడారు. అమ్మవారి ఆలయంలో దర్శన ఏర్పాట్లు- చాలా బాగున్నాయని వివరించారు. దసరా ఏర్పాట్లు బాగా చేసిన కలెక్టర్, ఆలయ సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఏపీ ప్రభుత్వం ఆలయ కమిటీలు ఇంకా వేసినట్లు- లేదని, త్వరలో వేస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు ఎంపీ రఘునందన్‌రావు. జీఎస్టీ రూపంలో గతంలో ప్రజలపై విపరీతమైన భారాలు వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మండిపడ్డారు. గతంలో కాఫీ మీద కూడా జీఎస్టీ 28 శాతం ఉండేదని గుర్తుచేశారు. దేశ ప్రజల కోసం పనిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి నిండు నూరేళ్లు ఆయుష్షు ఇవ్వాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. 4 స్లాబులుగా ఉండే జీఎస్టీని 2 శ్లాబులుగా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుందని ఎంపీ రఘునందన్‌రావు పేర్కొన్నారు.

# వర్షాలతో కొట్టుకుపోయిన కల్వర్టు

**కారంపూడి, సెప్టెంబర్23(నినాదం):** భారీ వర్షాల కారణంగా కారంపూడి మండలం చిన్నగార్లపాడు, చిన్న కొదమ, గుండ్ల గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. గతంలోనే ఈ రోడ్డు పాడైపోయిందని ఆర్‌అండ్‌బీ అధికారులకు చెప్పినా పట్టించుకులేదని స్థానిక గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం చూపించాలని డిమాండ్ చేస్తున్నారు.

# పోలీసుల నుంచి తప్పించుకున్న ప్రభాకర్

- 15బృందాలుగా ఏర్పడి గాలిస్తున్న పోలీసులు



**రాజమండ్రి, సెప్టెంబర్23(నినాదం):** పోలీసుల ఎస్కార్ట్ నుంచి తప్పించుకున్న కరడుగట్టిన నేరగాడు బత్తుల ప్రభాకర్ కోసం ఏపీ పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ఏపీతో పాటు- తెలంగాణలోనూ గాలింపు కొనసాగుతోంది. అతడిని పట్టు- కునేందుకు 15 బృందాలను ఏర్పాటు- చేశారు. ఈ బృందాల్లో 10 మంది సీఐలు, 15 మంది ఎస్సైలు, 40 మంది సిబ్బంది ఉన్నారు. ఈ మేరకు కొవ్వూరు డీఎస్పీ జి.దేవకుమార్ తెలిపారు. ప్రత్యేక బృందాన్ని హైదరాబాద్ కూడా పంపించినట్లు- వెల్లడించారు. త్వరలోనే ప్రభాకర్‌ను పట్టుకుంటామన్నారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరు వద్ద సోమవారం రాత్రి బత్తుల ప్రభాకర్ తప్పించుకుని పారిపోయాడు. రాజమహేంద్రవరం జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ప్రభాకర్, మరో ఇద్దరు గంజాయి నిందితులను సోమవారం ఉదయం విజయవాడలోని న్యాయస్థానానికి తీసుకెళ్లారు. విజయవాడకు చెందిన ఓ ఏఎస్సై, ఇద్దరు ఎస్కార్ట్ సిబ్బంది వారిని తిరిగి తీసుకువస్తున్న క్రమంలో గంజాయి నిందితులిద్దరికీ కలిపి సంకెళ్లు వేయగా, ప్రభాకర్ రెండు చేతులకు కలిపి సంకెళ్లు వేశారు. దారిలో దుద్దుకూరులోని రోడ్డు పక్కన హోటల్ వద్ద వాహనం ఆపారు. మూత్రం వస్తుందని ప్రభాకర్ చెప్పడంతో అతడి కుడి చేతి సంకెళ్లు తొలగించగా.. పొలాల్లోకి దూకి పారిపోయాడు. పది నిమిషాల్లో కారాగారానికి చేరుకుంటారనగా ఈ ఘటన చోటు- చేసుకోవడం గమనార్హం. చిత్తూరుకు చెందిన ప్రభాకర్ విద్యా సంస్థలు, ఆసుపత్రులే లక్ష్యంగా చోరీలు చేస్తుంటాడు. ఇతడిపై తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో 42 కేసులు ఉన్నాయి. తమిళనాడు, కేరళ, కర్ణాటకలో 44 వరకు కేసులున్నాయి. అతడు గతంలోనూ పోలీసుల కళ్లుగప్పి తప్పించుకుపోయాడు. అయినా అతడిని తరలించే క్రమంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రిజం పబ్ కాల్పుల కేసు నిందితుడు బత్తుల ప్రభాకర్ పోలీసుల చెర నుంచి తప్పించుకున్నాడు. కోర్టులో ప్రొడ్యూస్ చేసి తిరిగి రాజమండ్రి జైలుకు తరలించే క్రమంలో ఓ దాబా వద్ద కారు ఆపారు పోలీసులు. ఇదే అదునుగా భావించిన ప్రభాకర్ పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడు. ప్రభాకర్ పారిపోవడంతో షాక్‌కు గురైన పోలీసులు నిందితుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రిజం పబ్ కాల్పుల కేసులో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గతంలో బత్తుల ప్రభాకర్ దగ్గర 500కు పైగా బుల్లెట్లు- స్వాధీనం చేసుకున్నారు గచ్చిబౌలి పోలీసులు. ఈ కేసులో అరెస్ట్ అయిన బత్తుల ప్రభాకర్ ప్రస్తుతం జ్యుడిషియల్ రిమాండ్‌లో భాగంగా జైల్లో ఉన్నాడు. ఏపీలోనూ ప్రభాకర్ పై అనేక కేసులు నమోదు అయ్యాయి. ఇందులో భాగంగానే ప్రభాకర్ ను పీటీ- వారెంట్ మీద హైదరాబాద్ నుంచి తీసుకెళ్లారు ఏపీ పోలీసులు.

# ఇలాంటి ప్రభుత్వం ఉంటే ఎంత? ఊడితే ఎంత?

షర్మిల ఘాటు వ్యాఖ్యలు




**అమరావతి, సెప్టెంబర్23 (నినాదం):** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక పోస్టు పెట్టారు. "ఆడలేక మద్దెల ఓడు అన్నట్లుంది కూటమి ప్రభుత్వ పనితీరు. యూరియా సకాలంలో ఇవ్వడం చేతకాక రోగాల పేరుతో రైతులను నిందించడం సిగ్గుచేటు. రాష్ట్రంలో యూరియా కొరత తీరేదెన్నడు.. రైతుల పంట పండేదెన్నడు? యూరియా అందించలేని కూటమి ప్రభుత్వం ఉంటే ఎంత? ఊడితే ఎంత?. యూరియా కొరతపై కూటమి ప్రభుత్వం చెప్తున్నవన్నీ కుంటి సాకులు. యూరియా ఎక్కువగా వాడుతున్నారని, క్యాన్సర్‌కి కారణం అవుతున్నారని, రాష్ట్రంలో టాప్-5లో క్యాన్సర్ రోగం ఉందని, ఏడాదికి ఒకే సారి వరి సాగు చేయాలని, యూరియా వాడుకుంటే 800 రూపాయలు ఇస్తామని, అసెంబ్లీ వేదికగా రైతులకు ఉచిత సలహాలు ఇవ్వడం నిజంగా హాస్యాస్పదం. రైతు సంక్షేమమే అజెండా అని చెప్పుకొనే కూటమి ప్రభుత్వం యూరియా సరఫరాలో చేతులెత్తేసింది. ధాన్యాగారానికి అన్నపూర్ణ లాంటి రాష్ట్ర రైతులకు వ్యవసాయంపై నీతులు నేర్పడం కూటమి ప్రభుత్వ అవివేకానికి నిదర్శనం. యూరియా ఎక్కువ చల్లి రైతులు పండించే బియ్యం తినడానికి పనికిరావనడం రాష్ట్ర రైతాంగాన్ని అవమానించినట్లే. ఖరీఫ్ సీజన్‌లో 14 లక్షల హెక్టార్లలో వరి సాగువుతుంటే ఎంత యూరియా అవసరమో తెలియదా? రైతు సేవా కేంద్రాల వద్ద అన్నదాతల అగచాట్లు కనిపించడం లేదా? రాష్ట్రానికి రావలసిన యూరియా 6.65 లక్షల మెట్రిక్ టన్నుల కోటాలో ఇంకా లక్ష టన్నులు ఇవ్వకుండా కేంద్రం చోద్యం చూస్తుంటే.. మోడీని నిలదీసే దమ్ములేని మీరు రైతులదే తప్పు అన్నట్లు మాట్లాడటం నిజంగా బాధాకరం. ఉచిత సలహాలు పక్కన పెట్టి తక్షణం రాష్ట్ర రైతులకు సరిపడా యూరియా అందించండి. ఆ తర్వాత చేపట్టే సంస్కరణల మీద అవగాహన కల్పించండి" అని ట్వీట్‌లో షర్మిల పేర్కొన్నారు.

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ ) (రూల్ 8(6)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, విజయవాడ, కృష్ణ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్‌ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. తలారి శివ రామయ్య తండ్రి తలారి రాముడు, 2. తలారి లత భర్త తలారి శివ రామయ్య, ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-38, బిసి కాలనీ, మసీదుపురం గ్రా॥, మహానంది మం॥, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా-518502. రుణ ఖాతా నెం. AP/KUR/KURL/A000000673. | 26.07.2023 & రూ. 10,97,547/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 15.11.2023 / 08.01.2025 తేది నాటికి మొత్తం బకాయిలు రూ. 14,18,000/- | రూ. 13,88,016/- / బయానా (ఇఎండి) రూ. 1,38,801/- | 01-అక్టోబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 12-అక్టోబర్-2025న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 13-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: కర్నూలు జిల్లా, నంద్యాల ఎస్.ఆర్.ఓ. & ఆర్.ఓ., కర్నూలు జిల్లా, నంద్యాల డివిజన్, మహానంది మం॥, మసీద్‌పురం గ్రా॥ & గ్రామపంచాయతీ, సర్వే నెం. 254 లో 140.00 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 2-38 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: మొత్కపల్లి రాస్తా, దక్షిణం: వాల్మీకి పెద్ద తిమ్మయ్య ఖాళీ స్థలం, తూర్పు: ఎం. పెద్ద నాగి రెడ్డి ఇల్లు, పడమర: తలారి పెద్ద చిన్నన్న ఇల్లు. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDKURKURLA673, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 2 | 1. శ్రీ జె విజయ రాజు ...రుణగ్రహీత, 2. శ్రీ జె మర్రి ...సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 3-19, గోపవరం గ్రా॥, మహానంది మం॥, నంద్యాల, ఆంధ్రప్రదేశ్-518583. ఆంధ్రప్రదేశ్, ఇండియా. రుణ ఖాతా నెం. AP/KUR/KURL/A000000508. | 20.12.2023 & రూ. 10,60,805/- బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 16.04.2024 / 26.07.2025 తేది నాటికి మొత్తం బకాయిలు రూ. 12,11,935/- | రూ. 18,39,196/- / బయానా (ఇఎండి) రూ. 1,83,919/- | 01-అక్టోబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 12-అక్టోబర్-2025న సా. 5 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 13-అక్టోబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఆర్.ఓ. కర్నూలు & ఎస్.ఆర్.ఓ. నంద్యాల, కర్నూలు జిల్లా, నంద్యాల, మహానంది మం॥, గోపవరం గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 370 లో 145.2 చ॥గ॥ల విస్తీర్ణములో ఉన్న ఇంటి నెం. 3-19 యావదాస్తి. సరిహద్దులు: 1306.8 చ॥అ॥లు. తూర్పు: జయమ్మ ఇల్లు, పడమర: వి. నరసింహులు ఇల్లు, ఉత్తరం: వి. యేసేబు ఇల్లు, దక్షిణం: రాస్తా & ఖాళీ స్థలం. | | | | |
| | చెల్లింపు పద్ధతి: అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున విజవాడ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి, సి) ఖాతా నెం. HHFLTDAPKURKURLA508, డి) IFSC Code: HDFC0004989. | | | | |

**ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు:** 1. ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. 2. ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. 3. సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. 4. వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అందించిన వేలం ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. 5. బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. 6. వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై ఆన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ Support@bankeauctions.com, శ్రీ వినోద్ చౌహాన్, మొబైల్: 9813887931. ఇమెయిల్: delhi@c1india.com, 7. ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు https://www.bankeauctions.comలో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. 8. ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరుతో 12-అక్టోబర్-2025 లేదా అంతకు ముందు చెల్లించాలి. ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, **అధీకృత అధికారి, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాంతీయ కార్యాలయం: డోర్ నెం. 54-16-3/1, 3వ అంతస్తు, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్ నెం. 1, లయోలా కళాశాల గేట్ దగ్గర, విజయవాడ-520008** అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో **12-అక్టోబర్-2025న సా. 05.00 గం॥లోగా** సమర్పించాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ -లోన్ ఖాతా నెం. (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. 9. బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ ఇ ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కు** నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. 10. అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు' బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. 11. ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. 12. ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, **హిందూజ హౌసింగ్ లిమిటెడ్, శ్రీ వి. మస్తాన్ వలి (సిఆర్‌ఎం) మొబైల్ నెం. 8885602419, 9885649400, నివాసం: డోర్ నెం. 51/12-12-ఇ3, 2వ అంతస్తు, తిలక్ నగర్, రెవెన్యూ కాలనీ, విద్యుత్ భవన్ ఎదురుగా, యూనియన్ బ్యాంక్ పైన, కర్నూలు టౌన్ మరియు జిల్లా, ఆంధ్రప్రదేశ్-518002** మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. 13. విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. 14. విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. 15. విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. 16. విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 పని దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. 17. అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/ పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. 18. మొత్తం కొనుగోలు ధర/బిడ్డ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నులు/ఛార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. 19. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 20. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లలో ప్రదర్శించబడుతుంది. 21. అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. 22. బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. 23. **మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి శ్రీ వి. మస్తాన్ వలి (సిఆర్‌ఎం), మొబైల్ నెం. 8885602419, 9885649400ను సంప్రదించవలెను. 24.** ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: కర్నూలు, తేది: 24-సెప్టెంబర్-2025 — సం/- (అధీకృత అధికారి) -హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

# గత ప్రభుత్వ అక్రమ కేసుల పరిష్కారం

చర్యలు తీసుకుంటున్నామన్న హోంమంత్రి



**అమరావతి, సెప్టెంబర్23(నినాదం):** ఉద్యోగులు, ఉపాధ్యాయులు సహా అంగన్వాడీలు, ఆశావర్కర్లు తదితరులపై గత వైకాపా ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసులను త్వరగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని హోంమంత్రి అనిత అన్నారు. పోలీసు, లా డిపార్టుమెంట్‌తో సమన్వయం చేసుకుంటూ కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. సీపీఎస్ రద్దు కోరుతూ టీచర్లు ఆందోళనకు దిగితే 149 కేసులు పెట్టారని.. ఇప్పటి వరకు 80 శాతం కేసులను ఎత్తివేశామన్నారు. మిగిలినవాటినీ త్వరలో తొలగిస్తామన్నారు. 2019-24 మధ్య కాలంలో తప్పుడు క్రిమినల్ కేసుల పరిష్కారంపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల్లో జనసేన ఎమ్మెల్సీ నాగబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వం చాలా మందిపై అక్రమ కేసులు పెట్టిందని మంత్రి అన్నారు. అమరావతి రైతులు రాజధానిని కోరుకుంటే వందలాది మందిపై కేసులు పెట్టారన్నారు. గత ప్రభుత్వం తనపైనా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ- కేసులు పెడితే కడప కోర్టుకు హాజరైనట్లు తెలిపారు. చీకటి జీవోలు తెచ్చే సంస్కృతి కూటమి ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. రికార్డులు, లా ప్రకారం కేసుల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అయితే మంత్రి అనిత సమాధానంపై వైసిపి భ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు సభనుంచి వాకౌట్ చేశారు.

# మహిళా మంత్రుల డ్రెస్ కోడ్

నవరాత్రులకు అనుగుణంగా వస్త్రధారణ

ఎర్రచీరలతో దర్శనమిచ్చిన అనిత తదితరులు



**అమరావతి, సెప్టెంబర్23 (నినాదం):** అసెంబ్లీ, శాసన మండలిలో కూటమి మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు డ్రెస్ కోడ్ పాటిస్తున్నారు. దేవీ నవరాత్రులు సందర్భంగా కూటమి మహిళా నేతలు ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చారు. నవరాత్రుల సందర్భంగా రోజుకో కలర్ కోడ్ డ్రెస్‌తో అసెంబ్లీ కి రావాలని మహిళా సభ్యులు నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో గాయత్రీదేవి అలంకారం సందర్భంగా రెడ్ కలర్ కోడ్ దుస్తుల్లో కూటమి పార్టీల మహిళ సభ్యులు సభకు వచ్చారు. దయం దుర్గమ్మ గుడికి వెళ్లిన కూటమి మహిళా నేతలు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మన సంస్కృతి సంప్రదాయాలు గురించి మంచి సందేశం వెళ్లాలనే డ్రెస్ కోడ్ పాటిస్తున్నామని చెప్పారు. అందరు గాయత్రీ దేవి అలంకారానికి అనుగుణంగా రెడీ శారీస్‌తో వచ్చినట్లు- తెలిపారు. రాష్ట్రాన్ని చల్లగా చూడాలని దుర్గమ్మను వేడుకున్నామన్నారు. దుర్గా నవరాత్రులు ఎంతో వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. ఎవరికీ ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. అందరికి నవరాత్రి ఉత్సవాలు శుభాకాంక్షలు తెలిపారు మంత్రి. కాగా.. ఎర్ర దుస్తుల్లో అసెంబ్లీకి వచ్చిన మహిళా ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఆవరణలో గ్రూప్ ఫోటో, విజువల్ తీయించుకున్నారు.

# ఆస్పత్రి బకెట్‌లో నవజాత శిశువు



**ఒంగోలు, సెప్టెంబర్23(నినాదం):** ప్రకాశం జిల్లా గిద్దలూరులో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన శిశువును బకెట్‌లో పెట్టి బాలింత వెళ్లిపోయింది. ప్రసవం కోసం సోమవారం అర్ధరాత్రి గిద్దలూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి గర్భిణి వచ్చింది. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రిలోని వాష్‌రూమ్ వద్ద ఆమెకు ప్రసవం అయింది. పుట్టిన మగశిశువును అక్కడే ఉన్న ఓ బకెట్‌లో వదిలి వెళ్లిపోయింది. తర్వాత శిశువు ఏడుపు వినిపించడంతో ఆస్పత్రి సిబ్బంది అక్కడికి చేరుకుని పరిశీలించారు. శిశువును మరో ప్రైవేటు- ఆస్పత్రికి తరలించిన సిబ్బది.. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు.

## భారత్‌ను ఆర్థికంగా
# దెబ్బతీయడమే ట్రంప్ లక్ష్యం !

ఎడిటోరియల్

ట్రంప్ టారిఫ్‌లు, వీసా ఫీజులు అంతా కూడా కేవలం భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే. భారత్ ఆర్థిక మూలాలలను దెబ్బతీయడమే ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అమెరికాకు మోకరిల్లాలే తప్ప కాలర్ ఎగరేసుకుని తిరగరాదన్న ఆధిపత్య ధోరణి ట్రంప్‌లో కనిపిస్తోంది. రష్యా నుంచి చమురు దిగుమతి అన్నది ఒక సాకు మాత్రమే. భారత్ ఆర్థిక శక్తిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేక పోతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ఓట్ల కోసం భారత్‌ను,ఎన్నారైల కాళ్లావేళ్లా పడి,మోడీతో చెలిమిని నటించిన ట్రంప్ గెలిచాక గేర్ మార్చడం వెనక సొంత ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. భారత్ ఆర్థికంగా ఎదిగితే తమకు పోటీదారు అవుతుందన్న బెంగ ప్రధానంగా ఉంది. దీనికితోడు సైనికంగా స్వయం సమృద్ధిని సాధించడానికి కూడా ట్రంప్ తట్టుకోలేక పోతున్నాడు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ తరవాత ఆయనలో అసహనం పెరిగింది.భారత్ సైనిక సత్తాచాటడం స్వదేశీ ఆయుధాలతోనే పాక్ పీచమణిచింది. పాక్‌లో స్థావరం ఏర్పాటు చేసుకోవాలనుకుంటున్న అమెరికాకు ఇది గిట్టడం లేదు. పాక్‌కు తాము సరఫరా చేసిన ఆయుధాలు కూడా పనిచేయకపోవడం అవమానంగా భావిస్తోంది. ఈక్రమంలోనే పాక్ ఆర్మీ చీఫ్‌ను పిలిచి ట్రంప్ మరీ చంకన కూర్చోబెట్టుకున్నారు. పాక్‌తో వాణిజ్యం మొదలు పెట్టారు. పాక్ ఆయిల్ అమ్మకం దారుగా ఎదుగుతుందని, భారత్ కూడా కొనాల్సి వస్తుందని బెదరించారు. ఇలా చేస్తూనే 50శాతం సుంకాలను ఎకాఎకిన పెంచేశారు. అమెరికన్ వ్యవసాయ ఉత్పత్తులను కొనేలా ఒత్తిడి తెస్తున్నారు. మొత్తంగా భారత్ మార్కెట్‌ను దెబ్బతీసే కుట్ర కూడా ఇందులో దాగివుంది. ఇదే క్రమంలో వీసా పిడుగులు కురిపించారు. ఒక్కసారిగా ఉలిక్కి పడేలా చేశారు. ఓ రకంగా ఇదో బెదరింపు చర్యగా చూడాలి. 70శాతం పైగా హెచ్-1 వీసాదారులు భారతీయులు. అందుకే దీని ఫీజును అమాంతంగా లక్ష డాలర్లు చేశారు. తొలిరోజు ప్రకటన చేసే సమయంలో అక్కడి కామర్స్ మినిస్టర్ ఇది ఏడాదికోమారు ఉంటుందని, వెంటనే అమల్లోకి వస్తుందని ప్రకటించారు. దీంతో అమెరికాలో ఉన్న భారతీయ వీసాదారులు భయపడ్డారు. తరవాత ప్రెస్ సెక్రటరీ విడుదల చేసిన నోట్‌లో పూర్తి భిన్నంగా ఉంది. లక్ష డాలర్ల ఫీజు కొత్త వారికేనని, పాతవారికి, రెన్యువల్ చేసుకునే వారికి లేదని,ఇది వచ్చే యేడు నుంచి అమల్లోకి వస్తుందని వివరణ ఇచ్చారు.మొత్తంగా ఇదంతా భారత్‌ను దృష్టిలో పెట్టుకుని చేస్తున్నవే అని తేలింది. ఈ క్రమంలో భారత్ కూడా అప్రమత్తంగా ఉండాలి. దేశీయంగా మన టెక్నాలజీకి పదను పెట్టాలి. మన దగ్గరే ఉద్యోగావకాశాలు పెంచాలి. ఓ రకంగా చెప్పాలంటే ట్రంప్‌తో పాటు, పాక్ కూడా మోడీ తీసుకుంటున్న చర్యలను వ్యతిరేకి స్తున్నాయి. అందుకే పాక్ అమెరికాకు మరింత దగ్గరకావడానికి అవకాశం వచ్చింది. ఒసామాబిన్ లాడెన్ ఉగ్రచర్యలను ట్రంప్ మరచిపోయారు. పాక్‌ను దువ్వి పాలు పోస్తున్నారు. దీనికి అమెరికా మూల్యం చెల్లించుకోక తప్పదు. పాక్ కూడా అమెరికా అండతో భారత్‌పై మరింత కాలుదువ్వే అవకాశాలు ఉన్నాయి. ఉగ్రచర్యలను ప్రేరేపించవచ్చు. ఎందుకంటే మోడీ ఉన్నంత కాలం తమదేశం స్వేచ్ఛగా ఉంటుందన్న నమ్మకం కోల్పోయింది. గతంతో పోలిస్తే మోడీ పాక్ పట్ల కఠినంగానే ఉంటున్నారు. అణుబెదిరింపులను పూచికపుల్లతో తీసేసారు. ప్రతిగా ఘాటుగా సమాధానం ఇస్తున్నారు.మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంనుంచి దిగిపోవాలని పాక్ చూస్తోంది. అందుకు ఇప్పుడు పాకిస్తాన్‌తో సంబంధాలు మోడీకి ముందు, మోడీకి తర్వాత అన్నట్లుగా మారాయి. గతంలో పాకిస్తాన్ ఎన్ని ఉగ్రవాద దాడులు చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలు కానీ, అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం కానీ దౌత్య సంబంధాలను పూర్తిస్థాయిలో తగ్గించుకునే ప్రయత్నం చేయలేదు. పాకిస్తాన్ పట్ల విదేశాంగ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదు. పాకిస్తాన్‌లో పౌర ప్రభుత్వం ఉన్నా, సైనిక ప్రభుత్వం ఉన్నా దౌత్య సంబంధాలు బాగానే ఉన్నాయి. కొన్ని సార్లు బ్యాక్-ఛానెల్ దౌత్యం ద్వారా రెండు దేశాలు సంబంధాలు నెరిపాయి. 2014లో మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత, స్వయంగా అప్పటి పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఇంట్లో శుభకార్యం ఉంటే లాహోర్ వెళ్లాడు. పాక్‌కి స్నేహ హస్తం చాచారు. కానీ, యథావిధిగా పాకిస్తాన్ తన బుద్ధి చూపిస్తూ వచ్చింది. పఠాన్ కోట్, ఉరీ, పుల్వామా, పహల్గామ్ ఇలా ఉగ్రవాద దాడులకు పాల్పడుతూనే ఉంది.ఇన్నాళ్లు పాకిస్తాన్‌కు ఓ ధీమా ఉండేది. భారత్‌పై దాడి చేస్తే, పాకిస్తాన్‌ను నిందించడం, ఆ తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోరనే ధీమాతో ఉండేది. కానీ, మొదటిసారిగా ఉరీ దాడి తర్వాత, భారత సైన్యం పీఓకేలోకి వెళ్లి సర్జికల్ స్ట్రైక్స్ చేసింది. పుల్వామా దాడి తర్వాత బాలాకోట్ స్ట్రైక్స్ చేసింది. తాజాగా, పహల్గామ్ దాడి తర్వాత పాకిస్తాన్‌పై ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం ఎయిర్ బేసులతో పాటు-, పాకిస్తాన్ లోపల ఉన్న ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. ఇలా భారత్ ప్రతీకారం తీర్చు కోవడం అనేది, మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాతే జరుగుతుండటంతో పాకిస్తాన్, ప్రస్తుత ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. కొన్ని సందర్భాల్లో కాంగ్రెస్, రాహుల్ గాంధీలను పాక్ నాయకులు, ఆ దేశ సెలబ్రిటీలు ప్రశంసించడం చూస్తుంటే, అప్పటి యూపీఏ హయాంలోనే మా పరిస్థితి బాగుండేది అని భావిస్తున్నట్లు- కనిపిస్తోంది. అంతేగాకుండా మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు పాక్ పాలకు తీరును బట్టి అర్థం అవుతోంది. పాకిస్తాన్‌తో 1965, 1971, 1999 కార్గిల్ వార్ సమయాల్లో కూడా మన దేశం పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలను ఎప్పుడూ పూర్తిగా తెంచుకోలేదు. పాక్‌కి ఆధారమైన సింధూ నది ఒప్పందంను ఎప్పుడూ నిలుపుదల చేయలేదు. కానీ మోడీ వచ్చిన తర్వాత దాయాదికి క్లియర్ మెసేజ్ ఇచ్చారు.రక్తం, నీరు కలిసి ప్రవహించవని చెప్పి, సింధూ ఒప్పందాన్ని నిలిపేశారు. దీంతో ఒక్కసారిగా పాకిస్తాన్ లో హాహాకారాలు మొదల య్యాయి. ఉగ్రవాదం, చర్చలు కలిసి సాగే ప్రసక్తే లేని స్పష్టం చేశారు. ఉగ్రవాదం, వాణిజ్యం కలిసి సాగవని చెప్పారు. అలాగే మనదేశంలో కూడా మోడీ రాకతో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ లభించింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు, పాక్ కవ్వింపులను ధీటుగా ఎదుర్కొనేం దుకు ఎలాంటి అనుమతులు అక్కర లేకుండా వెంటనే నిర్ణయం తీసుకునే వెసులుబాటు సైన్యానికి కల్పించారు. గతంలో సరిహద్దుల వెంబడి పాక్ సైన్యం కాల్పులు జరపడం, మన సైనికుల్ని అపహరించి తలలు నరికిన సందర్భాలు ఉన్నాయి. కానీ మోడీ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత పాక్ యాక్షన్‌కు అంతకన్నా సీరియస్ రియాక్షన్ ఉంటుందని తన చర్యల ద్వారా స్పష్టం చేశారు. దీంతో సైన్యం కూడా పాక్‌ని ఎప్పటికప్పుడు దెబ్బ తీస్తుంది. ఇన్నాళ్లు, పాకిస్తాన్ తన అణ్వాయుధాలను చూపిస్తూ బ్లాక్‌మెయిల్ చేసేది, ఆపరేషన్ సిందూర్‌తో ఇక ఈబ్లాక్‌మెయిల్‌ని సహించేది లేదని భారత్ స్పష్టం చేసింది. పాక్ అణ్వాయుధాలు నిల్వచేస్తారనే ప్రచారం ఉన్న కిరాణా హిల్స్ సమీపంలో భారత్ దాడులు చేసి గట్టి సందేశం ఇచ్చింది. ప్రధాని మోడీ కూడా ఇక పాక్ అణ్వాయుధ బెదిరింపులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ముంబై ఉగ్రదాడుల సమయంలో భారత్ వైఖరి, కాంగ్రెస్ ప్రతిస్పందనతో పోలిస్తే మోడీ వచ్చాక కాస్త మార్పు వచ్చిందని దేశ ప్రజలే చెబుతున్నారు. అందుకే పాకిస్తాన్ ప్రజలు, అక్కడి నేతలు మోడీ ఎన్నికల్లో ఓడిపోవాలని కోరుకుంటున్నారు. మోడీ ఓడిపోవాలని పాక్ కోరుకుంటున్నట్లు పాక్ మాజీ మంత్రి ఫవాద్ చౌదరి అన్నారు. మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో, సిట్టింగ్ ఎంపీలు పదే పదే మోడీని విమర్శిస్తూ వస్తున్నారు. అమెరికా తోడు వచ్చింది కనుక ఇక తమకు తిరుగులేదని భావిస్తోంది. తాజాగా ట్రంప్ తీసుకుంటున్న చర్యలు కూడా ఓ రకంగా పాక్‌కు అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలుగానే చూడాలి.

## గాల్లో దీపాలైన మహిళల వ్యక్తిగత ఆరోగ్య భద్రత !

కుటుంబ బాధ్యతలు, వ్యక్తిగత ఆశయ సాధనలు, పిల్లల పెంపకం, కెరీర్ బాధ్యతలతో సతమతం అవుతున్న మహిళలకు తమ వ్యక్తిగత ఆరోగ్యం, ఫిట్‌నెస్, శ్రేయస్సు పట్ల ఆలోచించే సమయం చాలా తక్కువగా ఉంటుంది. మహిళల ఆరోగ్యం, శ్రేయస్సుల పట్ల అవగాహన కల్పించడానికి ప్రతి ఏట సెప్టెంబర్ చివరి బుధవారం రోజున, అనగా 24 సెప్టెంబర్ 2025 రోజున "జాతీయ మహిళా ఆరోగ్యం - ఫిట్‌నెస్ దినోత్సవం (నేషనల్ వూమెన్ హెల్త్ అండ్ ఫిట్‌నెస్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. మహిళా ఆరోగ్యం చాలా సంక్లిష్టతతో కూడి పలు సవాళ్ల మధ్య ఊగిసలాడుతూ ఉంటుంది. మహిళలకు కౌమార దశ నుంచి వృద్ధాప్యం వరకు మోనోపాజ్, గర్భం దాల్చడం, పిల్లల్ని కనడం, రుతుస్రావసమస్యలు, పిఓసిఎస్ సమస్యలు జీవితాంతం వెంటాడుతూనే ఉంటాయి.దీనికి తోడుగా ప్రతిచిన్న సమస్యను బూతద్దంలో చూస్తూ అనవసర ఆందోళన, నిరాశ, ఒత్తిడులు, పని ఆధార ఒత్తిడులు, సామాజిక కట్టుబాట్లకు లోనవుతూనే ఉంటారు.వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని మహిళలకు అనారోగ్యం, శారీరక సమస్యలు, మానసిక ఉద్రేకాలు, భావోద్వేగ సమస్యలను అదుపులో ఉంచుకోవడానికి తగు సమాధానాలను ప్రచారం చేయడం నిరంతరం కొనసాగించాలి.

మహిళా ఆరోగ్యం - ఫిట్‌నెస్ ప్రయోజనాలు:

కుటుంబ బాధ్యతలు, పని ప్రదేశ్ ఒత్తిడులు, పిల్లల పెంపకం బాధ్యతలు, వ్యక్తిగత సమస్యల పట్ల సమతుల్యత సాధించడానికి తమ ఆరోగ్యాలను సహితం పణంగా పెట్టడం జరుగుతోంది. మహిళల ఆరోగ్యం-ఫిట్‌నెస్ సాధించుట వల్ల జీవనశైలి వ్యాధుల బారిన పడకుండా ఉండడం, మానసిక శ్రేయస్సు పెరగడం, శారీరక శక్తి జననం, సరైన సమయంలో నిద్ర పోవడం, ఏకాగ్రత పెరగడం, దీర్ఘ కాలిక ఆరోగ్య ప్రయోజనాలు కలగడం, శారీరక వ్యాయామాలకు సమయం కేటాయించడం లాంటి ఉపయోగాలు కలుగుతాయి. మహిళలకు అందుబాటులో ఉన్న సమయాన్ని తగు రీతిలో ప్రాధాన్యతాక్రమంలో గడపడం,దినచర్యలో శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వడం, టెక్నాలజీ వాడుతూ తేలికగా పనిచేయడం,సుసాధ్యం అయ్యే లక్ష్యాలను నిర్ణయించు కోవడం, అవసరం అయినపుడు పనిని ఇతరులకు కేటాయించడం, విశ్రాంతికి తగు సమయం కేటాయించడం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వడం లాంటివి విధిగా జరగాలి.

మహిళా ఆరోగ్య పరిరక్షణ మార్గాలు:

మహిళలు తమ పని ఒత్తిడిలో తగు పోషకాహారాన్ని తీసుకోవడంలో విఫలం అవుతూ ఉంటారు. అందరూ తిన్న తర్వాత మింగిన దానిని తిని తమ అనారోగ్యాలను కొని తెచ్చుకుంటారు. సమతుల పోషకాహారం తీసుకోవడం, పోషకాహారలోపాలను గమనించి ఆహారఅలవాట్లు మార్చుకోవడం, ప్రతి రోజు తగు నీటిని తాగడం, బరువును అదుపులో ఉంచుకోవడం, పోషకాహారాన్ని మాత్రమే తయారు చేయడం, ప్రాసెస్డ్ ఫుడ్ వాడకాన్ని తగ్గించడం, శరీర స్వభావాన్ని బట్టి ఆహారం ఎంపిక చేసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటూ మహిళలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలి.కుటుంబ శ్రేయస్సుతో పాటు తమ ఆరోగ్యం పరిరక్షించుతుంటూ, ఇతరులకు మార్గదర్శకులుగా నిలుస్తూ, ఆదర్శ మహిళగా దూసుకుపోతూ, సామాజిక చైతన్యాన్ని కలుగజేస్తూ, వృత్తిలో పాణిస్తూ ముందుకు సాగడానికి ప్రతినబూనాలి.

-డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# మావోయిస్ట్ పార్టీలో గందరగోళం


మల్లోజుల లేఖపై పార్టీలో అసహనం
పార్టీకి సంబంధం లేదని వెల్లడి
వేణుగోపాల్‌ను ఉద్యమద్రోహిగా ప్రకటన
ఆయుధాలు సరెండర్ చేయాలని ఆదేశం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** మావోయిస్ట్ పార్టీలో గందరగోళం నెలకొంది. అగ్రేతలు ఒక్కొక్కరే నేలకు ఒరుగుతున్నారు. పటిష్ట నాయ కత్వం లేకుండా పోయింది. దీనికితోడు కోవర్ట్ ఆపరేషన్లు పార్టీ ఉనికినే దెబ్బతీస్తున్నాయి. మరోవైపు వరుస ఎన్‌కౌంటర్లు పార్టీని తుడిచి పెట్టేలా చేస్తోంది. ఆపరేషన్ కగార్‌తో నేతలను మట్టుబెడుతున్నారు. రిక్రూట్‌మెంట్ కూడా పూర్తిగా ఆగిపోయింది. ఈ క్రమంలో సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని మావోయిస్టు సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. దీంతో తేరుకున్న మావోయిస్టులు అది పార్టీ విధానం కాదని ప్రకటించింది. ఆయనను ఉద్యమద్రోహిగా ప్రకటించింది. మల్లోజులపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నా మంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేఖ విడుదల చేసిన క్రమంలో పార్టీలో గందరగోళం ఉందని అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాల రావు తమ్ముడు అవుతారు. మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతి లో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరంతరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటు- న్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోంశాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యంలో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది.ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు,జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్టు ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరు లతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు- పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకరదాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరా జుతోపాటు 28 మంది కేంద్ర కమిటీ సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల ప్రక్రియను సగంలో వదిలి వేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముం దుకు తీసుకువెళ్లాలని ఈనిర్ణయం తీసుకుం టున్న ట్టు, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు వెల్లడించారు. తమ పార్టీ ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్టు పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు మల్లోజుల వ్యవహారంతో మావోయిస్టుల్లో భేదాభిప్రాయాలు బట్టబయలు అయ్యాయి.

# ట్రంప్ చర్యలతో ఇంటాబయటా విమర్శలు

### వీసా ఫీజుల పెంపుతో అమెరికాకు నష్టమే: కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్23(నినాదం):** హెచ్1బీ వీసాల ఫీజును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న నిర్ణయం పెను సంచలనం సృష్టించడం ఒక ఎత్తయితే, దీనిపై దేశీయంగా, విదేశాల్లోనూ విమర్శలు వెల్లువెత్తున్నాయి. ట్రంప్ నిర్ణయంపై టెక్ కంపెనీలు సమాలోచనలు చేస్తున్నాయి. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయ కారణాలతోనే ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొని ఉండొచ్చన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశిథరూర్ మాట్లాడుతూ...ట్రంప్ నిర్ణయాలు దేశీయ రాజకీయాలతో ముడిపడి ఉంటాయని అభిప్రాయపడ్డారు. హెచ్1బీ వీసాల కారణంగా ఎక్కువ జీతాలు తీసుకొనే అమెరికన్ల కంటే, తక్కువ జీతాలు తీసుకొనే భారతీయుల వైపే అక్కడి కంపెనీలు మొగ్గుచూపుతున్నాయని ట్రంప్ ఆయన కార్యవర్గం భావిస్తోంది. అయితే, ఫీజు లక్ష డాలర్లకు పెంచితే తమకు కావాల్సిన, ఎక్కువ నైపుణ్యం కలిగిన వ్యక్తులు మాత్రమే అమెరికాకు వస్తారని వారు అనుకుంటున్నారు. ఈ నిర్ణయం వెనక ట్రంప్ లాజిక్ ఏంటో, ఇది నిజంగా వర్కౌట్ అవుతుందా అనేది నాకు అర్థం కావడం లేదు. దీంతో అనేక కంపెనీలు ఎక్కువ ఉద్యోగాలను అవుట్‌సోర్సింగ్‌కు ఇచ్చేస్తాయని శశిథరూర్ పేర్కొన్నారు. ఇక, భారత దిగుమతులపై ట్రంప్ పెద్ద మొత్తంలో సుంకాలు విధించడంపైనా థరూర్ మాట్లాడారు. అనేక సమస్యల పరిష్కారానికి సుంకాలు అనేవి ఒక మాయా సాధనంగా ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఈ టారిఫ్‌ల నుంచి వచ్చే బిలియన్ డాలర్లతో యూఎస్‌లో నెలకొన్న లోటును పూడ్చాలనేది ఆయన ఉద్దేశమై ఉంటుందన్నారు. అయితే, భారత్‌పై సుంకాల విధింపుతో ఆయనకు ఇక్కడ తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందన్నారు. భారత్‌ను ఉద్దేశిస్తూ తరచూ ట్వీట్లు పెట్టడం, ఆయన సలహాదారుడు నవారో అభ్యంతరకర వ్యాఖ్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అయితే ట్రంప్ విధించిన టారిఫ్‌లు భారత్‌కు కాస్త ఎదురుదెబ్బేనన్నారు. అయితే, ప్రస్తుతం వాణిజ్య ఒప్పందానికి సంబంధించి చర్చలు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. త్వరలోనే ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని తాను భావిస్తున్నట్లు- తెలిపారు. ట్రంప్ కూడా పట్టుదలకు పోయి సాధించేదేమీ ఉండదన్నారు. చివరగా దేశంలోనే ఆయన విధానాలకు గురికాక తప్పదన్నారు.

# యూరియా కోసం తప్పని యాతన

### ప్రభుత్వ ప్రకటనలపై రైతుల మండిపాటు



**విజయవాడ,సెప్టెంబర్23(నినాదం):** ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది యూరియా కొరత తీవ్రస్థాయిలో కనిపిస్తోంది. గతంలో ఎప్పుడు సహకార సంఘ కార్యాలయాలకు మహిళలతో సహా వెళ్లి యూరియా కావాలంటూ లైన్‌లో నిలబడిన పరిస్థితులు అంతంత మాత్రమే. కానీ ఈ ఏడాది వ్యవసాయ అధికారులు లెక్కల ప్రకారం... అవసరానికి మించి అమ్మకాలు చేసినట్లు చెబుతుండగా, మరోవైపు రైతులు మాత్రం యూరియా లేదంటూ ఆందోళన చేస్తున్న ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. అసెంబ్లీలో సైతంమంత్రి అచ్చన్నాయుడు యూరియా కొరతలేదన్నారు. కావాలనే గందరగోళం సృష్టిస్తున్నారని చెప్పారు.కానీ ఈ పరిస్థితి మంగళవారం పలుగ్రామాల్లో నెలకొంది. రైతులు వేలల్లో ఉండగా, యూరియా కట్టలు మాత్రం వందల్లో సరఫరా జరిగింది.ఈ విషయమై అక్కడ వైసిపి నాయకులు మాట్లాడుతూ ... అధికారులు కాకిలెక్కలు చెబుతున్నారని ఆగ్రహించారు. వాస్తవ పరిస్థితులు చూస్తే యూరియా అవసరమైన స్థాయిలో సరఫరా జరిగితే రైతులు ఎందుకు రోడెక్కుతారని ప్రశ్నిం చారు. ఇదిలా ఉంటే ఎక్కడైనా యూరియా అంటూ ఆందోళన చేస్తుంటే కేసులు నమోదు చేయాలని, ప్రభుత్వం ఆదేశిస్తుందంటూ,ఉమా ఆవేదన చెందారు. మొత్తంమీద మంగళవారం పెనుగొలనులో 25 టన్నులు, రాజవరం 5 టన్నులు, ఊటు-కూరు 16 టన్నులు యూరియా సరఫరా జరిగింది. ఈ విషయమై వ్యవసాయ అధికారి వల్లభనేని హరీష్ మాట్లాడుతూ ... గత ఏడాది కంటే ఈ ఏడాది మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఎక్కువ యూరియాను సరఫరా చేసి రైతులకు అందజేసినట్లు తెలిపారు.

### విజయవాడ ఇంద్రకీలాద్రిపై
# శరన్నవరాత్రులు

**గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ**
**భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు**


**విజయవాడ,సెప్టెంబర్23(నినాదం):** శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండోరోజున విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ వారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. సమస్త దేవతా మంత్రాలకు గాయత్రీ మంత్రంలో అనుబంధం ఉంది. అందుకే ఆయా దేవతల మూల మంత్రాలతో గాయత్రిని చేర్చి 'రుద్ర గాయత్రి', 'లక్ష్మీగాయత్రి', 'విష్ణుగాయత్రి' అని గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తర్వాతే ఆయా దేవతలకు నివేదన చేస్తారు. సకల మంత్రాలకి మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్ఠాన దేవత. ఆ తల్లి అధిష్ఠాన దేవత సూర్యభగవానుడు. కాబట్టి గాయత్రి అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సూర్యుడు అనుగ్రహంతో ఆరోగ్యం లభిస్తుందని నమ్మిక. ప్రాతఃకాలంలో గాయత్రి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రి గాను, సాయంసంధ్యలో సరస్వతి గాను ఆమె భక్తుల పూజలు అందుకుంటుంది. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతం అవుతుందనీ, గాయత్రీ మంత్ర జపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుందనీ పురాణాలు చెబుతున్నాయి.వరదాభయహస్తాలతో సకల వేద స్వరూపమైన గాయత్రీదేవిని ఆదిశంకరులు అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ దుర్గమ్మను ధ్యానిస్తే సకల మంత్ర సిద్ధి, బ్రహ్మజ్ఞానం కలుగుతాయని,పూజించినవారికి సద్బుద్ధులు కలుగుతాయని,.పాపాలు నశిస్తాయని, అజ్ఞానం తొలగిపోతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తోంది.

దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకుంటుంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కనక దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీగాయత్రీ దేవి అలంకారంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇస్తుంది. ఇంద్రకీలాద్రిపై గాయత్రి దేవిగా దర్శనం ఇస్తున్న దుర్గమ్మ దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. తెల్లవారు జామున 3 గంటల నుంచే దర్శనాలు ప్రారంభం అయ్యాయి. కాగా దసరా నవరాత్రులలో మొదటి రోజు భక్తజనం విశేషం గా తరలివచ్చారు. 60 వేల మందికి పైగా భక్తులు బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. తొలిరోజు పలు రకాల సేవల, దర్శన టికెట్ల రూపేణా రూ. 22 లక్షల 72 వేల 214 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ సిబ్బంది చెప్పారు.

# ఇంగ్లీష్‌ఛానల్‌ను ఈదిన తొలి భారతీయ మహిళ ఆరతి సాహా

## సెప్టెంబర్ 24... పద్మశ్రీ ఆరతి సాహా జయంతి

*ఆరతి గుప్తా నీ సాహా (సెప్టెంబర్ 24, 1940 - ఆగష్టు 23, 1994) ఇంగ్లీషు ఛానెల్ ను ఈదిన తొలి భారతీయ మహిళ. ఈమె జిబ్రాల్టర్ జలసంధిని ఈదిన తొలి భారతీయ మహిళగా గుర్తింపు పొందింది.ఆమె తన నాల్గవ యేట నుండే ఈత అభ్యాసం ప్రారంభించింది. ఆమె ప్రతిభను "సచిన్ నాగ్" అనే కోచ్ గుర్తించాడు. 1945 నుండి 1951 వరకు ఆమె ఆలిండియా రికార్డు (1949) తో పాటు 22 పోటీలలో పాల్గొన్నది. ఆమె ఇంగ్లీషు ఛానెల్ ఈదిన భారతీయ స్విమ్మర్ అయిన మిహిర్ సేన్ పట్ల ప్రభావితురాలైంది. సెప్టెంబర్ 29 1959 న ఇంగ్లీషు ఛానెల్ ఈది భారత దేశంలో ప్రథమ మహిళగా నిలిచింది. 1960 లో, ఆమె పద్మశ్రీ అవార్డు పొందిన మొదటి భారతీయ క్రీడాకారిణి అయింది.*





1946 -1956 మధ్య, ఆరతి అనేక ఈత పోటీలలో పాల్గొన్నది. 1945 - 1951 మధ్య ఆమె పశ్చిమ బెంగాల్‌లో 22 రాష్ట్ర స్థాయి పోటీలను గెలుచుకుంది.

1948 లో, ఆమె ముంబైలో జరిగిన జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంది. ఆమె 100 మీటర్ల ఫ్రీస్టైల్ మరియు 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో రజతం గెలుచుకుంది. 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో కాంస్యం గెలుచుకుంది. ఆమె 1949 లో అఖిల భారత రికార్డును సృష్టించింది. 1951 పశ్చిమ బెంగాల్ రాష్ట్ర పోటీల్లో, ఆమె 100 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్‌లో 1 నిమిషం 37.6 సెకన్లు పూర్తి చేసి డాలీ నజీర్ నెలకొల్పిన అఖిల భారత రికార్డును అధిగమించింది. అదే పోటీల్లో, ఆమె 100 మీటర్ల ఫ్రీస్టైల్, 200 మీటర్ల ఫ్రీస్టైల్, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్‌లో కొత్త రాష్ట్ర స్థాయి రికార్డును సాధించింది.

ఆమె 1952 సమ్మర్ ఒలింపిక్స్‌లో స్వదేశీ డాలీ నజీర్‌తో కలిసి భారత దేశానికి ప్రాతినిధ్యం వహించింది. పాల్గొన్న నలుగురు మహిళలలో ఆమె ఒకరు. భారత బృందంలోని అతి పిన్న వయస్కురాలు. ఒలింపిక్స్‌లో, ఆమె 200 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ ఈవెంట్‌లో పాల్గొంది.

ఆరతి బ్రోజెన్ దాస్ నుండి ఇంగ్లీష్ ఛానెల్‌ని దాటడానికి మొదటి ప్రేరణ పొందింది. 1958 బట్లిన్ ఇంటర్నేషనల్ క్రాస్ ఛానల్ స్విమ్మింగ్ రేస్‌లో, బ్రోజెన్ దాస్ పురుషులలో మొదటి క్రీడాకారుడు. ఇంగ్లీష్ ఛానల్‌ను దాటిన భారత ఉపఖండం నుండి మొదటి వ్యక్తిగా గుర్తింపు పొందాడు. 1959లో ఈవెంట్ కోసం బట్లిన్ ఇంటర్నేషనల్ క్రాస్ ఛానల్ స్విమ్మింగ్ రేస్ నిర్వాహకులకు ఆరతి పేరును దాసే ప్రతిపాదించాడు.

24 జూలై 1959 న, ఆమె తన మేనేజర్ డాక్టర్ అరుణ్ గుప్తాతో కలిసి ఇంగ్లాండ్ వెళ్లింది. ప్రాథమిక ప్రాక్టీస్ తరువాత, ఆమె తన చివరి ప్రాక్టీస్‌ను 13 ఆగస్టు నుండి ఇంగ్లీష్ ఛానల్‌లో ప్రారంభించింది. ఆ సమయంలో, 1959 బట్లిన్ ఇంటర్నేషనల్ క్రాస్ ఛానల్ స్విమ్మింగ్ రేస్‌లో పాల్గొన్న డాక్టర్ బిమల్ చంద్ర ఆమెకు మార్గదర్శకత్వం వహించాడు. ఆయన ఇటలీలోని నేపుల్స్‌లో జరిగిన మరో ఈత పోటీ నుండి ఇంగ్లాండ్ చేరుకున్నాడు.

23 దేశాలకు చెందిన 5 మంది మహిళలతో సహా మొత్తం 58 మంది పోటీలో పాల్గొన్నారు. ఈ రేసు 27 ఆగస్టు 1959 న స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 1 గంటకు ఫ్రాన్స్‌లోని కేప్ గ్రిస్ నెజ్ నుండి ఇంగ్లాండ్‌లోని శాండ్‌గేట్ వరకు షెడ్యూల్ చేయబడింది.

అయితే, ఆరతి సాహా యొక్క పైలట్ బోట్ సకాలంలో రాలేదు. ఆమె 40 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభించాల్సి వచ్చింది. అనుకూలమైన పరిస్థితిని కోల్పోయింది. ఉదయం 11 గంటలకు, ఆమె 40 మైళ్ల కంటే ఎక్కువ ఈదుకుంటూ ఇంగ్లాండ్ తీరానికి 5 మైళ్ల దూరంలో వచ్చింది. ఆ సమయంలో ఆమె వ్యతిరేక దిశ నుండి బలమైన ప్రవాహాన్ని ఎదుర్కొంది. ఫలితంగా, సాయంత్రం 4 గంటలకు, ఆమె మరో రెండు మైళ్లు మాత్రమే ఈత కొట్టగలదు. ఆమె ఇంకా కొనసాగించాలని నిశ్చయించు కున్నప్పటికీ, పైలట్ ఒత్తిడితో ఆమె విడిచిపెట్టాల్సి వచ్చింది.

29 సెప్టెంబర్ 1959 న, ఆమె తన రెండవ ప్రయత్నం చేసింది. ఫ్రాన్స్‌లోని కేప్ గ్రిస్ నెజ్ నుండి ప్రారంభించి, ఆమె 16 గంటల 20 నిమిషాల పాటు ఈదుతూ, కఠినమైన తరంగాలతో పోరాడి 42 మైళ్ల దూరంలో సాండ్‌గేట్, ఇంగ్లాండ్‌కు చేరుకుంది. ఇంగ్లాండ్ తీరానికి చేరుకుని, ఆమె భారత జెండాను ఎగుర వేసింది. విజయలక్ష్మి పండిట్ ఆమెను ముందుగా అభినందించారు. జవహర్ లాల్ నెహ్రూ, పలువురు ప్రముఖులు ఆమెను వ్యక్తిగతంగా అభినందించారు. సెప్టెంబర్ 30 న, ఆల్ ఇండియా రేడియో ఆరతి విజయాన్ని సాధించినట్లు ప్రకటించింది.

ఆమెకు 1960 లో పద్మశ్రీ అవార్డుతో భారత ప్రభుత్వం సత్కరించింది. ఆమె ఆగష్టు 23 1994 న మరణించింది. 1998 లో వివిధ రంగాలలో భారతీయ మహిళల కృషికి గుర్తింపుగా, ఆర్తీ గుప్తాకు కూడా పోస్టల్ స్టాంపును భారత ప్రభుత్వం విడుదల చేసింది.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494



## ప్రతిభావంతులకు చైనా ఆహ్వానం

నేటి ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ మార్పిడి ఎంతో కీలకమని చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి గువో జియాకున్ నొక్కి చెప్పారు. అంతర్జాతీయ నిపుణుల ఆవిష్కరణలకు, కెరీర్ అవకాశాలను పెంపొందించడంలో చైనా తన నిబద్ధతను చాటుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో గువో జియాకున్ మాట్లాడుతూ.. 'ప్రపంచీకరణ ప్రపంచంలో సరిహద్దుల మధ్య ప్రతిభ ప్రవాహం ప్రపంచ సాంకేతిక, ఆర్థిక పురోగతికి కీలకం. మానవాళి పురోగతి.. కెరీర్ విజయం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ రంగాలకు చెందిన ప్రతిభా వంతులు వచ్చి తమ వృత్తి నైపుణ్యాలను కొనసాగించడానికి చైనా స్వాగతిస్తుంది' అని గువో జియాకున్ అన్నారు. ఇప్పటికే యువతను ఆకర్షించడానికి చైనా కె. వీసాను ప్రవేశపెట్టింది. కాగా, ఇటీ-వల ట్రంప్ హెచ్ -1బి వీసా దరఖాస్తు వార్షిక రుసుమును లక్ష డాలర్లకు పెంచడంతో యువత ఉపాధిపై తీవ్ర ప్రభావం పడిరది. విదేశీయులు అమెరికాకు వెళ్లి ఉద్యోగం చేయాలంటేనే బెంబెలెత్తిపోయే పరిస్థితి ఏర్పడింది.

## అభివృద్ధి నిరోధక బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలి

హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ద్వారానే రాజ్యాధికారం సిద్ధిస్తుందన్న విషయం అనేక పదవులు పొందిన కేటీఆర్ కు తెలియదా? అని బండి ప్రశ్నించారు. రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణమైతే తెలంగాణ దశ, దిశ మారిపోయి, రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈనాడు మనందరం అనుభవిస్తున్న సౌకర్యాలు రోడ్లు, విద్యుత్తు, నీటి ప్రాజెక్టులు, మెట్రో నిర్మాణాలన్నీ... ఆనాడు ఎందరో ప్రజలు భూములిస్తేనే కదా? వాటి నిర్మాణాలు జరిగాయి అని గుర్తు చేశారు. ఈ వాస్తవాలను ప్రజలకు వివరించి రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణానికి భూములివ్వాలని కోరాల్సిన కేటీఆర్... స్థానిక ఎన్నికలను బహిష్కరించాలని కోరడమంటే రాజ్యాంగ విరుద్ధమేనని బండి సుధాకర్ గౌడ్ అన్నారు. హైడ్రా కూల్చివేతల వల్లగానీ, మూసీ నది ప్రక్షాళన, పునరుద్ధరణ వల్లగానీ నిర్వాసితులైన పేదలకు పక్కా ఇళ్లు కట్టి ఇవ్వడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ సర్కారు సిద్ధంగా ఉందన్నారు. ప్రజలు ప్రతిపక్షాల ఊబిలో చిక్కుకోవద్దన్నారు. రాష్ట్ర ఖజానా అంతా రాబందుల్లా దోచుకొని, సకల సంపదలూ కొల్లగొట్టిన బీఆర్ఎస్ నేతలకు నాయకుడైన కేటీఆర్ అధికారం కోల్పోయిన అక్కసుతో అబద్ధాలు వల్లెవేస్తూ గడుపుతున్నాడన్నారు. పదేళ్లు మీరే అభివృద్ధి చేశామంటున్నారు కదా... మరి, ఇండ్లు లేని లక్షల మంది పేదలు ఇంకా ఎందుకున్నారని బండి సుధాకర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పాటుకే సార్థకత లేకుండా చేసిన కేటీఆర్ ఇంకా కలల లోకంలోనే విహరించకుండా, కిందకు దిగి వాస్తవాల్లో జీవించాలని సుధాకర్ గౌడ్ సూచించారు.

## రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడిగా ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్

చిన్నతనం నుంచి క్రీడల్లో అత్యంత ఆసక్తి కనబరచిన లక్ష్మీకాంత్ రాథోడ్ క్రీడలను అభిరుచి గా ఎంచుకొని జాతీయస్థాయి ఫుట్ బాల్ ఆటగాడిగా ఎదిగారు. వ్యాయామ విద్యా ఉపాధ్యాయుడు కావాలని పట్టుదలతో 1990లో హైదరాబాద్ లోని ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో ఆయన బీపిఈడి కోర్సు లో చేరారు. అనంతరం 1992లో మాస్టర్ డిగ్రీ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ 2006 లో జి సి పిఈ లో పూర్తి చేశారు. ఓయూ నుంచి2006లో పిహెచ్ డి పట్టాలు పొందారు. తొలిసారిగా నారాయణపేట లోని ప్రయివేట్ ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా ఐదేళ్లు పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీలో 1997లో ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్ గా చేరి అంచలంచెలుగా స్పోర్ట్స్ డైరెక్టర్ గా, ప్రిన్సిపాల్ గా, ఎడ్యుకేషన్ డీన్ గా , ఇంటర్ యూనివర్సిటీ స్పోర్ట్స్ సెక్రటరీగా పదవి బాధ్యతలను చేపట్టారు. అనంతరం2018లో ప్రతిష్టాత్మకమైన నిజాం కాలేజ్ ప్రిన్సిపాల్ గా అయన పదోన్నతి పొందారు. రాథోడ్ విశిష్ట సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా నియమించింది. ఆయన 2021 నుంచి 2024 దాకా పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారు. భారతదేశంలో తొలిసారిగా ఒక ఫిజికల్ ఎడ్యుకేషన్ చెందిన ప్రొఫెసర్ పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ గా పదవి బాధ్యతలు చేపట్టడం గొప్ప విశేషం . ఇది అరుదైన గౌరవంగా క్రీడాభిమానులు పేర్కొన్నారు.

## మేమంతా గిరిజనేతరులమే

దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## వరంగల్‌లో కొత్తగా వెల్‌నెస్ సెంటర్

నరేంద్ర మోడీ నాయకత్వంలో ఈ కార్యక్రమం ప్రారంభించడం, ఉద్యోగుల సంక్షేమం, సామూహిక ఆరోగ్య పరిరక్షణపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను మళ్ళీ ప్రస్తావిస్తుంది. ఇది 'సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్' దార్శనికతకు సాక్ష్యంగా ఉంటుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వరంగల్‌లో కొత్త వెల్‌నెస్ సెంటర్ ఆమోదం పొందిన విషయాన్ని ఎక్స్ లో పోస్ట్ చేశారు కిషన్ రెడ్డి. ఈ కొత్త సౌకర్యం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనర్లు, సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తుండటం, ప్రాంతీయ ఆరోగ్య రంగానికి కీలక చొరవగా ఉంటుంది.

## గ్రూప్-1 రద్దుపై మరో అప్పీల్

టీజీపీఎస్సీ కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి బుధవారం విచారిస్తామని ధర్మాసనం స్పష్టం చేసింది. గ్రూప్-1 మెయిన్ పత్రాల పునర్ మూల్యాంకనం చేయాలంటూ గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. టీ-జీపీఎస్సీ విడుదల చేసిన ర్యాంకుల లిస్టు రద్దు చేసిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు.. ఎనిమిది నెలల్లో మెయిన్స్ పత్రాల పునర్‌మూల్యాంకనం చేయాలని టీ-జీపీఎస్సీని ఆదేశించిన విషయం తెలిసిందే. ఒకవేళ ఎనిమిది నెలల్లో ప్రక్రియ పూర్తి చేయపోతే మెయిన్స్ మళ్లీ నిర్వహించాలని ఆదేశించారు. దీనిపై గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు సీజే ధర్మాసనం విచారణకు స్వీకరించింది.

# దేశానికి ఆదివాసీలే మూలవాసులు

మొదటిపేజీ తరువాయి



ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సీఎం తెలుసుకున్నారు. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లులని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను సందర్శిస్తున్నానని తెలిపారు. ఫిబ్రవరి 6, 2023న ఈ గడ్డమీద నుంచే పాదయాత్ర మొదలుపెట్టానని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామని వివరించారు. సంప్రదాయానికి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం అన్నారు. ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు. మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని, ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

**కుంభమేళ తరహాలో నిధులు కేటాయించాలే...**

కేంద్ర ప్రభుత్వం కుంభమేళాకు వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్న నేపథ్యంలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడానికి నిధులను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ప్రాంగణం కూడా ఒక గొప్ప దేవాలయమని, ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర పోరాట ప్రతిమ రాచరిక మీద తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా అభివర్ణించే శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని పునరుద్ధరించడం కోసం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గద్దెల పునరుద్ధరణ లో భాగంగా భక్తుల విశ్వాసం నమ్మకం ఆదివాసీల ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా , జాతర ప్రాశస్త్యం అనేక శతాబ్దాలు గుర్తిండి పోయేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. వనదేవతల ప్రాంగణాన్ని పూర్తిగా గ్రానైట్ రాయితో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ చరిత్ర 13వ శతాబ్దంలో మొదలైందని మరో వెయ్యి సంవత్సరాలు జాతర వైభోగం, ఆదివాసి సాంప్రదాయాలు , గుర్తుండేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. గద్దెల విస్తరణ విషయంలో అనేక అపోహలు ఉన్న నేపథ్యంలో నిర్మాణం ఏ విధంగా జరగాలని, ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం అనేది చాలా సంతోషంగా ఉందని తల్లుల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలని అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గార్లకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య,రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బాలరాం నాయక్, డా. కడియం కావ్యతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి వరద నష్టంపై రీ సర్వే చేయాలి

### సాయం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన
### కేంద్రం ఇచ్చిన నిధులనే వాడుకుంటున్న రాష్ట్రం
### మీడియా సమావేశంలో మండిపడ్డ ఎంపి అర్వింద్

నిజామాబాద్, నినాదం:

కామారెడ్డిలో వరద నష్టం అంచనాపై రీ సర్వే చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ సూచించారు. కామారెడ్డిలో వరద నష్టానికి ఒక్క పైసా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ నిధులను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని గుర్తుచేశారు. మాధవనగర్, మామిడిపల్లి, అర్సపల్లి రైల్వే బ్రిడ్జిల కోసం బీజేపీ ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మూడు ప్రాంతాల్లో ఆందోళనలు చేయాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వరద నష్టం నిధులను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర వేషాలు వేస్తోందని ఎంపీ అర్వింద్ విమర్శించారు. మంగళవారం నిజామాబాద్‌లో అర్వింద్ మీడియాతో మాట్లాడారు. కామారెడ్డిలో వరద నష్టం ఇవ్వకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని నిలదీశారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే చిల్లర వేషాలనూ కాంగ్రెస్ కూడా వేస్తోందని ధ్వజమెత్తారు. నిజామాబాద్‌లో టీ-పీసీసీ అధ్యక్షులు, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నా పెండిరగ్ పనులకు నిధులు ఎందుకు తేవడం లేదని ప్రశ్నించారు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని.. ఆల్మట్టి పెంపుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తేల్చుకోవాలని ఎంపీ ధర్మపురి అర్వింద్ సవాల్ విసిరారు. రైతు బంధు నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్షలాది మంది రైతులకు ఏ ఒక్కసారి ఆపకుండా పీఎం కిసాన్ యోజన నిధులు జమ చేస్తున్నారని స్పష్టం చేశారు. రిటైర్‌మెంట్ డబ్బులు కూడా ఇవ్వకుండా ఉద్యోగులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు, ఉద్యోగులు నేడు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పుకొచ్చారు. దేశ వ్యాప్తంగా నరేంద్ర మోదీ పాలన వైపు చూస్తున్నారని వెల్లడిరచారు. కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని దిశానిర్దేశం చేశారు.

## నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

**కేంద్ర,రాష్ట్ర ప్రబుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు**

హైదరాబాద్ :

నెలల తరబడి రేషన్ కమిషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీష్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీష్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీష్‌రావు తీవ్రంగా ఖండిరచారు. ఆరు నెలలుగా పెండిరగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని హరీష్‌రావు బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## పిసి ఘోష్ కమిషన్ నివేదికను కొట్టేయండి

హైదరాబాద్, :



సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం అంశంపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను హైకోర్టులో ఆమె సవాల్ చేశారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని సవాల్ చేసిన ఆమె.. ఆ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ నివేదిక ఆధారంగా తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని కోరినట్లు- సమాచారం. ప్రస్తుతం ఈ పిటిషన్ రిజిస్ట్రీ పరిశీలనలో ఉండగా.. పరిశీలన పూర్తయి లిస్ట్ అయిన తర్వాత విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ వ్యవహారంలో ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల శాఖ మాజీ ముఖ్య కార్యదర్శి ఎస్కే జోషీ హైకోర్టును ఆశ్రయించగా ఆయనకు ఇటీ-వల ఊరట లభించింది. కమిషన్ నివేదిక సిఫారసుల ఆధారంగా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. మరోవైపు, ఈ నివేదికను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌లో కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను కేసీఆర్, హరీశ్‌రావుల పిటిషన్‌తోపాటు- అక్టోబరు 7కి హైకోర్టు వాయిదా వేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా స్మితా సభర్వాల్ సైతం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు.

## మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు.అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం



క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడిరచారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

## విద్యార్థి దశ నుంచే సామాజిక స్పృహ

**సెప్టెంబర్ 24 .. ఎన్ఎస్ఎస్ దినోత్సవం**

special story

విద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. కానీ భావి భారతాన్ని నిర్ణయించ వలసినది యువకులే. ప్రతి దేశ పురోభివృద్ధి లోనూ, ఉద్యమాల లోనూ విద్యార్థులు పాలు పంచు కుంటారు. ఒక్కొక్కసారి ఆవేశం ఎక్కువ కావచ్చు కానీ కల్లా కపటం ఎరగని నిర్మల, సున్నిత మనస్కులు విద్యార్థులు. వారు కూడా సంఘజీ వులే, సంఘంలో భాగస్వాములే, సంఘసేవ (Social service) వారికీ సామాజిక బాధ్యతగా ఉంది. విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘసేవ చేసే అవకాశాలను ప్రభుత్వాలు కల్పిస్తున్నాయి. విద్యను ఆర్జించే వయసులోనే యువతీ యువకులలో సేవాభావం, దేశభక్తి, సామాజిక స్పృహ ను కలిగించేందుకు 'జాతీయ సేవా పథకం' (ఎన్ఎస్ఎస్) ప్రారంభమైంది. నిరుపేదల కష్ట సుఖాలలో పాలు పంచుకుంటూ, సమాజ సేవ చేసే లక్ష్యంతో జాతిపిత మహాత్మా గాంధీ శత జయంతి సందర్భంగా 1969 సెప్టెంబర్ 24వ తేదీన ఈ పథకాన్ని దేశ వ్యాప్తంగా మొదలు పెట్టారు. అప్పటి 'విశ్వ విద్యాలయాల నిధుల సంఘం' (యూజీసీ) చైర్మన్ రాధాకృష్ణన్ జాతీయ సేవా పథకాన్ని విద్యా సంస్థలలో ప్రారంభించాలని సూచించారు. 1959 జనవరిలో జరిగిన సీఏబీఈ పాలక మండలి ఆయన సూచనకు ఆమోదం తెలిపింది. 1952లో పంచవర్ష ప్రణాళికలో ప్రతిపాదించబడి, 4వ పంచవర్ష ప్రణాళికలో ప్లానింగ్ కమిషనర్ ద్వారా 5కోట్ల రూపాయలను ఎన్ఎస్ఎస్ పథకానికి కేటాయించారు.1958లో అప్పటి ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ దేశంలోని ముఖ్య మంత్రులకు జాతీయ సేవా పథకాన్ని అమలు చేయాలంటూ లేఖలు రాశారు. ఈ పథకానికి తగిన వ్యూహ రచన చేయాలని కూడా ఆయన కేంద్ర విద్యాశాఖను ఆదేశించారు. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 37 విశ్వ విద్యాలయాలలో సుమారు 40,000 మంది వాలంటీర్లతో అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి వి.కె.ఆర్.రావు ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 1999 నాటికి ఈ పథకంలో 13,52,000 మంది వాలంటీర్లు ఉన్నారు. 176 విశ్వ విద్యాలయాల పరిధిలో లక్షలాది మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో



సేవలందిస్తున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ ఎన్ఎస్ఎస్ యూనిట్లను కళాశాల స్థాయిలో ప్రారంభించారు. లక్షలాది మంది వాలంటీర్లు సమాజ సేవలో భాగస్వాములు అవుతున్నారు. ప్రతిఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్‌లో వలంటీర్లుగా చేరతారు. మొక్కల పెంపకం, పారిశుద్ధ్యం, రక్తదాన శిబిరాలు, అక్షరాస్యత వంటి కార్యక్రమాల్లో విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు. సామాజిక కార్యక్రమాల అమలులో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఒకనాడు దేశంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.

ఒకవైపు విద్యా వ్యాసంగాన్ని కొనసాగిస్తూనే, మరోవైపు సంఘసేవకు విద్యార్థులను సమాయత్త పరచేదే జాతీయ సేవా పథకం. సామాజిక కార్యక్రమాలపై యువతకు తర్ఫీదునివ్వడమే గాక, వారి సేవలను వినియోగించు కోవడం ఎన్ఎస్ఎస్‌లో కనిపిస్తుంది. కళాశాల స్థాయిలో ఎన్ఎస్ఎస్ విభాగాలకు ప్రిన్సిపాల్ పర్యవేక్షకుడిగా, ఒక అధ్యాపకుడు ప్రోగ్రాం అధికారిగా వ్యవహరిస్తారు. సమాజ సేవ పట్ల ఆసక్తి చూపే విద్యార్థులను ఇందులో చేర్చుకుంటూ, ప్రతి వందమంది విద్యార్థులను ఒక యూనిట్‌గా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూంటారు. రెండు విద్యా సంవత్సరాలలో కనీసం 240 గంటలు సంఘ సేవలో పాల్గొనేలా కృషి జరుగుతోంది. భావితరాలకు వారసులైన విద్యార్థులు జట్లుగా పనిచేస్తూ ఐక్యతా భావాన్ని పంచు కుంటారు. సమాజంలో విద్యార్థి తన స్థానాన్ని, గమ్యాన్ని నిర్ణయించు కొనేలా చేయడం ఇందులోని ప్రధాన అంశం. విద్యార్థులు చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో సామాజిక సేవలో పాల్గొనేలా చేయడమే జాతీయ సేవా పథకం ప్రధాన ధ్యేయం. కళాశాల ప్రిన్సిపాల్ నిర్ణయించిన ప్రకారం సమీప ప్రదేశాల్లో ఆలయాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ, గ్రామీణ ప్రాంతాలలో అపరిశుభ్రతను తొలగించడం, మంచినీటి సౌకర్యాల మెరుగుదలకు శ్రమదానం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు ఎన్ఎస్ఎస్ శిబిరాలలో నిర్వహిస్తుంటారు. ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని అక్కడి వసతులను గ్రామస్తుల సహకారంతో మెరుగు పరచేందుకు విద్యార్థులు కృషి చేస్తారు.

రక్తదానం, ఉత్సవాలలో స్వచ్ఛంద సేవ, అతివృష్టి, అనావృష్టి, వరదలు, తుఫానులు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు విరాళాలు సేకరించి తగు సహాయ సహకారాలను అందించడం కూడా ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలుగా ఉన్నాయి. అక్షరాస్యతా కార్యక్రమాల అమలులో భాగస్వాములు కావడం, ఆరోగ్య సూత్రాలను బోధించడం, ఎయిడ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులపై ప్రజలను చైతన్య పరచడం వంటి కార్యక్రమాల్లోనూ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొంటారు.

ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా విశ్వ విద్యాలయాలు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తాయి. ఉద్యోగ నియామకాలు, ఇతర సందర్భాల్లో ఈ సర్టిఫికెట్లకు విలువ ఉంటుంది. ఆర్మీ, ఎయిర్ ఫోర్సు, మిలటరీ, నర్సింగ్ సర్వీసులలో, పోలీసు, టెలికాం, సమాచార వ్యవస్థ తదితర విభాగాల్లో నియామకాల సందర్భంగా ఎన్ఎస్ఎస్ సర్టిఫికెట్లు ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది. 'నా కోసం కాదు, నీ కోసమే..' అనే దీక్షా నినాదంతో- సేవలు అందించడమే ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల లక్ష్యం. యువతలో సామాజిక స్పృహను కల్పిస్తూ, వారిని సేవా భావంతో ముందుకు నడిపించడం నిరంతర కార్యక్రమంగా కొనసాగాలి. ఈ లక్ష్యంతో ఏర్పాటైన జాతీయ సేవా పథకం ఎంతోమంది విద్యార్థులను ఆకర్షిస్తోంది. ఈ పథకంలో చేరిన వారు క్రమశిక్షణ, సామాజిక చైతన్యం కలిగి జీవితంలో ముందుకు రాణించే అవకాశం ఉంది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

బుధవారం। తెలంగాణ
24 సెప్టెంబర్ 2025
ninadam.in

# వినాయక్‌నగర్ యూపీహెచ్‌సీకి సొంత భవనం

భవన నిర్మాణానికి
జీహెచ్‌ఎంసీ నుండి
కోటి 43 లక్షలు మంజూరు
డివిజన్ కార్పొరేటర్
క్యానం రాజ్యలక్ష్మి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్23,(నినాదం):** వినాయక్ నగర్ యుపీహెచ్ సీ భవన నిర్మాణానికి స్థలం కేటాయింపు జరిగిందని వినాయక్ నగర్ డివిజన్ కారొరేటర్ రాజ్యలక్ష్మి పెర్కొన్నారు. డివిజన్ పరిధి సాయి నగర్ సీపీ ఆఫీసు పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో 500 గజాల వరకు కేటాయిస్తు జిల్లా కలెక్టర్ ఆదేశాలు చేశారని ఈ ఆమె తెలియజేశారు. మంగళ వారం అధికారులతో కార్పొరేటర్ స్థలం పరిశీలన చేశారు. ఆమె మాట్లాడుతూ భవన నిర్మాణా నికి జీహెచ్ ఎంసీ 1 కోటి 43 లక్షలు రూపాయల నిధులు శాంక్షన్ చేశాని ఇప్పటి వరకు యుపీహెచ్ సీ అద్దె భవనంలో కొనసాగుతుంది. త్వరలోనే డిజైన్ ఫైనలేజ్ చేసి, టెండర్ లను పిలిచి బిల్డింగ్ నిర్మాణం చేపడతమన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ నవీన్ కుమార్, సూపర్ వైజర్ వెంకటేష్, స్థానిక నాయకులు రమేష్ బీజేపీ కార్యకర్తలు ఓం ప్రకాష్, సాయి సురేష్, సుమలత, మల్లేష్ యాదవ్, సోమనాథ్ చారి, పంజా సురేష్, పాల్గొన్నారు

# బతుకమ్మ సంబురాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన నర్ల సురేష్



**అల్వాల్, సెప్టెంబర్ 23( నినాదం) :** గత పది సంవత్సరముల నుండి సురేష్ సేవా సమితి ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు డాక్టర్ నార్ల సురేష్ ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారికి మొదటి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించడం జరిగిందని సురేష్ సేవా సమితి వ్యవస్థాపకుడు సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత డాక్టర్ నర్ల సురేష్ పేర్కొన్నారు. నర్ల సురేష్ మాట్లాడుతూ ఆడపడుచులకు ఘనంగా అత్యంత వైభవంగా నిర్వహించుకునే పెద్ద పండుగ బతుకమ్మ పండుగని ఎక్కడైతే స్త్రీలు సంతోషంగా ఆధ్యాత్మిక వేడుకలను జరుపుకుంటారొ అక్కడి ప్రాంతవా సులకు అమ్మవారి ఆశీస్సులు అమితంగా ఉంటాయని నార్ల సురేష్ తెలిపారు. ఈనెల 30 సెలెక్ట్ టాకీస్ దగ్గర నిర్వహించబోయే వేదికకు ప్రతి ఒక్కరు బతుకమ్మతో వచ్చి బహుమతులు అందుకోవాలని సురేష్ కోరారు. ప్రతి ఒక్కరికి బహుమతి ఇస్తున్నామని మరియు లక్కీ డ్రా లో గెలుపొందిన భక్తురాలికి 5551 రూపాయల చెక్కును ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి మధుసూదన్ రెడ్డి, రమేష్, అంజిరెడ్డి, ధనరాజ్, దుర్గాప్రసాద్, భాను, బాలేష్ ,బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాల యంలో కుత్బుల్లాపూర్ నియోజకవ ర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతిని ధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, తదిత రులు మేడ్చల్ జిల్లా బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ను కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. సమస్యలపై ఎమ్మెల్సీ చంబిపూర్ రాజు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం దుర్గాదేవి ఉత్సవాల భాగంగా నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు.

# ఉమా మహేశ్వర కాలనీకి ఎగువ నుంచి వర్షపు నీరు రాకుండా చర్యలు చేపట్టండి

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఉమా మహేశ్వర కాలనీలో అకాల వర్షాలతో వరద నీరు ఇళ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడు తున్న విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్సిపల్ అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి ఉమా మహేశ్వర కాలనీలో పర్యటించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అకాల వర్షాలతో ఎగువ నుంచి వస్తున్న వరదతో ఉమా మహేశ్వర కాలనీ వాసుల ఇళ్లలోకి నీరు చేరకుండా వర్షపు నీటి వరదను మళ్లించాలని, పక్కన ఉన్న కాలనీ ప్రహరీ గోడ కూలకుండా చర్యలు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శిరీష ప్రవీణ్ రావు, డప్పు కిరణ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, నాయకులు భూ లక్ష్మణ్, అనిల్, ఉమా మహేశ్వర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు 6 వేలు పెన్షన్ ఇవ్వాలి

### వికలాంగుల జాతీయ వేదిక జిల్లా నాయకులు యాదయ్య



**చేవెళ్ళ సెప్టెంబర్ 23(నినాదం):** వికలాంగుల పెన్షన్ రూ 6000 రూపాయలకు పెంచాలని, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక, జిల్లా నాయకులు కాసాల యాదయ్య, అన్నారు. మంగళవారం చేవెళ్ళ రెవెన్యూ డివిజన్ అధికారి ఏవో రాజశేఖర్ జిల్లా నాయకులు కసాల యాదయ్య మేమోరండం అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వికలాంగుల పెన్షన్ 4016 నుండి 6000లకు, వృద్ధులు, వితంతువులతో పాటు మిగతా చేయూత పెన్షన్స్ 2016 నుండి 4000 లకు పెంచుతామని హామీ ఇచ్చారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 21 నెలలు అవుతుందని అన్నారు. కానీ పెన్షన్ పెంపు కోసం ఎలాంటి చర్యలు తీసుకువడం లేదని పెన్షన్ పెంచకుండానే ప్రస్తుతం ఇస్తున్నా పెన్షన్స్ లలో 1.92 లక్షల మంది పెన్షన్స్ 21 నెలల కాలంలో రద్దు చేశారన్నారు. 2023 డిసెంబర్ నెలలో ప్రజాపాలన పేరుతో కొత్త పెన్షన్స్ కోసం ప్రభుత్వం లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తే 24.85 లక్షల మంది దరఖాస్తులు చేసుకున్నారు. 21 నెలల నుండి కొత్త పెన్షన్స్ కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్న ప్రభుత్వం స్పందించడం లేదు. పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్స్ మంజూరు కోసం 21 నెలల నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. 2025-26 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ప్రభుత్వం చేయూత పెన్షన్స్ కోసం అవసరమైన నిధులు కేటాయించలేదు. పెన్షన్ పెంపు, కొత్త పెన్షన్స్ మంజూరు చేయాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు బోడ శ్రీనివాస్ మోయినబాద్ మండల నాయకులు కుమార్ రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ నగర్ వైకుంఠధామాన్ని తీర్చిదిద్దుతాం

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 128 - చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని "వైకుంఠ ధామాన్ని" బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో వైకుంఠ ధామాలను అభివృద్ధి పరిచామని, ఇందులో భాగంగానే ఇప్పటికే భగత్ సింగ్ నగర్ వైకుంఠ ధామంలో అనేక మౌళిక వసతుల కల్పించి అభివృద్ధి పరిచామన్నారు. రానున్న రోజుల్లో స్మశాన వాటికలో పెరిగిపోయిన చెట్ల పొదలను తొలగింపుతో పాటు నీటి సౌకర్యం, స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పన, స్నానాల గదుల నిర్మాణం, కాపలాదారుడి ఏర్పాటు, దహన వాటిక, స్టోర్ రూమ్, వాచ్ మెన్ రూమ్, వాహనాల పార్కింగ్, గ్యాలరీ వంటి వసతులతో పాటు అన్నీ రకాల వసతులను ఏర్పాటుచేసిన చివరి మజిలీని గౌరవప్రదంగా నిర్వహించేలా అభివృద్ధి పరచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ కిష్టప్ప, డీఈ విశాలాక్షి, ఏఈలు అశోక్ కుమార్, నాగరాజు, కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, సీనియర్ నాయకులు దేగ కృష్ణమూర్తి, సదానంద్, చింతల్, చంద్రా నగర్, భగత్ సింగ్ నగర్, దుర్గయ్య నగర్, రంగా నగర్, స్టార్ లైట్ అపార్ట్మెంట్, స్ఫూర్తి నగర్, ఆదర్శ్ నగర్, వైఎంఎస్ కాలనీ, సాయి కాలనీ, శివా నగర్ కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన

# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**నాచారం, సెప్టెంబర్ 23 ( నినాదం ) :** మల్లాపూర్ డివి జన్ పరిధిలోని నెహ్రూనగర్ కాలనీ బ్లాక్ 3 లో 8.5 లక్షల రూపాయ లతో, బ్లాక్ 2 లో 9.5 లక్షల రూపాయ లతో, అశోక్ నగర్ కాలనీ లో 16 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం సతీష్, స్థానిక నాయకులు, బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, సెప్టెంబర్ 23 (నినాదం) :** ముంపు ప్రాంతాలకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి వేంకటాపురం డివిజన్లోని లోత ట్టు ముంపు ప్రాంత కమలాలయ కాలనీ,ఆర్టీసీ కాలనీ బోరహ కమ్యూనిటీ ప్రాంతాల్లో నెలకొన్న దీర్ఘకాలిక డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీఈవో మధుకర్ నాయక్ ను మరియు సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ ను మర్యాదపూర్వకంగా కలిసి, మల్కాజ్గిరి నియోజకవర్గం జలమండలి ఉన్నతాధికారులు మరియు కాంటోన్మెంట్ ఇంజినీరింగ్ అధికారులతో కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేసి, సమగ్రంగా చర్చించి . డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీ కాలనీ బోరహ కమ్యూనిటీ ప్రాంతంలోని ఎమ్మెస్ గ్రామర్ స్కూల్ సమీపంలో ఉన్న డ్రైనేజీ సమస్యను కూడా అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే గారు విజ్ఞప్తి చేశారు. ఎస్ సి బి సీఈవో మధుకర్ నాయక్ సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మదా మల్లికార్జున్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికా రులను తగిన ప్రతిపాదనలు తయారుచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ సీఈవో ఆశిక్ హుస్సేన్, కాంటోన్మెంట్ చీఫ్ ఇంజనీర్ ఉమా శంకర్, అసిస్టెంట్ ఇంజనీర్ రాజేశ్వర్, అడిషనల్ కాంటోన్మెంట్ ప్లానర్ దినేష్, మల్కాజ్గిరి జలమండలి జనరల్ మేనేజర్ సునీల్, డీజీఎం సాంబయ్య, మేనేజర్ రమేష్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, అరుణ్ కాలనీవాసులు పేటఅశోక్, వినోద్, రాజ్ కుమార్, సుర్జీత్ సింగ్,హకీమ్, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.



# బైరుని చెరువుకు వరద ముప్పు..

### ప్రజల రక్షణకు చర్యలు

### కొలన్ రాజశేఖర్ రెడ్డి అధికారులతో సమీక్ష



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి బైరుని చెరువులోకి వరద నీరు భారీగా చేరింది. చెరువు పరిసర ప్రాంత ప్రజలకు వరద ముప్పు తలెత్తడంతో, వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి సంబంధిత అధికా రులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు రక్షించడమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి, స్థానిక నాయకుల సహకారంతో చెరువు పరిసర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని ఆయన వివరించారు.

# ప్రభుత్వ చీఫ్ విప్‌పై అభిమానం చాటిన అభిమానులు

**వికారాబాద్, సెప్టెంబర్ 23(నినాదం) :** ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం తాండూర్ పట్టణం లోని జిల్లా ఆస్పత్రిలో యువ నాయకులు బిర్కెట్ రఘు ఆధ్వర్యంలో తాండూర్ పట్టణానికి చెందిన 26 మంది యువకులు రక్తదానం చేసి పట్నం మహేందర్ రెడ్డి గారి పైన ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో ఉన్న పేషంట్స్ కు అల్పాహారం అందించి పండ్లు పంపిణీ చేశారు. ఆయా మండలాలకు చెందిన నాయకులు, అభిమానులు కూడా మహేందర్ రెడ్డిని కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర టీపీపీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్స్ గడ్డలి పరిమళ రవీందర్, అబ్దుల్ ఖవి,యువ నాయకులు బిర్కట్ రఘు, భగవాన్,పునీత్ కుమార్, శివానంద్ మడపతి, సంకేత్,సిద్ధు పంతులు ఆనంద్ గౌడ్, మణికంఠ శ్రీనివాస్, కాంతు,రజక క్రిష్ణ, నర్సింహా, మెట్లి వెంకట్, యువకులు అభిమానులు మేడిపల్లి వెంకటయ్య, సామ వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, బాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



### రంగారెడ్డి నగర్ డివిజన్ సమస్యలపై అధికారులతో

# కలిసి పర్యటించిన కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 23 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం 127 రంగా రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో జి హెచ్ ఎమ్ సి, గాంధీ నగర్ ఐలా, హైడ్రా అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా గిరినగర్లో శిథిలమైన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ మార్చాలని అధికారులకు సూచించారు, వర్షపు నీరు నిల్వకుండా బాక్స్ డ్రైన్ ఏర్పాటు చేయడం కొరకు స్థలం పరిశీలించారు. పాడైన సీసీ రోడ్ల పనులు త్వరలోనే మొదలుపెట్టి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గాంధీ నగర్ నుండి ఆస్బెస్టాస్ కమాన్ వెళ్లే ప్రధాన రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తుండగా, పెండింగులో ఉన్న పైప్లైన్ పనులను త్వరలోనే పూర్తి చేసి నీరు నిల్వకుండా చేయాలని అధికారులకు వివరించారు. వెంకట్ రామ్ రెడ్డి నగర్లోని నాలా నుండి నీరు బయటికి ప్రవహిస్తున్న సమస్యను తెలుసుకుని, నాలాలో పేరుకుపోయిన మట్టి, పూడికను తీసి నాలలోని వరద నీరు రోడ్డు మీదకు రాకుండా చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో కుత్బుల్లాపూర్ డిప్యూటీ కమిషనర్ నర్సింహ, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, వాటర్ వర్క్స్ డీజీఎమ్, మేనేజర్, హైడ్రా అధికారులు, గాంధీ నగర్ ఐల చైర్మన్ స్వామి గౌడ్, మేనేజర్ బాషా, స్థానిక సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కమిటీ సబ్యులు, కాలనీల ప్రజలు, డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సెలవుల్లో విద్యాసంస్థలు నడవకుండా చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ నాయకుడు చందు



**చేవెళ్ళ సెప్టెంబర్ 23 (నినాదం):** దసరా సెల వుల్లో విద్యాసంస్థలు నడవ కుండా చర్యలు తీసుకో వాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివి జన్ సభ్యుడు మాల చందు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభు త్వం సెలవులు ప్రకటించి నా, కొన్ని కార్పొరేట్, ప్రైవే ట్ విద్యాసంస్థలు పట్టిం చుకో వడం లేదని ఆయన విమర్శించారు. విద్యాశాఖ అధికా రులు చర్యలు తీసుకోకుండా మౌనం పాటిస్తున్నా రని ఆరోపించారు. దసరా సెలవుల్లో విద్యాసం స్థలు నడిపితే వాటి ముందు ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ హెచ్చరించింది.

# దరఖాస్తుల ఆహ్వానం

**సిద్దిపేట నినాదం:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రాల్లో కాంట్రాక్టు కం కౌన్సిలింగ్ తరగ తులు బోధించుటకు కౌన్సిలర్స్ నియామకానికి దరఖాస్తుల సిద్దిపేట రిజినల్ స్టడీ సెంటర్ కోర్డినేటర్ డా. ఎం. శ్రద్ధానందం ఆహ్వానిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. బోధన అనుభవం పిహెచ్ డి, నెట్, సెట్ పీజీ సంబంధిత సబ్జెక్టులలో 55 శాతం మార్కులు కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడునని పేర్కొన్నారు. నిర్దేశిత అర్హతలు కలిగిన అకాడమిక్ కౌన్సిలర్స్ విశ్వవిద్యాలయ వెబ్సైట్ www.braouonline.in లో అక్టోబర్ 10వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం విశ్వవిద్యాలయ పోర్టల్ ను, మీ సంబంధిత అధ్యయన కేంద్రాల్లో సంప్రదించాలన్నారు.

# ఉపాధ్యాయులే సమ సమాజానికి మార్గ నిర్దేశకులు

### జేఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

**జవహర్ నగర్, సెప్టెంబర్ 23 (నినాదం):** ఉపాధ్యాయులే సమ సమాజానికి మార్గ నిర్దేశకులని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని ఆ పవిత్రతను కాపాడవలసిన ధర్మం నేటి ఉపాధ్యాయులకు ఉన్నదని జవహర్ నగరం మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గీతాంజలి హై స్కూల్ లో ప్రైవేట్ టీచర్స్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి అనేది సమాజంలో ఎంతో ఉన్నతమైనదని ఉపాధ్యాయుడు లేనిదే ఏ రంగం కూడా నడవలేదని అలాంటి ఉపాధ్యాయ వృత్తి సమ సమాజ నిర్మాణానికి పట్టు కొమ్మ అని తెలిపారు. ఈ సమాజం ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వవల సిన అవసరమున్నదని తెలిపారు. అనంతరం జవహర్ నగర్ జెడ్పి హెచ్ఎస్ హెడ్మాస్టర్ మహమ్మద్ అజముద్దీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం మంది పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో చదువుతు న్నారని ప్రైవేట్ ఉపాధ్యాయుల పాత్ర తెలంగాణ రాష్ట్రంలో ఎంతగానో ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమానికి టి పిటిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్య క్షులు ఏ. విజయకుమార్, విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు రమేష్ ,గీతా ంజలి హై స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, కరస్పాండెంట్ కృష్ణ, టిపిటి ఎల్ఎఫ్ కాప్రా మండల నాయకులు ప్రవీణ్, ఉపేందర్ ,మురళి, భవాని, లిటిల్ రోజ్ హై స్కూల్ సిబ్బంది, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# రైతుల భూములు లాక్కోవడం దారుణం

### బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్



**చేవెళ్ళ సెప్టెంబర్ 23(నినాదం):** పెత్తందారుల కోసం రైతుల భూములను లాక్కోవడం దారుణం అని బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ మండిప డ్డారు. చేవెళ్ల మండలం హస్తేపూర్ గ్రామంలో 400 ఎక రాల సాగుభూమిని ప్రభుత్వం లాక్కోవడాన్ని వ్యతిరేకిస్తూ రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్ పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ వ్యవసాయం పైన ఆధా రపడి జీవనం కొనసాగిస్తున్న రైతుల నుంచి భూమి లాక్కుని పెత్తందారులకు అప్పగింపడం దారుణమైన చర్య అన్నారు. గ్రామంలో 99% పైగా వ్యవసాయ అది రిత కుటుంబాలే ఉన్నాయని పేదవర్గాల ప్రజలు వ్యవసా యం చేసుకుంటూ జీవనం కొనసాగించుకోవడానికి, ప్రభుత్వమే ఇచ్చిందని,ఇప్పుడు ప్రభుత్వమే వాటిని లాక్కుంటే ఆ ప్రజలు ఎలా బతుకుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ చేసి, ప్రజలకు ఇష్టం ఉంటేనే భూమిని తీసుకొని, వారికి వేరే చోట ప్రభుత్వం భూములు ఇవ్వాలని, అన్నారు. పోచట్ట ప్రకారం, రైతుల ఇష్టపూర్వకంగానే భూమిని, భూమికి బదులు భూమి ఇవ్వాలి గాని వేరే విధంగా మభ్యపెట్టి, బెదిరింపులకు పాల్పడితే ఊరుకునేది లేదని, స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్య భూ సేకరణను విరమించుకోవాలని, లేదం టే లాగచర్ల తరహా ఉద్యమం లాగ ఉద్యమిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భూములు కోల్పోతున్న రైతులు తదితరులు పాల్గొన్నారు.

### ముంపు ప్రాంతాల్లో జోనల్ కమిషనర్‌తో

# కలిసి పర్యటించిన కార్పొరేటర్



**నాచారం, సెప్టెంబర్ 23 ( నినాదం ) :** చర్లపల్లి డివిజన్‌లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సాయి నగర్ కాలనీ, కృష్ణారెడ్డి నగర్, కుషాయిగూడ ప్రధాన రహదారి జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ తో కలిసి కుషాయిగూడ ప్రధాన రహదారిని సందర్శించిన జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. కార్పొరేటర్ అధికారులతో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నప్పటికీ సమస్య పూర్తిగా తగ్గకపోవడంతో, శాశ్వత పరిష్కారంగా టిఐ ఎఫ్ఆర్ నుండి సాయి నగర్ కాలనీ వరకు కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైన్ ఏర్పాటు చేస్తే ఇక్కడ ఉన్న కాలనీలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ప్రజలకు కొన్ని రోజులు ఇబ్బందులు ఉంటాయని పనులు పూర్తి అయ్యేవరకు సహకరించాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ నాయక్, ఈఈ నాగేందర్, డీసీపీ కృష్ణ మోహన్, డిఈ బాలకృష్ణ, ఏఈ అభిషేక్ కాలనీ వాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్.. నా పుట్టినిల్లు : ఈటెల

**నిరుపేదలకు అండగా బాల వికాస సేవలు**

**ఘనంగా అనాధ పిల్లల పుట్టినరోజు వేడుకలు...**

**ఈటల రాకతో జనసంద్రంగా మారిన మార్కెట్**





**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నినాదం):**హుజురాబాద్ నియోజక వర్గం తనకు పుట్టినిల్లుతో సమానమని ఇక్కడికి వస్తే ప్రజల అభిమానము ఆదరణ కుటుంబ సభ్యుల వలే ఉంటుందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనాధ పిల్లల పుట్టినరోజు వేడుకల్లో ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణానికి వచ్చిన ఈటల రాజేందర్ కు కార్యకర్తలు మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలకగా జనసంద్రంగా వ్యవసాయ మార్కెట్ మారింది. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ పేదవారికి అండగా ఉండాలని బాల వికాస చేస్తున్న కృషి అభినందనీయమని వెల్లడించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రారంభమైందని ఈ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సాంప్రదాయాలలో ఎక్కువగా పూజించేది అమ్మవారు నేనని అన్ని పండుగల్లో కొలిచేది మహిళలేనని పేర్కొన్నారు. స్త్రీలు పట్టించుకున్న ఇల్లు గొప్పగా ఉంటుందని, స్త్రీ గొప్పతనం వెలకట్టలేదని వారికి తొక్కుడు బండకు ఉన్నంత ఓపిక ఉంటుందని పేర్కొన్నారు. ధర్మం న్యాయం శాశ్వతంగా ఉంటుందని మంచి చెడును తర్కించే సత్తా ప్రజలకు ఉందని నమ్మే వ్యక్తిని నేను అని, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే అన్నారు. హైడ్రా ఇల్లు కూలగొడితే వారి బాధకు కార్చిన కన్నీళ్ళకు పరిష్కారం చూపాలని హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో కొట్లాడుతున్నానని అన్నారు. నిరుపేదల కోసం బాలవికాస సంస్థ ఎలా పనిచేస్తుందో భూమి మీద బ్రతికి ఉన్నంతకాలం పేదల కోసమే పని చేస్తానని వారి అభ్యున్నతికి పాటుపడతానని వెల్లడించారు. భవిష్యత్తు కాలంలో హుజురాబాద్ ప్రజలు తనను ఆదరించి అక్కున చేర్చుకోవాలని ఈటల రాజేందర్ ఎక్కడ ఉన్న తన ధ్యాస మాత్రం హుజరాబాద్ ప్రజల పైనే ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెన్ ఫ్యాక్ట్ సాఫ్ట్వేర్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ బాల వికాస స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు బాలమ్మ రాష్ట్ర కోఆర్డినేటర్ లత ప్రోగ్రాం ఆఫీసర్ మంజుల జ్యోతి అమూల్య కెనడా డోనర్స్ మౌనిక బెర్రీనార్డ్ సోఫా శోభ జమ్మికుంట బ్రాంచ్ మేనేజర్ పబ్బు సులోచన జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ జమ్మికుంట మాజీ సర్పంచ్ ఎర్రం రాజు సురేందర్ రాజు మాడ గౌతమ్ రెడ్డి ఇల్లంతకుంట మాజీ సర్పంచ్ కంకణాల సురేందర్ రెడ్డి బిజెపి మహిళా నేత రమారెడ్డి బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్ పల్లపు రవి దళిత నాయకుడు రాచపల్లి వెంకటేష్ జీడి రాజు మౌటమ్ వెంకటేష్ ఇటికాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**హనుమాన్ దేవస్థానానికి 20 లక్షల మంజూరు**

**ఆలయ అభివృద్ధికి ప్రణవ్ సహకారం మరువలేనిది**

**ఆలయ కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్**



**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నినాదం):**గత కొన్ని సంవత్స రాలుగా అభివృద్ధికి నోచుకోని దేవాల యాలకు కాంగ్రెస్ ప్రభుత్వం,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో అభివృద్ధి ప్రథం లో ముందుకు వెళ్తున్నాయని హుజురాబాద్ హనుమాన్ టెంపుల్ చైర్మెన్ కొలిపాక శంకర్ అన్నారు.మంగళవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి,కమిటీ హాల్ కు 20 లక్షల ఎస్డిఫ్ నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు చేపించడానికి కృషి చేసిన ప్రణవ్ కు,జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.హుజూరాబాద్ నడిబొడ్డున ఉన్న హనుమాన్ దేవస్థానాన్నీ ఏళ్లుగా పాలించిన పాలకులు పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం రోజున ఇచ్చిన మాట ప్రకారం ప్రణవ్ నిధులు కేటాయించారని,హిందుత్వం అని చెప్పే ఈ ప్రాంత ఎంపీ ఆలయాలకు ఏం నిధులు కేటాయించారో తెలపాలని కోరారు.ప్రజా ప్రభుత్వంలో గుళ్లు,బడులు అభివృద్ధి జరుగుతున్నాయని ఇది శుభపరిణామమని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రణవ్ బాబు చిత్రపటానికి పాలాభిషకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో,కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐలమ్మ జయంతిని విజయవంతం చేయాలి

**రజక సంఘం నాయకులు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం)** : వీరనారి, పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ జయంతిని ఈనెల 26న రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రజక సంఘం నాయకులు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హుజూరాబాద్ పట్టణంలోని హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రి ముందు గల ఐలమ్మ చౌరస్తా వద్ద జయంతి వేడుకలనుఈనెల 26న నిర్వహిస్తున్నామన్నారు. ఈ జయంతిని విద్యావేత్తలు, ప్రజాసంఘాలు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, యువకులు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలీపాక సారయ్య, రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ, రజక సంఘం రాష్ట్ర నాయకులు కొల్లిపాక శంకర్, హుజూరాబాద్ రజక సంఘం మండలాధ్యక్షుడు సుంకరి రాజమౌళి, కొలిపాక శ్రీనివాస్, గోపు సారయ్య తోపాటు పాల్గొన్నారు.

# మెడికర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం



**కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం):** హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ కరీంనగర్ జిల్లా ప్రెసిడెంట్ చందా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఫార్చున్ మెడికర్ హాస్పిటల్ వారి సహకారం తో 29వ డివిజన్ లో గుండె స్కానింగ్ .బీపీ. ఈసీజీ.షుగర్ పరీక్షలతో ఉచిత వైద్య శిబిరం జరిగింది ఈ కార్యక్రమాన్ని కరీంనగర్ మునిసిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ప్రారంభించారు .ఈ ఉచిత వైద్యశిభిరం సాయంత్రం 4 గం. ల వరకు కొనసాగింది.దాదాపు 850 మంది పేషంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థిత పురుమల్ల శ్రీనివాస్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుగ్గిల్ల రమేశ్. మాజీ కార్పొరేటర్ కోల సంపత్ రెడ్డి.కాంగ్రెస్ నాయకులు వైద్యుల అంజన్ కుమార్,చింతల కిషన్ పటేల్, ఆర్యవైశ్య సం ఘం నాయకులు రాచమల్ల భద్రయ్య ముక్క సుధాకర్ పాల్గొన్నారు.

# ఐడీఎస్ పనులు వేగవంతం చేయండి

**టవర్ సర్కిల్ దుర్గా మాతను దర్శించుకున్న సూడా చైర్మన్**

**పనులు పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని ఆదేశించిన**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం):** ఐడిఎస్ఎంటి పనులు త్వరగా పూర్తి చేసి అందు బాటులోకి తీసుకురావాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆదేశించారు.వివిధ పనుల పై టవర్ సర్కిల్ పరిసర ప్రాంతాలకు వచ్చే వారికి పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అందుకే పనులు వేగవంతం చేయాలని నరేందర్ రెడ్డి కోరారు. కాంప్లెక్స్ షట్టర్స్ కూడా వెంటనే అందుబాటులోకి తీసుకు రావాలని నెల రోజులలో అన్ని పనులు పూర్తి చేయాలని నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డిఈఈ రాజేంద్ర ప్రసాద్,ఎఈ సతీష్, కాంట్రాక్టర్ శ్రీనివాస్, అజ్మల్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం దుర్గా దేవి నవరాత్రులను పురస్కరించుకొని, టవర్ సర్కిల్ వద్ద ప్రతిష్టించిన దుర్గా మాత అమ్మవారిని దర్శించుకుని కార్యక్రమాల్లో పాల్గొన్న సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్

**శృంగేరి పర్యటన విషయాలను ముఖ్యమంత్రి కి వివరించిన విప్**



**వేములవాడ, సెప్టెంబర్ 23 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధి పై, జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించా రు. వేములవాడ రాజన్నఆలయ అభివృద్ధికై ఇటీవల శృంగేరి పీఠం పర్యటన విషయాలను, ప్రస్తుతం ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి, విస్తరణ పనులు పురోగతికి సంబంధించిన వివరాలను సీఎం కి వివరించారు. ఆయన వెంట సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి ఉన్నారు.

## హుస్నాబాద్‌లో జీఎస్టీ పన్ను తగ్గింపు పై బీఎస్పీ పార్టీ పరిశీలన

**హుస్నాబాద్ సెప్టెంబర్ 23 నినాదం :** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ను జీఎస్టీ నుండి తొలగించాలి. ఈరోజు హుస్నాబాద్ వివిధ దుకాణాలలో, కొన్ని సూపర్ మార్కెట్లలో, మార్ట్ ల లో నిన్నటి నుండి అమలులోకి వచ్చిన జీఎస్టీ పన్ను తగ్గింపు విషయమై బిఎస్పి పార్టీ క్షేత్రస్థాయిలో పరిశీలన జరపడం జరిగింది. నేటితో 48 గంటలు గడిచిన ఇంచుమించు పాతధరలతోనే పలు దుకాణాలలో అమ్మడం జరుగుతుంది. సిమెంటు, ఐరన్, మందుల షాపులలో కూడా పెద్దగా జీఎస్టీ తగ్గింపు చర్యలు కనబడటం లేదు. ఒక కుటుంబానికి ఇకనుండి నెలకి 20 వేల రూపాయలు ఆదా అవుతున్నట్లు మోడీ ప్రభుత్వం చెప్పడం జరిగింది. కాని క్షేత్రస్థాయిలో బట్టలు ఉతికే సబ్బులు, డిటర్జెంట్ పౌడర్ కు జీఎస్టీ తగ్గింపు లేనట్టు తెలుస్తుంది. ప్రజలు ఈ తగ్గింపుతో పెద్దగా ఉపయోగం ఏమీ లేదని నిజానికి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు గత పది సంవత్సరంల క్రితం ఉన్నట్లు తగ్గిస్తే ప్రతి కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు ఆదా అవుతాయని, వంటే నూనెను జీఎస్టీ పరిధి నుండి తీసివేయాలని పలువురు తెలపడం జరిగింది. ఈ 10 సంవత్సరాల కాలంలో జీఎస్టీ పేరుతో ప్రజల నుండి వసూలు చేసిన లక్షల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధికి తిరిగి ఇవ్వాలని బిఎస్పీ పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో బిఎస్పి పార్టీ ఇంచార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, జిల్లా నాయకులు ఎలగందుల శంకర్, పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు వేల్పుల రాజు, జేరిపోతుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# హత్యకేసులో నిందితుల రిమాండ్

**అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి**



**వేములవాడ, సెప్టెంబర్ 23 (నినాదం) :** వేములవాడ నంది కమాన్ శివారులో గత మూడు రోజుల క్రితం ఓ రియాల్టర్ హత్యకేసులో నిందితులను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి తెలిపారు. హత్యకు సంబంధించిన వివరాలు మంగళవారం ఆమె వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తిలో గల భూమిని ఎస్సీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ నిమిత్తం చిర్రం రవి అనే వ్యక్తి సిరిగిరి రమేష్ కు రిజిస్ట్రేషన్ చేశాడు. కానీ రమేష్ పెట్రోల్ బంక్ ఇవ్వకపోగా తిరిగి భూమిని రిజిస్ట్రేషన్ చెయ్యలేదు. ఈ భూమి నాదే అంటూ ఎవ్వరికైనా అమ్ముదామని ప్రయత్నాలు మొదలు పెట్టాడు. విషయం తెలుసుకున్న చిర్రం రవి తన భూమి తనకు దక్కాలంటే సిరిగిరి రమేష్ ను అంతం చెయ్యాలని నిర్ణయించుకొని ఎద్దండి వెంకటేష్, వంశీ అనే ఇద్దరు వ్యక్తులకు సుపారీ ఇచ్చినట్లు తెలిపారు. పథకం ప్రకారం ఈ నెల 19 న రాత్రి సుమారు 8 గంటల సమయంలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి, కారులో నిద్రిస్తున్న సిరిగిరి రమేష్ ను, వంశీ కదలకుండా గట్టిగా కాళ్లు పట్టుకొని ఉండగా, చిర్రం రవి కారు వెనక సీట్లో కూర్చొని సిరిగిరి రమేష్ ను కదలకుండా గట్టిగా పట్టుకోగా, డ్రైవర్ సీట్ లో కూర్చున్న వెంకటేష్ వారితో తెచ్చుకున్న కత్తితో సిరిగిరి రమేష్ గొంతులో, చాతిపై పలు మార్లు పొడిచి హత్య చేశారు. రమేష్ చనిపోయాడని నిర్ధారించుకుని వెంకటేష్ శవాన్ని కారులో తీసుకువచ్చి వేములవాడలోని నంది కమాన్ సమీపంలోని రమేష్ కు చెందిన నందీశ్వర టౌన్ షిప్ వెంచర్ లో కారు వదిలిపెట్టి పారిపోయారని తెలిపారు. ఈ క్రమంలో వేములవాడ లోని సాయి రక్షా దాబా సమీపంలో పోలీసులు వెంకటేష్ , వంశీలను పట్టుకొని వారి వద్ద నుండి ఒక ఇన్నోవా కారు , ఒక మొబైల్ ఫోన్ తో పాటు హత్యకు ఉపయోగించిన కత్తిని సీజ్ చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం చిర్రం రవి పరారీ లో ఉన్నట్లు వెల్లడించారు.

**రాజన్న ఆలయంలో కొనసాగుతున్న**

# దేవీ నవరాత్రి ఉత్సవాలు



**వేములవాడ, సెప్టెంబర్ 23 (నినాదం)** : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా కొనసా గుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు అమ్మవా రు బ్రహ్మచారిణి దేవీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. లక్ష్మీ గణపతి స్వామికి అధర్వశీర్ష పఠనంతో అభిషేకం, రాజరాజేశ్వర స్వామికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి అమ్మవారికి మహాభిషేకం, షష్టి ఉపచార పూజలు జరిగాయి. అలాగే, గాయత్రీ హోమం, పరివార దేవతల ఆరాధన, పారాయణాలు, దేవీ భాగవత పురాణ ప్రవచనాలు నిర్వహించారు.

**భీమేశ్వర సదన్‌కు**

# ఈవో కార్యాలయం



**వేములవాడ, సెప్టెంబర్ 23 (నినాదం)** :తెలంగాణలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా ఈవో కార్యాలయంతో సహా ఇంజనీరింగ్, గణాంక, పరిపాలన, లీజుల విభాగాలు ఇతర విభాగాలు భీమేశ్వర సదన్‌కు తాత్కాలికం గా మార్చారు. ఈ క్రమంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈవో కార్యాలయంలో మంగళవారం ఈవో రమాదేవి, అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ విస్తరణ పనులు పూర్తయ్యే వరకు భీమేశ్వర సాదంలోనే కార్యాలయాలు కొనసాగనున్నాయి. దీనివల్ల ఆలయ పరిపాలన సజావుగా కొనసాగుతుందని ఈవో తెలిపారు.

# నియోజకవర్గంలో ఈటల సుడిగాలి పర్యటన

**దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**మృతుల కుటుంబాలకు ఆత్మీయ పరామర్శలు**



**జమ్మికుంట, సెప్టెంబర్ 24 (నినాదం)** :మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు మాజీ మంత్రి ఈటెల రాజేందర్ మంగళవారం జమ్మికుంటలో సుడిగాలి పర్యటన చేశారు. బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అనాధ పిల్లల పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనడానికి జమ్మికుంటకు వచ్చారు. ఆ కార్యక్రమానికి బయలుదేరే ముందు పట్టణంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారి దయ వల్లనే ఈ స్థాయిలో ఉన్నామని అన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన ఈటల రాజేందర్ జమ్మికుంట పట్టణంలో మాజీ వార్డు సభ్యురాలు దిడ్డి శ్రీదేవి గుండెపోటుతో ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ కుటుంబ సభ్యులను పరామ ర్శించి శ్రీదేవి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పిం చారు. అలాగే సోమవారం బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందిన అమ్మ ఆర్ట్ ప్రొడక్షన్స్ నిర్మాత నిమ్మల సతీష్ మృతిచెందగా మంగళవారం మండలంలోని జగ్గయ్య పల్లె గ్రామానికి వెళ్లి సతీష్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం సతీష్ అకాల మరణం తనను కలిసి వేసిందని ఆయన మృతి బాధాకరమని సతీష్ కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని తెలిపారు. అనంతరం సతీష్ భార్యను వారి పిల్లలను ఓదార్చారు. కార్యక్రమంలో వారి వెంట బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ మాడ గౌతంరెడ్డి జీడి మల్లేష్ రాచపల్లి వెంకటేష్ కొమ్ము అశోక్ పల్లపు రవి తో పాటు పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో మున్సిపల్ కమిషనర్ తనిఖీలు



**హుస్నాబాద్ సెప్టెంబర్ 23 నినాదం** : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని పలు హోటల్స్ లో, రెస్టారెంట్లలో.. బిర్యానీ సెంటర్లలో.. మున్సిపల్ అధికారులు తనిఖీలు చేపట్టారు. కుళ్ళిన ఆహార పదార్థాలు, నిల్వ ఉంచిన మాంసాన్ని సేకరించి, జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారుల పరిశీలనకు పంపించినట్లు మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గౌడ్ తెలిపారు. ప్రతి హోటల్స్ లో కుళ్ళిన.. పాచిపోయిన.. ఆహార పదార్థాలు ఉండడంతో, కమిషనర్ ఆశ్చర్యానికి లోనయ్యారు.. ప్రతి హోటల్స్ కు, రెస్టారెంట్లకు వెను వెంటనే భారీ జరిమానాలు విధించారు. హోటల్స్ లో రెస్టారెంట్లో శుభ్రంగా ఉంచుకోవాలని. నాణ్యమైన ఆహార పదార్థాలు మాత్రమే వినియోగించాలని..కుళ్ళిన ఆహార పదార్థాలు వినియోగించకూడదని.. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే.. చట్టప్రకారం తీవ్ర పరిణామాలు ఉంటాయనీ.. హోటల్ యజమానులను హెచ్చరించారు.

# పంట పొలాల్లోకి రైస్ మిల్లుల మురికి నీరు

**వెదజల్లుతున్న దుర్గంధం**



**వేములవాడ, సెప్టెంబర్ 23 (నినాదం) :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం మర్రిపల్లిలోని రైస్ మిల్లుల్లో ధాన్యాన్ని ఉడకబెట్టిన నీరు పంట పొలాలకు, ఖాళీ స్థలాల్లోకి వదిలిపెట్టడంతో దుర్గంధం వెదజల్లుతోంది. ఈ నీటిని పంట పొలాల్లోకి మళ్లించడం వల్ల పొలాల్లో దిగుబడి తక్కువగా వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా కోరుట్ల–వేములవాడ ప్రధాన రహదారి పక్కనే ఈ రైస్ మిల్లులు ఉండడంతో వాహనదారులు కూడా దుర్గం ధంతో ముక్కు, నోరు మూసుకుని ప్రయాణించడానికి ఇబ్బంది పడుతున్నామని వాహనదారులు పేర్కొన్నారు. రైస్ మిల్లుల సమీపం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. మురికి నీరు దుర్గంధం వెదజల్లకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

# సనాతన ధర్మ రక్షకుడు బండి సంజయ్

**ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి**



**కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం) :** సనాతన ధర్మాన్ని నిలబెట్టడానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని, సనాతన ధర్మ రక్షకులుగా బండి సంజయ్ చరిత్రలో నిలిచిపోతారని ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి అన్నారు. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ మహాశక్తి దేవాలయంలో మంగళవారం రోజున హైదరాబాద్ కు చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక, అమ్మవారి ఉపాసకురాలు కొండూరి పద్మావతి వేలాదిగా తరలివచ్చిన మహిళలకు సౌందర్య లహరి, కనకధారాస్తోత్రాలతో పాటు వివిధ దేవతా స్తోత్రాలు పారాయణం చేస్తూ, సవివరంగా అర్థమయ్యే రీతిలో భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశాన్ని కాపాడడానికి సైనికులు, దేశభక్తులు ఎంత కష్టపడుతున్నారో సనాతన ధర్మాన్ని రక్షించడానికి ప్రతి ఒక్కరు కష్టపడాలని తెలిపారు. రాజకీయాలే ముఖ్యమని భావించకుండా ధర్మాన్ని నిలబెట్టడానికి కార్పొరేటర్ నుంచి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగిన కూడా ధర్మాన్ని బండి సంజయ్ విడిచిపెట్టలేదని, ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేస్తున్న కృషికి అమ్మవార్ల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయని తెలిపారు. ఇక్కడ శ్రీ మహాశక్తి దేవాలయాన్ని నిర్మించి ధర్మ రక్షణ కోసం బండి సంజయ్ చేస్తున్న కృషి అభినంద నీయమన్నారు. నేడు ఈ దేవాలయాన్ని దర్శించడానికి ఎన్నో వేలమంది వస్తున్నారని, అమ్మవారి దీక్షను ఎంతో మంది చేపట్టడం, వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. పసుపు కొమ్ముల అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు.. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రోజున పసుపు కొమ్ముల అలంకరణలో, గాయత్రి దేవి రూపంలో దుర్గా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం లింగార్చన నిర్వహించారు. బుధవారం రోజున అమ్మవారికి శాకాంబరి అలంకరణ. శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయ శ్రీ మహాదుర్గ అమ్మవారు శాకంబరీ అలంకరణలో, శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలు వినియోగించు కోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం) :** ప్రభుత్వ ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా కరీంనగర్ రామ్ నగర్ లోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో ఉచిత ఆయుర్వేద మెడికల్ క్యాంపు నిర్వహించారు. రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రదర్శనలో ఉంచిన ఆయుర్వేద ఔషధాలను, పలు రకాల ఆయుర్వేద మొక్కలను పరిశీలించారు. ఇక్కడ యోగా కేంద్రంలో యోగాసనాలను పరిశీలించారు. ఆయుష్మాన్ ఆసుపత్రిని సందర్శించి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో ఆరోగ్య మహిళ సహా ప్రభుత్వం నుంచి లభించే ఉచిత వైద్య సేవలు, ఔష ధాల వివరాలు తెలియజేయాలని ఆదేశిం చారు. ఆయుష్ డిపార్ట్మెంట్ నుండి అందజే స్తున్న సేవలను వివరంగా రోగులకు తెలిసేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. గర్భిణీలకు సాధారణ ప్రసవానికి మేలు చేసే యోగాసనాలను గురించి తెలియజేయాలన్నారు. ఆస్పత్రి ఆవరణను సుభ్రం చేసి మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధి కారి వెంకటరమణ, యునాని సీనియర్ మెడికల్ ఆఫీసర్ యసబ్ సుల్తానా, డి.పి.ఎం జి.ప్రవీణ్ కుమార్, ఆర్.నీరజ పాల్గొన్నారు.

**హైపటైటిస్ వ్యాక్సినేషన్ పరిశీలన**

వైద్య విధాన పరిషత్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న వైద్యులు, సిబ్బందికి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న హైపటైటిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. నేషనల్ వైరల్ హైపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రాం ద్వారా హైపటైటిస్ వ్యాధిగ్రస్తుల నుండి వైద్యులు, సిబ్బందికి వ్యాధి ప్రబలకుండా ముందు జాగ్రత్తగా ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ వ్యాక్సిన్ వల్ల వైద్య సిబ్బందికి రోగ నిరోధక శక్తి పెరిగి కాలేయ సిర్రోసిస్, కాలేయ క్యాన్సర్ సమస్యలు నివారించవచ్చన్నారు. అనంతరం ఆస్పత్రిలోనే పలు విభాగాలు సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్.ఎం.ఓ నవీనా, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి సాజిత పాల్గొన్నారు.

# నల్లగొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ అడ్డా

**కాంగ్రెస్ కార్యకర్తలే నా బలం నా బలగం**

**లిల్లిపుట్లకు ఇక సెలవు**

**రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 23 (నినాదం):** నల్లగొండ గడ్డ అంటేనే కాంగ్రెస్ అడ్డా కాంగ్రెస్ కార్యకర్తలే నా బలం నా బలగం, జిల్లా లిల్లీపుట్ నాయకులకు ఇక సెలవు అనే రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. మం గళవారం నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో స్థానిక గార్డెన్ లో విస్తృత స మావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గ అభివృద్ధి, సం క్షేమ పథకాల అమలు, పార్టీ బలో పేతం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. కాంగ్రెస్ పార్టీ పాద యాత్రలతో, ప్రజా చైతన్యం తో ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ ఇ చ్చిన సోనియా గాంధీ,పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచ నల మేరకు..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు ప్రతి వర్గానికీ అండగా నిలుస్తుందని గుర్తు చేస్తూ, భవిష్యత్తు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరడానికి ప్రతి కార్యకర్త కృషి చే యాలని పిలుపునిచ్చారు. అభివృద్ధిలో నల్గొండ నియోజకవ ర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలు పుతానని,ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్య త మీదేనని ముఖ్య నాయకులకు దిశా నిర్దేశం చేశారు. నియోజకవ ర్గంలో గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తానని విద్యా,వై ద్యంలో ఇంకా మెరుగైన సదుపా యాల కల్పనకు కృషి చేస్తానన్నా రు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పనులు వేగంగా జరుగుతున్నాయని,9నెలల్లో అందుబాటులోకి రా నుందని తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ లో లా ఫార్మసీ కోర్సులు అందుబాటు లోకి తెచ్చామని అన్నారు. సొరంగం నూతన టెక్నాలజీతో 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామన్నారు. డిండి,బ్రాహ్మణ వెల్లెంల పూర్తి స్థా యిలో అందుబాటులోకి తెస్తా మ న్నారు. కెనాల్ లైనింగ్ పనులు వేగంగా పూర్తి చేస్తామని,చెరువులు నింపి రైతాంగానికి బాసటగా నిలు స్తామని అన్నారు. రోడ్లు, కాలు వ లు,కాలేజీలు, హాస్పిటల్స్, ప్రాజెక్టు లు ఏది చూసినా నల్లగొండ మోడల్ అనేలా చేస్తానని మాటిస్తున్నానని అన్నారు. పేదలు,రైతులు అన్ని వ ర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని గుర్తు చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా 100శా తం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెప లాడాలనీ శ్రేణులకు పిలుపునిచ్చా రు. అన్ని స్థానాలు గెలిపించి తనకు గిఫ్ట్ గా ఇవ్వాలని మీ ఏ గిఫ్ట్ కావా లో నాకు వదిలేయండి అని మంత్రి భరోసా కల్పించారు. బిఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయిందని,అది మునిగిపోయే నావానేను ఎప్పుడో చెప్పానన్నారు. కవిత బిఆర్ఎస్ హయాంలో అవినీతి జరిగిందని చెప్తుందని. వారి అవినీతికి అంతే లేదని,కాళేశ్వరం,ధరణి పేరుతో లక్షల కోట్లు దోచుకున్నారని దుయ్యబట్టా రు. నల్గొండ జిల్లాలో ఓ లిల్లీపుట్ ఉ న్నాడనీ ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే.. ఇక మళ్ళీ గెలవడని,విద్యా శాఖ మంత్రిగా ఉండి ఏనాడు యూనివర్సి టీలో అడుగుపెట్టిన దాఖలాలు లేవని తీవ్ర స్థాయిలో మండిపడ్డా రు. ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న రేష న్ కార్డులు, ఇచ్చిన మాట ప్రకారం సన్నబియ్యం ఇస్తూ పేదల కడుపు నింపుతున్నామని, 500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల గృహ జ్యోతి ఉచిత విద్యుత్ ఇస్తున్నా మని అన్నారు. లక్షల కోట్లు అప్పు మన మీద పెట్టిన,కాంగ్రెస్ ప్రభు త్వం ఇచ్చిన హామీలు అమలు చే స్తుందని అన్నారు. తెలంగాణ ఇచ్చి న కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కేతా వత్ శంకర్ నాయక్, నల్గొండ ప ట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గు మ్మల మోహన్ రెడ్డి, కనగల్ మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూ ప్ రెడ్డి, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, నల్గొండ మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మ య్య, కనగల్ మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, మాడుగుల పల్లి మాజీ జెడ్పిటిసి సైదులు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధు లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయ కులు పాల్గొన్నారు.

# హృద్రోగులకు శస్త్ర చికిత్సతో కొత్త జీవితం ఇవ్వాలి

**- కలెక్టర్ ఆదర్శ్ సురభి విజ్ఞప్తి**



వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం) పుట్టుకతో వచ్చే హృద్రోగాలను ముందుగానే గుర్తించి సమయానికి శస్త్రచికిత్స చేయించడం ద్వారా పిల్లలకు కొత్త జీవితం ఇవ్వవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సమావేశ మందిరంలో సత్య సాయి హాస్పిటల్స్ (సిద్దిపేట జిల్లా) సహకారంతో ఆర్ బి ఎస్ కే వైద్యాధికారుల ద్వారా గుర్తించిన కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ (పుట్టుకతో వచ్చే హృద్రోగ సమస్యలు) పై ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆర్.బి.ఎస్.కె సిబ్బంది హృద్రోగ సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వైద్యం చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 36 మంది పిల్లలకు హృద్రోగ పరీక్షలు నిర్వహించగా వారిలో 15 మందికి హృదయ శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వీరికి త్వరలోనే సిద్ధిపేట జిల్లా సత్యసాయి హాస్పిటల్లో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సత్యసాయి ఆసుపత్రి హృద్రోగ వైద్యుడు డాక్టర్ జగన్నాథ శర్మ మాట్లాడుతూ కాంజెనిటల్ హార్ట్ డిసీజెస్ అనేది పిల్లలు పుట్టినప్పటి నుంచే హృదయంలో ఉండే నిర్మాణ లోపం వల్ల వస్తుందని,ఇది హృదయంలోని రక్తనాళాలు, వాల్వులు లేదా గోడలలో ఉండే లోపాల వల్ల రక్తప్రసరణ సక్రమంగా జరగకపోవడం వలన ఉత్పన్నమవుతుందనీ అన్నారు. శిశువు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడటం, వేగంగా అలసిపోవడం, పెరుగుదల మందగించడం, పెదవులు, గోళ్లు నీలి రంగులోకి మారడం (సయానోసిస్) వంటి లక్షణాలు ఉంటాయన్నారు. స్వల్ప లోపాలు ఉన్నవారికి సాధారణ మందులు లేదా పర్యవేక్షణ సరిపోతుందని, తీవ్రమైన లోపాలు ఉన్నవారికి శస్త్రచికిత్స అవసరం అవుతుం దని సూచించారు. సమయాను కూలంగా చికిత్స పొందితే పిల్లలు ఆరోగ్యంగా సాధారణ జీవితం గడపగలు గుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఊరికెళ్తున్నారా ఇల్లు జర భద్రం

**మండల ప్రజలకు పలు సలహా సూచనలు చేసిన ఎస్ఐ నవీన్**



**కోదాడ, సెప్టెంబర్ 22(నినాదం):** దసరా పండుగకు ఊరు వెళ్తున్నారా ఇల్లు జరభద్రం అని అనంతగిరి మండల ప్రజలకు పోలీసులు పలు సలహాలు సూచనలు చేశారు. మంగళవారం.. ఎస్ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ... ఇండ్లలో చోరీలను నియంత్రణ చేసేందుకు పోలీసులు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది. అలాగే చోరీల కట్టడికి ప్రజలు సహకరించాలని అన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు. మీ వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోండి. ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా చైన్స్ తో లాక్ వెయ్యడం మంచిది. నమ్మకమైన వ్యక్తులను మాత్రమే వాచ్ మెన్, సెక్యూరిటీ గార్డ్, సర్వెంట్ గా నియమించుకోవాలి. సోషల్ మీడియాలో మీ లొకేషన్, ట్రావెల్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే మీ అప్డేట్స్ పెట్టకండి. మీ ఇంట్లో స్వీయ రక్షణ సీసీ కెమెరాలను అమర్చుకోవాలి. ఆన్ లైన్లో ఎప్పటికప్పుడు మొబైల్ లో మీ ఇంటిని, పరిసరాలను (లైవ్) ప్రత్యేక్షంగా చూసుకోవచ్చు. సెక్యూరిటీ సర్వేలైన్స్ కు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటి వారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. ఇంట్లో ఏదో ఒక గదిలో లైట్ వేసి ఉంచాలి. ఇంట్లో లేనప్పుడు పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చమని చెప్పాలి. ఇంటి ముందు చెత్త చెదారం, న్యూస్ పేపర్స్, పాలప్యాకెట్లు జమ కానివ్వకుండా చూడండి. వాటిని కూడా గమనించి నేరస్తులు దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉన్నది. మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేయండి. ప్రజలు పోలీస్ శాఖ వారి సూచనలు పాటిస్తూ సహకరిస్తే చోరీల నియంత్రించడం సులభం అవుతుందని ఎస్ఐ నవీన్ కుమార్ మండల ప్రజలకు సూచించారు.

## నేషనల్ ఎక్స్ లెన్స్ అవార్డుకి ఎంపికైన సైన్స్ ఉపాధ్యాయులు





**మహాదేవపూర్ సెప్టెంబర్ 23, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలల్లో సైన్స్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ప్రభాకర్ రెడ్డి, మడక మధు లు నేషనల్ ఎక్స లెన్స్ అవార్డుకు ఎంపికయ్యారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న మడక మధు ను శారద ఎడ్యుకేషనల్ సొసైటీ నేషనల్ టీచర్స్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2025 కు ఎంపిక చేయడం పట్ల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ సర్కారు పాఠశాలలో అందుతున్న నాణ్యమైన విద్యా బోధన కు ఈ అవార్డులు రావటం హర్షనీయమన్నారు. అవార్డుల కు ఎంపికైన ఉపాధ్యాయులకు సహచర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## గాయత్రీ దేవి అలంకరణలో అమ్మవారు



**మహాదేవపూర్ సెప్టెంబర్ 23,(నినాదం):** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో అమ్మవారి నవరాత్రులలో రెండవ రోజు మంగళవారం గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మహాదేవపూర్ ట్రస్సర్ కాలనీలో ఏర్పాటుచేసిన అమ్మవారి మండపం వద్ద 21 సార్లు హనుమాన్ చాలీసా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ చేశారు.


## పాడి రైతులకు అవగాహన సదస్సు

**-వెటర్నరీ డాక్టర్ రాజబాబు**



**మహాదేవపూర్ సెప్టెంబర్ 23, (నినాదం):** నేడు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ని ప్రాథమిక పశు వైద్యశాల ఆవరణలో పాడి రైతులు మరియు జీవాల పెంపకం దారులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారని వెటర్నరీ డాక్టర్ రాజబాబు గౌడ్ తెలిపారు. నేషనల్ బ్యూరో ఆఫ్ అనిమల్ జెనెటిక్ అండ్ రీసర్చ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ అవగాహన సదస్సుకు డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్, రీసెర్చ్ స్కాలర్షిలతో పాటు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొని విలువైన సూచనలు సలహాలు అందజేస్తారని ఆయన అన్నారు. ఈ సూచన సలహాలతో పాడి రైతులు జీవాల పెంపకం దారులు మరింత లాభదాయకమైన జీవనోపాధి మార్గాలను సుగమం చేసుకోవచ్చని ఈ కార్యక్రమంలో మండలంలోని పాడి రైతులు జీవాలపెంపకం దారులు పాల్గొని ప్రయోజనం పొందగలరని ఆయన సూచించారు.

## రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ జట్టుకు హాలియా విద్యార్థుల ఎంపిక





**మిర్యాలగూడ సెప్టెంబర్ 23 (నినాదం)** జనగామ జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుంచి 27 వరకు జరగనున్న 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఇంటర్ డిస్టిక్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ 2025- 26, పాల్గొనబోయే అండర్- 19 రాష్ట్ర జట్టుకు నల్గొండ జిల్లాలోని హాలియాలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులైన షేక్ ముస్తాక్, షేక్ ఇమ్రాన్ లు ఎంపికయ్యారు. ఈ పోటీలు ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్నాయి. షేక్ ముస్తాక్, షేక్ ఇమ్రాన్ లకఠోర శ్రమ, ప్రతిభకు గుర్తింపుగా రాష్ట్ర జట్టులో అవకాశం లభించిందని, ఇద్దరిని నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న మిర్యాలగూడ ఇస్లాంపుర జడ్పీ ఉర్దూ హైస్కూల్ పిఈటి అష్రాఫ్ అహ్మద్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ముస్తాక్ ఇమ్రాన్ ల ఎంపిక పట్ల హాలియా మండల ప్రజలు, కళాశాల యాజమాన్యం అభినందించారు.

# ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 23 (నినాదం)** ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్. 66.50 లక్షలు, ఒక బైకు స్వాధీన పరుచుకున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ భారీ దొంగతనం కేసును ఛాలెంజ్ గా తీసుకున్న జిల్లా పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి మిర్యాలగూడ సూర్యాపేట, జగయ్యపేట,ఖమ్మం జిల్లాలో సీసీ కెమెరాలు పరిశీలించి ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్,మహారాష్ట్ర,గుజరాత్ రాష్ట్రాల్లో పర్యటించి సునిశ్చిత పరిశోధన చేసి నేరాలకు పాల్పడిన దొంగల ముఠాను రాజస్థాన్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతములకు సంబంధించిన వారిగా గుర్తించారన్నారు. పోలీస్ బృందాలు దొంగల ముఠాపై నిఘా ఏర్పాటు చేసి దొంగతనం చేసిన డబ్బును ఆంధ్రప్రదేశ్ లోని జగ్గయ్యపేటలో ఉంచారని, ఆ డబ్బులు మరల తీసుకోవడానికి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు నిందితులు మహమ్మద్ రహీం ఖాన్, ఇక్బాల్ ఖాన్, లాలు ఖాన్ లను అదుపులోకి తీసుకొని విచారించగా మేము రాజస్థాన్ కు చెందిన వారి మని వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ లో దొంగతనానికి పాల్పడింది మేమే అని ఒప్పుకోన్నారు. వారి నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ప్రధాన నిందితుడు మహమ్మద్ రహీంఖాన్ మిర్యాలగూడ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో మరియు వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ ముందు టీ స్టాల్ మాస్టర్ గా పనిచేసే హోటల్ కు సంబంధించిన లావాదేవీల యొక్క డబ్బులు ఉంచే చోటుని తెలుసుకొని పెద్ద మొత్తంలో డబ్బు దొంగలించాలని దురుద్దేశంతో పథకం ప్రకారం పాత నేరస్తులైన తన స్నేహితుల సహకారంతో విషయాన్ని తెలియజేసి చోరీ వ్యూహరచనలో భాగంగా హోండా పై ముగ్గురు కలిసి సెప్టెంబర్ ఐదున మిర్యాలగూడకు చేరుకొని అదే రోజు రాత్రి 1 సమయంలో ప్రజా సంచారం లేని సమయంలో దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఇట్టి కేసు ను చేదించడంలో ప్రతేక ప్రతిభ కనపరిచిన రాజశేఖర్ రాజు ఎంతమంది , ఎస్ డి పి ఓ మిర్యాలగూడ, జితేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ సిసిఎస్, నల్గొండ నాగభూషణ రావు, మిర్యాలగూడ వన్ టౌన్ టూ టౌన్ సిఐలు నాగభూషణరావు, సోమ నరసయ్య మిర్యాలగూడ వన్ టౌన్, సతీష్ రెడ్డి, ఇన్స్పెక్టర్ మిర్యాలగూడ టూ టౌన్,రంజిత్ రెడ్డి,ఇన్స్పెక్టర్ సిసిఎస్,విజయ్ కుమార్, సబ్-ఇన్స్పెక్టర్ సిసిఎస్, జి. విష్ణు వర్ధన గిరి,హెడ్ కానిస్టేబుల్, రామ్ ప్రసాద్, వహీద్ పాషా, వెంకట్,సాయి,విజయ్, ఫయాజ్, పుష్పగిరి, మహేష్, జునైద్, దస్తగిరి సిసిఎస్ కానిస్టేబుల్ లను నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, పోలిసు కానిస్టేబుల్స్, మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ, ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రం లను మరియు రివార్డ్ ను ప్రకటించినారు.

## నూకల నరేష్ రెడ్డికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 23(నినాదం న్యూస్):** ఉద్యమ నేత స్వర్గీయులు నూకల నరేష్ రెడ్డి ఏరువాక వ్యవసాయ క్షేత్రంలో విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్,ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్ ఘనంగా నివాళులు అర్పించారు. జనంతో మమేకమై జనమే లోకంగా జీవించిన స్వర్గీయులు నూకల నరేష్ రెడ్డి ఈరోజు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమన్నారు. వారితో పాటుగా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ రామ్ లాల్,కాంగ్రెస్ నాయకులు అఫ్జల్,మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు,శ్రీకాంత్ రెడ్డి,భూక్యా కృష్ణ నాయక్,రవి నాయక్,భరత్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో గంజాయి కలకలం

**ప్లాస్టిక్ బస్తాలలో నిల్వ ఉంచిన గంజాయి**

**పోలీసులకు సమాచారం అందించిన రైతులు**

**క్వింటన్నర గంజాయి లభ్యం.. విచారణ చేస్తున్న పోలీసులు**



**కోదాడ, సెప్టెంబర్ 22(నినాదం):** కోదాడలో గంజాయి కలకలం రేపింది... సుమారు. క్వింటన్నర గంజాయిని పట్టణ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పురపాలక సంఘం పరిధి జాతీయ రహదారి 65 హైదరాబాద్-విజయవాడ బైపాస్ లో గల మామిడికాయల యార్డ్ పాత షెడ్డులో ప్లాస్టిక్ బస్తాలను అటుగా వెళ్తున్న రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకుని ప్లాస్టిక్ బస్తాలను తనిఖీ చేయగా తనిఖీలలో అవి గంజాయిగా తేలింది. సుమారు 5 బస్తాలలో గంజాయి నిల్వ చేశారు. ఐదు గంజాయి బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. దాదాపు క్వింటన్నర పైగా గంజాయి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో రహస్య ప్రదేశంలో గంజాయిని డంపు చేసి ఉండవచ్చని పోలీసుల అంచనా వేస్తున్నారు. సి సి కెమెరాలను పర్యవేక్షించి నిందితులను పట్టుకుంటామని పోలీసులు వెల్లడించారు.

## యూరియా పై వ్యవసాయ శాఖ పర్యవేక్షణ కరువు

**బ్లాక్ మార్కెట్‌కు తరలుతున్న పట్టింపు లేదా**

**నిస్సహాయత వ్యక్తం చేస్తున్న రైతాంగం**





**మహాదేవపూర్ సెప్టెంబర్ 23, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలుతున్న వ్యవసాయ శాఖ మాత్రం తమకేం సంబంధం అన్నట్లు వ్యవహరించడం పట్ల పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని సూరారం గ్రామంలో కొంతమంది వ్యక్తులు ఇళ్లలో యూరియా బ్లాక్ చేసి 270 రూపాయల విలువ చేసే యూరియాను రూపాయలు 350 నుండి 400 రూపాయల వరకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. వ్యవసాయం చేయకుండా ఆధార్ కార్డు పెట్టి యూరియాను తీసుకొని బ్రోకర్ల ద్వారా వాటిని ప్రక్కన ఉన్న మహారాష్ట్ర తో పాటు అత్యవసరమైన కొంతమంది రైతులకు అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటుండటం బహిరంగంగా చర్చ కొనసాగుతుంది. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం ఎవరైనా పట్టుకొని తమకు తెలిపితేనే చర్యలకు పూనుకుంటున్నారు తప్పితే తమ వృత్తికి మాత్రం న్యాయం చేయడం లేదంటూ రైతాంగం నిస్సహాయత వ్యక్తం చేస్తుంది. మహాదేవపూర్ ఆగ్రోస్ 2 నుండి అక్రమంగా తరలుతున్న యూరియాను పోలీసులు పట్టుకుంటే తప్ప వ్యవసాయ శాఖ అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. మహాదేవపూర్ మండలానికి ప్రస్తుతానికి రావలసిన యూరియా కంటే ఎక్కువగా వచ్చిన ఆ యూరియా ఏమైపోయింది అన్న సందేహాలు నెలకొంటున్నాయి. వ్యవసాయ అధికారుల అశ్రద్ధ, నిర్లక్ష్యం వల్లనే మండలంలో ని అసలైన రైతాంగానికి యూరియా కొరత కొనసాగుతుందని మండలంలో ని రైతాంగం చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు మేలుకొని యూరియా బ్లాక్ మార్కెట్ చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతాంగం డిమాండ్ చేస్తుంది. ఈ విషయమై మండల వ్యవసాయ అధికారి సుప్రజ్యోతిని వివరణ కోరగా గ్రౌండ్ లెవెల్ లో తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటామని తెలపటం విశేషం.

## సామాన్యులకు జిఎస్టి తగ్గింపుతో పండుగ వాతావరణం



**నల్లబెల్లి సెప్టెంబర్ 23 (నినాదం):** సామాన్య ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించే దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం పేద మధ్యతరగతి కుటుంబాలకు పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిందని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ప్రధాని మోదీ పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తారని, తాజా జీఎస్టీ తగ్గింపు దానికి నిదర్శనమని అన్నారు. కొత్త జీఎస్టీ స్లాబ్‌లు మంగళవారం నుండి అమలులోకి వస్తున్నాయని వీటి వల్ల సామాన్యులకు పెద్ద ఊరట కలుగుతుందని తెలిపారు. ఆహార పదార్థాలు, రోజువారీ అవసర వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఔషధాలు, బ్యూటీ ఫిజికల్ సర్వీసులు, గృహ నిర్మాణ సామగ్రి, ఆటోమొబైల్స్ వంటి విభాగాల్లో జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలు సంతోషంగా పండుగ కొనుగోళ్లు చేసుకోగలరని వివరించారు. కాంగ్రెస్ పాలనలో పెరిగిన ధరలు, పన్నుల భారం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సామాన్యులకు, మోదీ జీఎస్టీ సంస్కరణలు ఒక ఆర్థిక ఉపశమనం అని వినయ్ గౌడ్ పేర్కొన్నారు. ఇది కేవలం పన్ను తగ్గింపుకి పరిమితం కాకుండా, పేదల అభ్యున్నతి పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధతకు నిలువుటద్దం అని అన్నారు. దసరా, బతుకమ్మ పండుగలకు ముందే మోదీ ఇచ్చిన ఈ జీఎస్టీ కానుకతో ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబం ఆనందంగా ఉత్సవాలు జరుపుకోగలుగుతుంది. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, సీనియర్ నాయకులు వల్లే పర్వాతలు, నాగిరెడ్డి రాజిరెడ్డి, మండల నాయకులు మురికి మనోహర్, ములుక రాజేష్ పాల్గొన్నారు.

## వ్యాపార, వాణిజ్య కేంద్రాలను సందర్శించిన బిజెపి శ్రేణులు



**కరీంనగర్, సెప్టెంబర్ 23(నినాదం):** కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్ పన్నుల తగ్గింపులు దేశ ఆర్థిక విధానానికి, వినియోగదారుల ఖర్చులలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయని, జీఎస్టీ 2.0 పై ప్రజలు , వ్యాపార వాణిజ్య వర్గాలు సంతోషంతో ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు , మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ అన్నారు. నూతన జిఎస్టి అమలైన నేపథ్యంలో కరీంనగర్ బిజెపి శ్రేణులు పట్టణంలోని పలు వాణిజ్య, వ్యాపార కేంద్రాలను సందర్శించి , వ్యాపారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా జీఎస్టీ ప్రోగ్రాం కన్వీనర్ గుగ్గిల్లపు రమేష్, కో కన్వీనర్లు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, కన్న కృష్ణ, రంగు భాస్కరాచారి లు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే అన్ని రకాల ముఖ్యమైన వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అని తెలిపారు. ముఖ్యంగా గతంలో ఉన్న నాలుగు పన్ను శ్లాబులను రద్దు చేసి, ఒక సరళమైన మూడుఅంచెల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నిత్యావసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం , విలాసవంతమైన, హానికరమైన వస్తువులకు 40 శాతం తో జిఎస్టి వర్తించేలా మార్పులు చేపట్టి , ప్రజలకు, వినియోగదారులకు మేలు జరిగేలా మోడీ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందన్నారు. ఈ నిర్ణయం వల్ల భారతీయ ప్రజలందరికీ ,వినియోగదారులకు, వ్యాపారాలకు నేరుగా ప్రయోజనం చేకూర్చనుందన్నారు. ప్రధానంగా గతంలో అత్యధికంగా ఉన్న 28 శాతం శ్లాబును పూర్తిగా తొలగించారని, పాన్ మసాలా, గుట్కా, సిగరెట్లు, బీడీలు, లగ్జరీ వస్తువులు , జూదం వంటి కొన్ని వస్తువులకు మాత్రమే 40 శాతం జిఎస్టి వర్తించనుందని తెలిపారు. గృహోపకరణాలు వంటి వాటిపై జీఎస్టీ 12 శాతం, 18 శాతం నుండి కేవలం 5 శాతం కి తగ్గిందన్నారు. టీవీలు, ఏసీలు, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషిన్ల వంటి ఉపకరణాలపై గతంలో ఉన్న 28 శాతం జీఎస్టీ ఇప్పుడు 18 శాతం కి తగ్గిందని , దీంతో ఈ వస్తువులు గణనీయంగా చౌకగా లభించనున్నాయన్నారు. హెల్త్ సెక్టార్ లో ప్రజలకు ఊరట నిచ్చే విధంగా మార్పులు జరిగాయని , మెడిసిన్స్ ఇకపై చౌకగా లభించనున్నాయన్నారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుంచి మినహాయింపు లభించడం గొప్ప విషయమన్నారు.

## కంకణాల ధశరథమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ మంత్రి

**చింతపల్లి, సెప్టెంబర్ 23(నినాదం):** మండలంలోని గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి మాతృమూర్తి కంకణాల ధశరథమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ధశరథమ్మ విగ్రహాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి వారు పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధశరథమ్మ మృతి వారి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. వారి వెంట మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య,నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్,చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ మల్లిఖార్జున్ రెడ్డి, కేతవత్ బిల్యా నాయక్,వడత్య రమేష్ నాయక్,టీవీఎన్ రెడ్డి, పల్లా ప్రవీణ్ రెడ్డి, వెలుగురి వల్లపు రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి,అండెకార్ అశోక్,చింతపల్లి సుభాష్, పులిరాజ్ గౌడ్,ఎల్లంకి అశోక్, వెంకటయ్య,ఆంజనేయులు,నిరంజన్, శిమర్ల శ్రీను తదితరులు ఉన్నారు.

## సింగరేణి ఆర్జీవన్ బిసి అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా పెంచాల



**గోదావరిఖని,సెప్టెంబరు 23(నినాదం):** సింగరేణి కాలరీస్ ఆర్జీవన్ బిసి, ఓబిసి ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడిగా స్థానిక టు ఇంక్లైన్ లో మైనింగ్ సర్దార్ గా విధులు నిర్వహిస్తున్న పెంచాల తిరుపతి నియమితుల య్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షులు ఏ నాగేశ్వర్ రావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సింగరేణి బిసి ఉద్యోగుల హక్కులు రక్షణ విషయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెంచాలా తిరుపతి మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన అధ్యక్షులు నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎన్ రమేష్ స్థానిక నాయకులకు మంగళవారం తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రామగుండం ఏరియాలో సింగరేణి ఉద్యోగుల హక్కుల రక్షణ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాని పెంచాల తిరుపతి హామీ ఇచ్చారు.

## టీఎస్ బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా గుండోజు ప్రవీణ్

### నియామక పత్రాన్ని అందజేసిన జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్,రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్‌కుమార్



**మంథని టౌన్ సెప్టెంబర్ 23 (నినాదం ):**తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం పెద్దపెల్లి జిల్లా కార్యదర్శిగా మంథని పట్టణానికి చెందిన స్వర్ణకార సంఘం నాయకుడు గుండోజు ప్రవీణ్ కుమార్ నియామకం అయ్యారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ తో కలిసి జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ నియామక పత్రాన్ని గుండోజు ప్రవీణ్ కుమార్ కు అందజేశారు. తక్షణమే ఈ నియామకం అమలులోకి వస్తుందని జిల్లా అధ్యక్షుడు శంకర్ తెలిపారు. మంథని డివిజన్ లో బీసీ కులాల న్నిటిని సంఘటితం చేసేందుకు పనిచే యాలన్నారు. ఈ సందర్భంగా గుండోజు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నన్ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ కు, నా నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల రామ్ కుమార్ కు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. బీసీల ఐక్యత కోసం, తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం పటిష్టత కోసం కృషి చేస్తానన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు ముచ్చకుర్తి శ్రీనివాస్,దండే సదానందం లు పాల్గొన్నారు. ప్రవీణ్ నియామకం పట్ల స్వర్ణకార సంఘం నాయకులు వంగల తిరుమలేష్, మోదుంపురం విజయ్, సిరికొండ నాగన్న, కొమురోజు వేణు, సిరికొండ శ్రీనివాస్, లు హర్షం వ్యక్తం చేశారు.

## గురుడు పేట విద్యార్థినికి సన్మానం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం గురుడు పేట గ్రామానికి చెందిన బూర్ల సంతోష్ కళ్యాణి దంపతుల కూతురు బూర్ల అవంతి నీట్ 2025 ఆల్ ఇండియా దివ్యాంగుల కేటగిరిలో 2671 ర్యాంకు సాధించి ప్రఖ్యాత ఉస్మానియా మెడికల్ కళాశాలలో సీటు సంపాదించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ ఏ భాస్కర్ తో కలిసి మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ప్రభుత్వపరంగా ఏమైనా సాయం అవసరమైతే తప్పకుండా చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మహేష్, కుటుంబ సభ్యులు రవి, తదితరులు పాల్గొన్నారు.

# జననేత "కోరుకంటి చందర్" జన్మదిన వేడుకలు

### ఆశ్రమాల్లో అన్న దానాలు
### పేదలకు సేవ కార్యక్రమాలు
### ఆర్థిక సహాయాలు







**గోదావరిఖని సెప్టెంబర్ 23 (నినాదం):** రామగుండం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ జన్మదిన వేడుకలు రామగుండం నియోజకవర్గం పాలకుర్తి, అంతర్గాం, రామగుండం కార్పోరేషన్ పరిధిలో ఘనంగా బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులు, కోరుకంటి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయా డివిజన్లో గ్రామాల్లో సేవ కార్యక్రమాలు అన్న దాన కార్యక్రమాలు, అర్థిక సహాయలందించారు. కోరుకంటి చందర్ క్షేమంగా నిండు నూరేళ్ళు ఆయూర్ ఆరోగ్యాలతో వర్ధిల్లాలని దేవాలయాల్లో పూజ కార్యక్రమాలు చేపటారు. రామగుండం పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు బోడ్డుపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తబిత అశ్రమంలో అన్నదానం చేశారు. ఎన్టీపీసీ సాయి సేవ మందిర్ లో మాజీ కార్పోరేటర్ కుమ్మరి శ్రీనివాస్ కుమ్మరి శారద దంపతులకు అన్నదానం చేశారు. స్థానిక గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో మాజీ కార్పోరేటర్ పాముకుంట్ల భాస్కర్ నాయకులు నీరటి శ్రీనివాస్ ధర్మశాస్త్ర నిత్యాన్నదాన వేదిక వ్యవస్థాపకులు కొటం బాబు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. బిఆర్ ఎస్ పార్టీ మహిళ నాయకురాలు ముద్ద సాని సంధ్యా రెడ్డి అధ్వర్యంలో...జ్యోతి గాంధీ ఫౌండేషన్, అక్షయ పాత్ర ఫౌండేషన్ సంయుక్త నిర్వహణలో దివ్యాంగులైన మహిళలకు విజయమ్మ ఫౌం డేషన్ అధ్యక్షుడు కోరుకంటి మణిదీప్ చేతుల మీదుగాచీరలను అందించారు. బిఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ నారాయణ దాస్ మారుతి అధ్వర్యంలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో పేదింటి పిల్లల కు పాకెట్ మనీ అందించారు. టిఆర్ ఎస్వీ రామగుండం నియోజకవర్గ కో ఆర్డినేటర్ కొలుగూరి సాయి కుమార్ చింటూ అధ్వర్యంలో జ్యోతి గాంధీ ఫౌండేషన్ నిర్వహణలో పేదింటి వారికి పాకెట్ మనీ అందించారు..రామగుండం నగర పాలక మాజీ మహిళ కార్పోరేటర్లు గాదం విజయ, కల్వచర్ల కృష్ణ వేణి, జనగామ కవిత సరోజిని, బాదే అంజలీ దేవి మహా త్వార్యం చేపట్టారు. జ్యోతి గాంధీ ఫౌండే షన్ నిర్వహణలో... డయాలిసిస్ పేషం ట్లకు పాకెట్ మనీ అందించారు. అమ్మ పరివార్ ఆశ్రమం లో కోలుగూరి సాయి కుమార్ ( చింటూ) అన్నదానం చేశారు. అంతర్గాం మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాజీ సర్పంచ్ బందారి ప్రవీన్ రోగులకు పండ్లు పంపి ణీ చేశారు. ఈశ్వర కృప ఆశ్రమంలో అన్న దానం, శివ కాలనీలో సేవ కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు ఆర్నపల్లి శ్రీనివాస్ సట్టు శ్రీనివాస్ కొలిపాక మధుకర్ రెడ్డి ఇరుగురాళ్ల శ్రావన్ కొడి రామకృష్ణ ఆవునూరి వెంకటేష్ శిరంశెట్టి శ్రీనివాస్, అర్ష ణపెల్లి శ్రీనివాస్, నిమ్మరాజుల సాగర్, కర్రీవేద శ్రీనివాస్ రెడ్డి, శివరాత్రి గంగాధర్, గుమ్ముల నవీన్, సారయ్య నాయక్, పార్వంది జస్వంత్, కాగితాల సాయి కృష్ణ, పుల్లకొల ప్రశాంత్, బొడ్డు పల్లి ఆశ్వంత్, ముత్యాల రిషి, నస్పూరి ఆకాష్, కోడి పుంజుల సాయి, మహిళ నాయకురాలు కోమల పాల్గొన్నారు.

### లంబాడీలకు కేసీఆర్ అన్నం పెడితే..

## రేవంత్ రెడ్డి సున్నం పెడుతుండు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం)** లంబాడీలకు కేసీఆర్ అన్నం పెడితే.. రేవంత్ రెడ్డి సున్నం పెడుతున్నాడని, అభివృద్ధి చేతకాక కులాల మధ్య కాంగ్రెస్ పార్టీ చిచ్చు పెడుతున్నదని రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మండిపడ్డారు.ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని కాంగ్రెస్ చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఈనెల 26న లంబాడీల బేరి నిర్వహిస్తున్న సందర్భంగా మంగళవారంజిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నివాసంలో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ లంబాడిలా భవిష్యత్తు కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, పోడు భూములకు పట్టాలు, ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారని చెప్పారు. కల్యాణ లక్ష్మి, రైతు భరోసా, రైతు భీమా, రైతు రుణమాఫీ చేశారన్నారు. లంబాడీల రిజర్వేషన్లకు భంగం వాటిల్లకుండా వారి హక్కులను కెసిఆర్ కాపాడితే నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో భాగస్వామ్యంగా ఉన్న మంత్రి సీతక్క ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని సుప్రీంకోర్టులో కేసులు వేయించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. లంబాడీల నోటికాడి ముద్దను కాంగ్రెస్ పార్టీ లాక్కోవాలని చూస్తుందని, దీన్ని బీఆర్ఎస్ పార్టీ సహించదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలకు తాము వ్యతిరేకం కాదని కానీ గిరిజనులను ఎస్టీ జాబితా నుండి తొలగించాలన్న ప్రతిపాదన ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లంబాడీలు చేసే న్యాయమైన పోరాటానికి మా మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

### పత్తి పంటలో గంజాయి మొక్కలు సాగు చేస్తున్న

## వ్యక్తిపై కేసు నమోదు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23 (నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కెరమేరి మండల పరిధి ఇందాపూర్ గ్రామ శివారులో పత్తి చేనులో గంజాయి సాగు చేస్తున్న వడై పోశెట్టి(48) పై కేసు నమోదు చేసినట్లు కెరమెరి ఎస్సై మధుకర్ తెలిపారు. మంగళవారం ఇందాపూర్ గ్రామ శివారులో తనిఖీలు చేపట్టగా నిందితుడు పోశెట్టి పత్తి చేనులో మొత్తం 130 గంజాయి మొక్కలు ఉన్నట్లు గుర్తించినట్లు ఎస్సై తెలిపారు.నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ సందర్భంగా కెరమేరి ఎస్సై మధుకర్ మాట్లాడుతూ,....గంజాయి సాగు చట్టరీత్యా నేరమని, గంజాయి సాగు లేదా అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి సాగు చేయకూడదనీ, ఇది తీవ్రమైన శిక్షార్హమైన నేరమన్నారు. ఎవరైనా గంజాయి సాగు చేస్తూ గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.సమాజంలో యువత భవిష్యత్తు దృష్ట్యా గంజాయి వంటి మత్తు పదార్థాలను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై సూచించారు.

# అక్రమ భవన నిర్మాణం కూల్చివేత



**మంథని సెప్టెంబర్ 23 (నినాదం):** మంథని మున్సిపల్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ ముందు ఉన్న అక్రమ భవన నిర్మాణాన్ని మంగళవారం రెండు జెసిబిల సహాయంతో కూల్చివేశారు. గత రెండు సంవత్సరాల క్రితమే మున్సిపల్ అధికారులు భవనానికి నిబంధనలు పాటించకుండా భవన నిర్మాణం చేపడుతున్నారని నోటీసులు అందజేశారు. అయినప్పటికిని సదరు యజమాని మున్సిపల్ అధికారుల ఆదేశాలను పాటించకుండా నిర్మాణం చేపట్టారు. ఫిర్యాదుదారులు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు తీర్పు రావడంతో పోలీస్ బందోబస్తు మధ్య మున్సిపల్ అధికారులు కొంత ముందు భాగాన్ని కూల్చివేశారు. పట్టణంలోని ఎటువంటి అనుమతులు లేకుండా ఇంకా భవన నిర్మాణాలు చేపట్టారని వాటిని సైతం కూల్చివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

### చైర్మన్ వలస నీలయ్య

### ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు




**సుల్తానాబాద్, సెప్టెంబర్ 23 (నినాదం):** దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించు కోవాలి అని భక్త మార్కండేయ ఆలయచైర్మన్ వలస నీ లయ్య స్పష్టం చేశారు.మంగళవారం సుల్తానాబా ద్ మున్సిపల్ కేంద్రంలోని పూసాల భక్త మార్కం డేయ దేవాలయంలో చైర్మన్ వలస నీలయ్య ఆ ధ్వర్యంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని అన్నారు. అనంతరం నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వలస నీల య్య,వల్స భాస్కర్, పేగడ కిషన్, ఓడన్నాల రమే ష్, గుండేటి రమేష్, బుర్ర సునీల్ భవాని, చీకట్ల నవీన్ భవాని, పూసాల గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**మంథని సెప్టెంబర్ 23 (నినాదం):** మంథని మండలం బెస్తపల్లి గ్రా మంలోని ప్రముఖ ఆల యమైన గంగాదేవి ఆల యంలో నిత్యదీ పారాధన కమిటీ ఆధ్వ ర్యంలో నెలకొల్పిన అమ్మ వారికి బెస్తపల్లి, దుబ్బ పల్లి, చందనపూర్ గ్రామా ల గంగపుత్రులు తమ కుల దైవమైన గంగాదేవికి మంగళవారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడి రవి స్వప్న దంపతులు అమ్మవారికి పది పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ గంగాదేవి నిత్యదీపారాధన కమిటీ సభ్యులు తోకల మల్లేష్, మేడి లక్ష్మణ్, పూజారి అంజన్న పాల్గొన్నారు.

## లేబర్ స్కీములను ప్రైవేటు సంస్థలకు ఇవ్వద్దు



**మంథని సెప్టెంబర్ 23 (నినాదం):** లేబర్ స్కీములను ప్రైవేటు సంస్థలకు ఇవ్వద్దని మంథని సహాయ కార్మిక అధికారి డి.రవీందర్ కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ప్రమాద మరణానికి 10 లక్షలు సహజ మరణానికి రెండు లక్షలు పెంచుతూ నిర్ణయం చేసిందని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు అనేక సంవత్సరాలుగా చేసిన పోరాట ఫలితంగానే బోర్డు ఈ నిర్ణయం తీసుకుందని దీన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. కానీ స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలని జీవో నెంబర్ 12 తీసుకువచ్చి 346 కోట్ల రూపాయలను ప్రైవేటు సంస్థలకు అక్రమంగా అప్పజెప్పడం అన్యాయమని అన్నారు. జీవో నెంబర్ 12 ను సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికుల ప్రభుత్వమే సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే పెండింగ్లో ఉన్న క్లైమ్లను వెంటనే పరిష్కారం చేయాలని సి ఎస్ సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దుచేసి కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భవన నిర్మాణ కార్మికులతో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబు రవి ,మంథని కిష్టయ్య, నఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు పటిష్ట కార్యాచరణ

### అదనపు కలెక్టర్ డి.వేణు
### దశల వారీగా వరి కోతలు జరిగేలా చర్యలు
### ధాన్యం కొనుగోలుపై వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 23 (నినాదం):** వానాకాలం సీజన్ లో ధాన్యం కొనుగోలు సజావుగా సాగేందుకు వ్యవసాయ శాఖ పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు అంశంలో వ్యవసాయ శాఖ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం 2025 సీజన్ పంట కొనుగోలు సమయంలో సన్న రకం ధాన్యానికి కనీసం మద్దతు ధరకు అదనంగా 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యతకు సంబంధించి ఏమైనా వివాదాలు తలెత్తితే వ్యవసాయ విస్తరణ అధికారులు పరిష్కరించాలని,అదే సమయంలో సన్న రకం ధాన్యం నాణ్యత ను మండల వ్యవసాయ అధికారులు పరిష్కరించాల్సి ఉంటుందని అదనప కలెక్టర్ తెలిపారు.దశలవారీగా వరి కోతలు చేపట్టే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ వరి కోతలు క్రమ పద్ధతిన జరిగేలా చూడాలని,కోతల సమయంలో హార్వెస్టర్లు 18 కంటే ఎక్కువ ఆర్.పి.ఎం నడిచేలా చూడాలని తద్వారా కోతల సమయంలోనే తాలూ చేత వంటి పదార్థాలు ధాన్యం నుండి వేరే చేయవచ్చని అన్నారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ విస్తరణ అధికారికి ట్యాగ్ చేయాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీ తగ్గించేందుకు రైతుకు టోకెన్లు ఇచ్చి క్రమ పద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా చూడాలని, రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఎండబెట్టి టోకెన్ల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని అన్నారు.కౌలు రైతులు పేద రైతులు చిన్నచిన్న కమతాలను సాగు చేస్తున్న రైతులు, ప్రభుత్వ భూములలో అటవీ భూములలో పంటలు పండించే చిన్న కారు రైతులు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వలేరని,వ్యవసాయ విస్తరణ అధికారులు ఈ అంశాన్ని పరిశీలించి తగు ధ్రువీకరణ పత్రంతో 50 క్వింటాళ్ల వరకు ధాన్యం కొనుగోలు చేపట్టవచ్చని,50 క్వింటాళ్ళకు మించి నట్లయితే సంబంధిత మండల వ్యవసాయ అధికారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, మండల వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదం ఆరోగ్యానికి ఎంతో మేలు


### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ



**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్ 23 (నినాదం):** ఆయుర్వేదం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ అన్నారు.మంగళవారం ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఎం.బి గార్డెన్,లో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆయుర్వేద వైద్య శిబి రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ,ఆయుష్ జిల్లా ఇంచార్జి డాక్టర్ జి.ఎన్.అరుణ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భం గా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణి శ్రీ మాట్లాడుతూ, ఆయుర్వేద మెగా వైద్య శిబిరంలో దాదాపు 470 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆయుర్వేద మందులు పంపి ణీ చేయడం జరిగిందని అన్నారు. వైద్య శిబిరం నందు కీళ్ల నొప్పులు దగ్గు జలుబు మలబద్ధకం ఆసిడిటీ, బిపి,కిడ్నీ లో రాళ్లు వాత రోగులు జ్వరాలు ఆస్తమా దీర్ఘకాలిక వ్యాధు లను చూడడం జరిగిందని అన్నా రు. ఆయుర్వేద ప్రాముఖ్యత, వివిధ రకాల మొక్కలు మూలికల గురించి వివరిస్తూ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని,శరీరం పైన ఎలాంటి దుష్ప్రభావం చూపదని,ఆయుర్వేదం వైద్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆయు ష్ ప్రోగ్రాం మేనేజర్ ఎస్ విద్యాసాగర్,వైద్యులు మహేష్, అమ ర్నాథ్, ప్రభాకర్,దివ్య, నిహారిక, మా రుతి, శిరీష ఫార్మాసిస్టు లు ఇతర సిబ్బం ది,తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ దోపిడీకి పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### -తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత




**గోదావరిఖని సెప్టెంబర్ 23 (నినాదం):** కార్మికులకు రావాల్సిన న్యాయమైన లాభాల వాటాను ఇవ్వకుండా మోసపూరిత లెక్కలు చూపించి కాంగ్రెస్ పార్టీ శ్రమ దోపిడీకి గురి చేస్తుందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ ఆఫీస్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ఆమె మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కూల్ బెల్ట్ పరిధిలోని ఎమ్మెల్యేలతో సమావేశం ఏర్పాటు చేసి లాభాల వాటాను ప్రకటించారని అన్నారు. దీనికి రాజకీయ రంగు పులిని కార్మికుల నోట్లో మట్టి కొట్టే ప్రయత్నం ముఖ్యమంత్రి చేస్తున్నాడని ఆమె అన్నారు. ఆమె వెంట హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్ కూడా ఉన్నారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు నిట్టూరి రాజు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి మరియు హెచ్ఎంఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### వాస్తవ లాభాలపైన

# 34% వాటాను పంపిణి చేయాలి

### రామగుండం బిజెపి ఇంచార్జి కందుల సంధ్యారాణి
### సింగరేణి కార్మికుల లాభాల వాటాను పంపిణీ చేయుటలో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర
### తగ్గిన లాభాల వాటా రాష్ట్ర ప్రభుత్వానికి తలొగ్గిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు



**గోదావరిఖని సెప్టెంబర్ 23 (నినాదం):** 2023-2024 ఆర్థిక సంవత్సరానికి గత ప్రభుత్వం కూడా డెవలప్ మెంట్ అని నిధులు మళ్లించి గోస పడి మోసపోయి అధికారం కోల్పోయిన గత ప్రభుత్వం. గత సంవత్సరం 4701 కోట్లు వాస్తవ లాభాలు ప్రకటించి 33% అనగా 1551.33 కోట్లు పంపిణీ చేయవలసిన లాభాల వాటా, డెవలప్ మెంట్ పేరిట రూ.2289 కోట్లు లాభాల వాటాను మళ్లించిన ప్రభుత్వం కేవలం 2412 కోట్ల పైన 33% పేరిట 796 కోట్లు పంపిణి చేసిన గత ప్రభుత్వం కార్మికులకు లాభాల వాటా పంపిణి జరిగింది 16.93% మాత్రమే పంపిణి జరిగింది అందుకే సింగరేణి వ్యాప్తంగా ఆరు జిల్లాలలో కోల్ కారిడార్ ప్రాంతంలో వున్న సింగరేణి కార్మికులంతా ఆగ్రహం, అశాంతితో కన్నెర్రా చేసిన కార్మికులు అధికారం కోల్పోయిన గత ప్రభుత్వం. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లు ఇందులో 34% లాభాల వాటా రూ.2173.96 కోట్లు, సింగరేణి కార్మికులకు పంపిణి చేయవలసి ఉండగా రూ. 4034 కోట్లు డెవలప్ మెంట్ అని లాభాల వాటాను దారి మళ్లించిన యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం. రూ. 2360 కోట్ల లాభాల వాటా పంపిణి 34% అని కుట్ర పూరితమైన అంకెల గారడీ చేసిన సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం,తలొగ్గిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు. కేవలం 2360 కోట్ల పైన 34% రూపాయలు 802.4 కోట్ల లాభాల వాటా మరియు కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5500 లెక్కించగా రూ.16.6 కోట్లు మొత్తం రూ.819 కోట్లు పంపిణి కేవలం 12.8 శాతం మాత్రమే కార్మికులకు లాభాలు, అంకెల గారడీతో నట్టేట ముంచిన సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం.సింగరేణి కార్మికుల లాభాల వాటా పంపిణీ కోసం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి 65 మంది ప్రజాప్రతినిధులతో అట్టహాసంగా నిర్వహించి అంకెల గారడితో సింగరేణి కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి ఆర్థిక నష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.సింగరేణి కార్మికుల శ్రమ చెమట రక్తం చుక్కలతో సాధించిన లాభాలను పంపిణీ చేయుటలో ఆర్థికంగా నష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి వాస్తవ లాభాలపైన 34శాతం వాటాను పంపిణీ చేయుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసినారు, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించినారు

# మేడారం గద్దెల కొత్త డిజైన్లు రిలీజ్

## నిలువెత్తు బంగారం సమర్పించిన సీఎం
## వన దేవతల దర్శనం...ప్రత్యేక పూజలు
## మేడారంలో సీఎం రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (ములుగు) (నినాదం):** మేడారం అభివృద్ధి పనులను వంద రోజుల్లో పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రకృతి వైపరిత్యాలను తట్టుకునేలా రాతికట్టడాలు నిర్మించాలని ఆదేశించారు. మంగళవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం డిజైన్లను విడుదల చేశారు. కొత్త డిజైన్ ఆలయంలో ముందుగా ప్రవేశ మార్గంలో కళాతోరణం సమ్మక్క,సారక్క దేవతలు కొలువుదీరిన గద్దెల ప్రాంగణంలోనే ఒకే వరుసలో పగిడిద్దరాజు, గోవిందరాజునల గద్దెలు నిర్మించనున్నారు. పూజారుల సూచనలతో నాగులమ్మ గద్దె నిర్మాణం చేయనున్నారు. మహా జాతర సమయంలో భక్తులు సులభంగా గద్దెలకు చేరుకోవడానికి నాలుగు వైపులా క్యూ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అయితే 1986 తర్వాత మేడారం గద్దెల ప్రాంగణం ఆధునీకరణ జరగనుంది. మహా జాతరకు ప్రభుత్వం రూ.150 కోట్లు కేటాయించింది. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని చెప్పింది. గద్దెల అభివృద్ధికి రూ.58.2 కోట్లు, కళాకృతి పనులకు రూ.6.8 కోట్లు, జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ.39 కోట్లు, భక్తుల వసతి కోసం రూ.50 కోట్లు, రోడ్ల అభివృద్ధికి రూ.52.5 కోట్లు, మిగిలిన నిధులు పలు అభివృద్ధి పనులకు ఖర్చు చేయనున్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనుల్లో పూజారులను భాగస్వాములను చేయనుంది.

**నిలువెత్తు 68 కిలోల బెల్లం సమర్పించిన సీఎం**

మేడారం సమ్మక్క, సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి తన నిలువెత్తు 68 కిలోలు తులాభారం ద్వారా అమ్మవారికి బంగారం (బెల్లం) సమర్పించారు. సీఎంకు పూజారులు సాంప్రదాయ ప్రకారం స్వాగతం పలికి గద్దెల ప్రాంతానికి తీసుకువెళ్ళారు. సీఎం అమ్మవార్ల గద్దెల వద్ద పసుపు, కుంకుమ, చిరే సారే సమర్పించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూజారులతో సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా చేపట్టవలసిన పనులపై గద్దెల ప్రాంగణం పునరుద్ధరణ విషయం పై చర్చించారు.

**సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం**

మేడారం పర్యటనలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి రావడంతో వారికీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బాలరాం నాయక్, డా. కడియం కావ్య, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్.పి. శబరిష్, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు

# తండాలు... గుడాల అభివృద్ధికి పెద్దపీట

## పేదోడి సొంతింటి కల నెరవేర్చిన చరిత్ర మాదే

## రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** గిరిజన తండాలు, ఆదివాసీ గుడాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలం గొల్లబుద్దారంలో రూ.4.30 కోట్లతో రాజునాయక్ కుంట వరకు మిగులు రోడ్డు, దూదేకులపల్లి నుండి రేగడిగుట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్.సి, ఎస్టీ నిధుల నుండి ఇప్పటి వరకు 740 కోట్ల రూపాయలతో గిరిజన తండాలు, ఆదివాసీల గుడాలకు పెద్ద ఎత్తున రోడ్లు నిర్మాణం చేపట్టామని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గానికి 4.30 కోట్లు ఇచ్చామని, ఇప్పటికి ఆదివాసీ గిరిజన తండాలకు 6 కోట్ల రూపాయలు నిధులు కావాలని ఎమ్మెల్యే కోరినట్లు చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరిన విధంగా భూపాలపల్లి నియోజక వర్గం అభివృద్ధికి కచ్చితంగా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళా శక్తి కార్యక్రమం ద్వార పెట్రోల్ బంకులు, బస్సులు, ఇతర వ్యాపారాలు చేసే విధంగా వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చకపోగా కనీసం ఒక్క రేషన్ కార్డు అందించలేని దుస్థితి గత ప్రభుత్వానిదన్నారు. దేశంలో పేద ప్రజలుకు సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుతమని, ధరణిని తెచ్చి పేద ప్రజల భూ హక్కులను కాలరాసారని, ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ధరణి రద్దు చేసి భూ భారతి చట్టం తీసుకువచ్చి పేద ప్రజలకు భూ హక్కులను కల్పిస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం తెచ్చి పేదప్రజల సొంతింటి కల నెరవేర్చిన చరిత్ర తమదేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులు పాల్గొన్నారు.



# దుర్గామాతను దర్శించుకున్న ఎంపీ ఈటెల రాజేందర్

## అమ్మవారి దయతో
## ప్రజలు సుభిక్షంగా ఉండాలి



**జమ్మికుంట, సెప్టెంబర్ 23 (నినాదం):** మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు మాజీ మంత్రి బిజెపి నేత ఈటెల రాజేందర్ మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన దుర్గ మాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అందులో భాగంగా 29వ వార్డు లో కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో ఈటెల రాజేందర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ యువత భక్తి మార్గంలో ప్రయాణించడం శుభసూచకమని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కౌండిన్య యూత్ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కౌండిన్య యూత్ సభ్యులతోపాటు జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ వార్డు అధ్యక్షుడు గట్టు రాకేష్ నాయకులు గండికోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి

## ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్




**డోర్నకల్/మరిపెడ సెప్టెంబర్ 23(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రభుత్వ హాస్పిటల్‌లో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో స్వస్త నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ ముఖ్య అతిథి గా వచ్చి రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు. ఈ శిబిరంలో మొత్తం 20 యూనిట్స్ రక్తం సేకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్,డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ హితీష్ కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు యుగంధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజ్జుద్దీన్,ఉప్పల వెంటేశ్వర్లు, ఆశ నోడల్ ఆఫీసర్ సక్కుబాయ్, సూపెర్వైసోర్ మంగమ్మ, కృష్ణ,ఆచార్యులు, సుదర్శన్, కృష్ణ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

# పవన్, చిరు కాంబోలో మూవీ

## రామ్‌గోపాల్ వర్మ ఆసక్తిక పోస్ట్

దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన తాజా పోస్ట్‌తో మెగా అభిమానులను ఆకర్షించారు. చిరంజీవి నటించిన తొలి చిత్రం 'ప్రాణం ఖరీదు' విడుదలై సెప్టెంబర్ 22కు 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు పవన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ పోస్ట్‌ను రీషేర్ చేసిన రామ్‌గోపాల్ వర్మ.. చిరు, పవన్ కలిసి సినిమా తీయాలని కోరారు.మీరిద్దరూ కలిసి ఒక సినిమా చేస్తే అది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులందరికీ మెగా పవర్ జోష్ నింపినట్లు అవుతుంది. ఆ చిత్రం ఈ శతాబ్దంలోనే మెగా పవర్ సినిమా అవుతుందని రామ్‌గోపాల్ వర్మ పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది. ఒకవేళ ఇదే జరిగితే ఈ సినిమాకు ఎవరు దర్శకత్వం వహిస్తే బాగుంటుందని నెటిజన్లు వారి అభిప్రాయాలను కామెంట్స్ చేస్తున్నారు. ఇక చిరు నటించిన తొలి సినిమా విడుదలై 47 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. అన్నయ్యపై పవన్ కల్యాణ్ అభిమానం చాటారు. నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. చిరంజీవి పుట్టకతోనే యోధుడని పేర్కొన్నారు. ఆయనకు రి-టైర్మెంట్ ఉండదని ప్రశంసలు కురిపించారు. పవన్ పోస్ట్‌కు స్పందించిన చిరు.. ఆ మాటలు తనను పాత రోజులకు తీసుకెళ్లాయని తెలిపారు.







# మోదీ స్ఫూర్తిదాయక నేత

భారత ప్రధాని మోదీ నిర్ణయాలు అందరికీ స్ఫూర్తినిస్తాయని బాలీవుడ్ నటి జాన్వీకపూర్ అన్నారు. ముంబయిలో జరిగిన 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' ప్రీమియర్‌లో పాల్గొన్న జాన్వీకపూర్.. మోదీపై అభిమానాన్ని చాటుకున్నారు. ఆ ఈవెంట్‌లో మీడియాతో మాట్లాడుతూ.. 'ఈ కార్యక్రమానికి హాజరుకావడం నాకు చాలా ఆనందంగా ఉంది. దేశంలోని వారందరికీ మోదీ కథ గురించి తెలుసు. కానీ, ఒక నటిగా ఈ ఈవెంట్‌కు రావడం, ఆయన కథ వినడం నాకు చాలా సంతోషంగా ఉంది. మోదీ జీవితం, ఆయన దేశం కోసం తీసుకొనే నిర్ణయాలు అన్నీ ఎంతో స్ఫూర్తిదాయకం. ఆయన చేసే ప్రతి పని అందరికీ స్ఫూర్తినిస్తుంది' అని జాన్వీకపూర్ అన్నారు. 'మేరా దేశ్ పహ్లే: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ శ్రీ నరేంద్రమోదీ' విషయానికొస్తే.. ప్రముఖ రచయిత మనోజ్ ముంతాషిర్ ఈ కాన్సర్ట్‌ను ఏర్పాటుచేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బాల్యం నుంచి జాతీయనాయకుడిగా ఎదిగిన తీరును పాట రూపంలో అందించారు. ముంబయిలో జరిగిన ఈ వేడుకకు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై సందడి చేశారు. మోదీ 75వ పుట్టినరోజు సందర్భంగా ఈ కాన్సర్ట్‌ను నిర్వహించారు.

# ఓజీ అడ్వాన్స్ బుకింగ్ హంగామా

అగ్ర కథానాయకుడు పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓజీ. ఈ సినిమాకు సుజిత్ సైన్ దర్శకత్వం వహిస్తుండగా.. డీవీవీ ఎంటర్-టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ చేస్తుంది చిత్రయూనిట్. అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను పంచుకుంది చిత్రయూనిట్. ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ ఓపెన్ అయినట్లు చిత్రబృందం ప్రకటించింది. బుకింగ్ వెబ్‌సైట్స్ బుక్ మై షో(ఇ÷ఖ ః÷ూ ÷ూరా)తో పాటు- డిస్ట్రిక్ట్ యాప్‌లలో ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్ అందుబాటులో ఉన్నాయని పేర్కొంది.





# బేబీబంప్‌తో కత్రినా కైఫ్

బాలీవుడ్ స్టార్ కపుల్ కత్రినా కై-ఫ్, విక్కీ కౌశల్ శుభవార్త చెప్పారు. తల్లిదండ్రులు కాబోతున్నట్లు- తెలుపుతూ ఫొటోను పంచుకున్నారు. వారి జీవితంలో అత్యంత అందమైన దశకు స్వాగతం పలుకు తున్నట్లు- సోషల్ మీడియా వేదికగా తెలిపారు. కొత్త అధ్యాయం ప్రారంభం కానుందంటూ కత్రినా బేబీ బంప్‌తో ఉన్న ఫొటోను పంచుకున్నారు. దీంతో అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. కొన్నేళ్ల ప్రేమ ప్రయాణం అనంతరం కత్రినా కైఫ్, విక్కీ కౌశల్ 2021లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. అప్పటి నుంచి కత్రినా తల్లి కానున్నట్లు- ఎన్నోసార్లు వార్తలు వచ్చాయి. ఆమె వదులుగా ఉండే దుస్తులు ధరించిన ప్రతిసారీ సోషల్ మీడియాలో ఈ వార్తపై ప్రచారం జరిగేది. 'అలాంటి శుభవార్త ఉంటే మేమే స్వయంగా మీతో పంచుకుంటాం. సరైన సమయం వచ్చినప్పుడు మేం ఆ విషయాన్ని చెప్పడానికి సిగ్గుపడం' అంటూ ఈ జంట పలు ఇంటర్వ్యూల్లో చెప్పింది. ఇప్పుడు వారు అధికారికంగా ఈ శుభవార్త పంచుకోవడంతో అభిమానులు, సినీ ప్రముఖులు విషెస్ చెబుతున్నారు.కత్రినా 'మల్లీశ్వరి'గా తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమాతోనే ఆమె టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చారు. ఆ తర్వాత బాలకృష్ణ కథానాయకుడిగా రూపొందిన 'అల్లరి పిడుగు'లోనూ సందడి చేసిన విషయం తెలిసిందే. చివరిగా విజయ్ సేతుపతితో కలిసి 'మెర్రీ క్రిస్మస్'తో మెప్పించారు. దీని తర్వాత ఆమె మరో ప్రాజెక్ట్‌ను అంగీకరించలేదు.

# నాలుగుసార్లు మృత్యుముఖం నుంచి బయటపడ్డా..

## కాంతారా నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి వెల్లడి

'కాంతార చాప్టర్ 1' షూటింగ్ సమయంలో నాలుగు సార్లు తాను చనిపోయేంత ప్రమాదం జరిగిందని.. ఆ దేవుడే తనను కాపాడాడని నటుడు, దర్శకుడు రిషబ్‌శెట్టి అన్నారు. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అందులో రిషబ్, రుక్మిణి వసంత్ పాల్గొన్నారు. కాంతార షూటింగ్‌లో జరిగిన ప్రమాదాల గురించి రిషబ్ స్పందించారు. షూటింగ్ సమయంలో తనకు నాలుగుసార్లు ప్రమాదం జరిగిందని రిషబ్ తెలిపారు. అప్పుడే తాను చనిపోయేవాడినేనని, ఆ దేవుడే తనను కాపాడాడని అన్నారు. ఆ దేవుడి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే ఈ చిత్రం పూర్తయిందని చెప్పారు. ఈ సినిమా కోసం టీ-మ్ అంతా మూడు నెలలు నిరంతరం పని చేసిందని విశ్రాంతి కూడా తీసుకోలేదని తెలిపారు. ప్రతిఒక్కరూ దీన్ని వారి సొంత సినిమాగా భావించారని చెప్పారు. అలా అనుకున్నారు కాబట్టే ఎన్నో సవాళ్లు ఎదురైనా వాటిని అధిగమించగలిగామన్నారు. సెట్‌లో ఎన్నో ప్రమాదాలు జరిగాయని..అవన్నీ మీడియాలో వచ్చాయని వివరించారు. ఈ సినిమా ప్రారంభంలో చిత్రబృందంలోని వారంతా కొన్ని ప్రతిజ్ఞలు చేశారంటూ షేర్ అయిన పోస్టర్లపై రిషబ్ శెట్టి స్పందించారు. అవన్నీ ఫేక్ అని అన్నారు. కాంతార చాప్టర్ 1' టీ-మ్‌లోని వారు ధూమపానం, మద్యపానం, మాంసాహారానికి దూరంగా ఉన్నారని, ఈమేరకు వాళ్లు ప్రతిజ్ఞ చేసినట్లు- కొన్ని వార్తలు వచ్చాయి. నేను ప్రొడక్షన్ వారిని అడిగితే అలాంటిదేం లేదన్నారు. ఆ పోస్టర్లు అన్నీ ఫేక్. ఉద్దేశపూర్వకంగా అలాంటివి సృష్టించారంతే. వాటితో మా టీమ్‌కు ఎలాంటి సంబంధం లేదని రిషబ్ తెలిపారు. కాంతార చాప్టర్ 1'లో రిషబ్ శెట్టి సరసన రుక్మిణి వసంత్ నటిస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా విడుదల చేసిన ట్రైలర్‌లో ఆమె రాణి పాత్రలో కనిపించి ఆకట్టుకున్నారు. నా కెరీర్ ప్రారంభ దశలోనే ఇలాంటి గొప్ప ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం ఆనందంగా ఉంది. టీమ్ సహకారం ఎప్పటికీ మర్చిపోలేను. రిషబ్ గొప్ప నటుడు. కొన్ని సన్నివేశాల్లో ఆయన నటన చూసి ఆశ్చర్యపోయాను. ఈ సినిమా నా ఆలోచనల్లో మార్పు తీసుకువచ్చింది. నా జీవితాన్ని మార్చేసిందని రుక్మిణి ఎమోషనల్ అయ్యారు.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787